

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

28-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 239, పేజీలు : 12 వెల : 6.50


**కావేరీ జలాలపై 'సుప్రీం'కు: సిఎం సిద్ధరామయ్య**

**పెళ్లి వేడుకలో అగ్నిప్రమాదం: 100 మందిపైగా సజీవదహనం**

5లో



పర్యాటకశాఖ ఉద్యోగులకు అవార్డులు ఇస్తున్న మంత్రి రోజా

## పర్యాటకంలో ఎపి 3వ స్థానం

### అవార్డులు ప్రదానం చేసిన మంత్రి రోజా

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటకరంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు మార్పులు తీసుకుని వచ్చిందని ఎపి సాంస్కృతిక,పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా తెలిపారు. సిఎంజగన్ నేతృత్వంలో ఆయన ఆలోచనలకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రంలో పర్యాటక, అతిథేయ రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రూ.వేల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయన్నారు.ప్రఖ్యాత ఒబెరాయ్ సంస్థ ఎపిలో 7 స్టార్ హోటళ్లు ప్రారంభించనున్నదన్నారు. 117 టూరిజం ప్రాజెక్టులకు విశాఖలో జరిగిన అంతర్జాతీయ సమ్మిట్‌లో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. దేశంలోనే 3వ ప్రజాదరణ కలిగిన పర్యాటక ప్రాంతంగా ఎపి ఉందని కేంద్ర పర్యాటకశాఖ వెల్లడించినట్లు తెలిపారు.

బుధవారం విజయవాడలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను మంత్రి రోజా ప్రారంభించారు. ఎపి,ఆన్యువల్ టూరిజం ఎక్స్‌లెన్స్ అవార్డులను మంత్రి రోజా అందజేసారు.5 స్టార్,7 స్టార్ బడ్జెట్ హోటల్స్, ఎకో ఫ్రెండ్లీ విభాగాల్లో పలు హోటల్స్. పలువురు చెఫ్‌లు,ట్రావెల్ ఏజన్సీలకు, అడ్వెంచర్ క్లబ్బులకు అవార్డు అందించారు. ఈసందర్భంగా మంత్రి రోజామాట్లాడుతూ టూరిజంలో అనేక మార్పులు వస్తున్నాయన్నారు. టూరిజంలో ఈజనరేషన్‌కు క్రియేటివిటీ పెరిగిందన్నారు.

స్ట్రెస్ రిలీఫ్‌కు డెస్టినేషనే సొల్యూషన్ పర్యావరణ హిత టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. 2023 సంవత్సరానికి లేపాక్షి ఉత్తమ పర్యాటక ప్రాంతంగా ఎంపికైంది. సిఎం జగన్ పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ దేశంలోనే నెంబరువన్‌గా ఉందన్నారు.టెంపుల్ టూరిజం, నేచర్ టూరిజంకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పర్యాటక స్థలాలను అన్యాక్రాంతంగా కాకుండా కాపాడుతున్నామన్నారు. టూరిజంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రోత్సాహకంగా అవార్డులు ఇస్తున్నామన్నారు.



రోబో చాయ్‌వాలా!: బుధవారం ప్రధాని మోడీ అహ్మదాబాద్‌లోని రోబోటిక్స్ గ్యాలరీని సందర్శించిన వేళ.. ఓ రోబో ఆయనకు చాయ్‌ని అందించిన దృశ్యం

## ప్రధానికి 'రోబో' చాయ్!

**గాంధీనగర్, సెప్టెంబరు27:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన సొంతరాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్ 20వ వార్షికోత్సవం సందర్భంగా అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రోబోటిక్స్ గ్యాలరీని ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా ఆ గ్యాలరీలో ప్రదర్శించిన ఓ రోబో మోడీకి చాయ్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ప్రధాని సామాజిక

≫2

## రైతులకు నష్టం కలిగితే ఇక సహించం

### ● ఆక్వా ఫీడ్ ధరలను వ్యాపార సిండికేట్‌లు పెంచితే తీవ్రచర్యలు ● వ్యవసాయంతో పాటు ఆక్వారంగం గణనీయంగా అభివృద్ధి: సిఎం జగన్



**విజయవాడ, సెప్టెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆక్వా రైతులకు నష్టం కలిగించాలని చూస్తే ఎంత మాత్రం సహించమని సిఎం జగన్మోహనరెడ్డి హెచ్చరించారు. ఆక్వా ఫీడ్ ధరలను వ్యాపారులు సిండికేట్ మారి భారీ పెంచడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. మేత ధరలు పెంచి ఆక్వా ఉత్పత్తుల ధరలను గణనీయంగా తగ్గిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అసహనం వ్యక్తం చేసారు. ఆక్వా రైతులకు అన్నివిధాలుగా అండగా ఉండాలని అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. తన దృష్టికివచ్చిన అంశాలను తీవ్రంగా పరిగణించిన ముఖ్యమంత్రి జగన్ రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.వ్యాపారులు సిండికేట్‌గా మారి మేత విషయంలో రైతులకు ఇక్కట్లు కలిగిస్తున్న అంశంపై మంత్రులు,.అధికారుల కమిటీ నివేదికను అనుసరించి చర్యలు తీసుకున్నామన్నారు.

ఫీడ్ మార్కెట్ ధరకు భిన్నంగా పెంచి అమ్ముతున్న ఆక్వాఫీడ్ దుకాణాలపై దాడులు నిర్వహిస్తామన్నారు. ఆక్వారంగం అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టిందన్నారు. మనం రాష్ట్ర ఆక్వా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. మత్స్య సంపద ఉత్పత్తి, ఎగుమతి రంగాల్లో

≫2

## జిపిఎస్ ఏకగ్రీవంగా ఆమోదం

### అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి బుగ్గన

### ఉద్యోగి వార్షిక ఆదాయంలో తగ్గుదల ఉన్నా నెలకు రూ.10వేలు కనీస పింఛను భరోసా

### ఉద్యోగి రిటైర్ అయ్యే నాటికి ఉన్న బేసిక్‌పేలో 50శాతం గ్యారెంటీ పెన్షన్




**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం నూతనంగా అమలులోకి తీసుకుని రావాలనుకుంటున్న గ్యారెంటీ పెన్షన్ స్కీమ్‌కు ఆమోదం లభించింది. కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సిపిఎస్) పరిధిలో ఉన్న ఉద్యోగులు తమకు గతంలో అమలులో పాత ఫించను విధానాన్ని అమలు చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు సిఎం జగన్‌తో నేరుగా సమావేశమైన పరిస్థితి ఉంది.వారి ఎదుట జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని వస్తామని సిఎం జగన్ వెల్లడించారు. మంత్రి మండలి సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది.ఈ క్రమంలో జీపీఎస్ బిల్లు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు చివరి రోజున సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లులోని కీలక అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. ఉద్యోగులకు సిపిఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎలా న్యాయం చేయగలమనే దిశలో సిఎం జగన్ పలు మార్లు అధికారులతోచర్చించారు.దాదాపు రెండేళ్లకు పైగా చర్చించి.సముచితమనే అభిప్రాయం ఏర్పడిన తరువాత జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని రావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.సిపిఎస్ పథకం రద్దు, జిపిఎస్ అమలు సందర్భంలో పలువురు ప్రభుత్వానికి పలు సలహాలు ఇచ్చారన్నారు. 2024 తరువాతనో మరి కొన్నాళ్లకో అమలుచేస్తామని, ఇప్పటికి ఈఅంశాన్ని దాటవేయమని చెప్పారన్నారు.ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు చేసిన వాగ్దానానికి కట్టుబడి మంచి చేయాలనుకున్నారన్నారు. జిపిఎస్‌ను అమలు ప్రతిపాదన తెచ్చారన్నారు.ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలకన్నా ఉద్యోగుల ప్రయోజనం కీలకమన్నారు.ఇది ఒక చారిత్రాత్మకంగా నిలిచి ఉండే పథకంగా నిలవాలన్నారు.

ఇక అన్ని రాష్ట్రాలు ఈదిశలో ఆలోచిస్తాయన్నారు. ఉద్యోగి రిటైర్డ్ అయ్యే నాటికి ఉన్న బేసిక్‌పేలో 50శాతం గ్యారెంటీ పెన్షన్ ఇవ్వనున్నారన్నారు. పెన్షన్‌దారు మరణిస్తే భార్యలేదా భర్తకు ఫించన్‌లో 60శాతం గ్యారెంటీ పొందుపర్చారన్నారు. ద్రవ్యోల్బణం ప్రకారం సర్దుబాటు చేసిన డిఎగా లాస్ట్ డ్రా బేసిక్‌పేపై జీవన వ్యయం సర్దుబాటు చేస్తారన్నారు. ఉద్యోగి వార్షిక ఆదాయంలో తగ్గుదల ఉన్నా నెలకు రూ.10వేలు కనీస పింఛను భరోసా ఇవ్వబోతున్నారన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం వర్తింపచేస్తారన్నారు. జిపిఎస్ పథకం వర్తించాలంటే బిల్లు ప్రకారం ప్రభుత్వం పేర్కొన్న నిబంధనలు ఓ సారి పరిశీలిస్తే వాలంటరీ రిటైర్మెంట్ అయితే 20 ఏళ్ల

≫6

## 'క్వాష్'పై 'సుప్రీం' విచారణ 3కు వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు అక్టోబరు 3కు వాయిదా వేసింది.దీనికి ముందు సుప్రీం కోర్టులో అనుహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి.బుధవారం చంద్రబాబు స్పెషల్ లీవ్ పిటిషన్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టీ ధర్మాసనం ముందుకు వచ్చింది.చంద్రబాబు న్యాయవాది సిద్దార్ లూథ్రా అత్యవసరంగా విచారణ చేపట్టాలని ధర్మాసనంకు తెలిపారు.ఈ కేసును విచారించేందుకు జస్టిస్ ఎస్వీఎన్‌భట్టి విముఖతను వ్యక్తం చేసారు.నాట్ బిఫోర్‌మీ అంటూ వ్యాఖ్యానించారు.మరో బెంచికి ఈ కేసు మరో బెంచి బదిలీ అయింది. ఈ విషయాన్ని లూథ్రా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ దగ్గర ప్రస్తావించేందుకు వెళ్లారు. సిజెఐ ధర్మాసనం కేసును విచారించడానికి అంగీకరించింది.లూథ్రా ధర్మాసనం ఎదుట తన వాదన విన్పిస్తూ కేసు ఈ రోజు లిస్టయినా వాదనలు జరుగలేదని సిజెఐ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని లూథ్రా వాదించారు. 17ఏను అనుసరించి గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబు అరెస్ట్ చేయకూడదన్నారు. 17ఏను సవరణ చేయక ముందు ఈ స్కామ్ జరిగిందని సిఐడి న్యాయవాది లాయర్ రంజిత్ వాదించారు. విచారణ దశలో ఉండగా ఈ కేసును ఎలా క్వాష్ చేస్తామని సిజెఐ చంద్రబాబు న్యాయవాదిని ప్రశ్నించారు.

మీరు ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తాము బెయిల్ కోరడం లేదని లూథ్రా తెలిపారు.కేసును త్వరగా లిఫ్ట్ చేయాలనుకుంటున్నామని సిజెఐకి తెలిపారు.చంద్రబాబును సిఐడి కస్టడీ అడుగుతుందని, దానిలోంచి మినహాయింపు ఇవ్వడంతో పాటు, కేసు క్వాష్ చేయాలని కోరారు.

అయితే కేసును ధర్మాసనం విచారిస్తుందని,వారం రోజుల తరువాత విచారణ జరుగుతుందని సిజెఐ స్పష్టం చేసారు.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ఈ కేసును మరో బెంచికి బదిలీ చేసింది.కోర్టుకు ఇంచుమించు వారం రోజుల సెలవులున్నందున వచ్చే మంగళవారం విచారణ జరిగే అవకాశాలున్నాయి.

≫2




## 'ముందస్తు' బెయిల్ కోసం లోకేష్ అప్పీలు

### హైకోర్టును ఆశ్రయించిన వైనం

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఇన్నర్‌రింగ్ అలైన్మెంట్ కుంభకోణం కేసులో బుధవారం మరో మలుపుతిరిగింది. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న లోకేష్ తరుపున న్యాయవాదులు హైకోర్టులో ఈ పిటిషన్ వేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ కేసులో ఏ14 నిందితునిగా లోకేష్‌ను సిఐడి చేర్చింది. సదరు పిటిషన్‌ను న్యాయస్థానానికి సమర్పించింది. రాజధాని పేరుతో అమరావతిలోని అన్ని రోడ్లను కలుపుతూ ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) వేసే ప్రాజెక్టు పేరిట నాటి టిడిపి సర్కార్ ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడిందంటూ అధికారపార్టీకి చెందినమంగళగిరి శాసనసభ్యుడు

≫2



బుధవారం అనంతలో కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

## పెల్లుబికిన ప్రజావెల్లువ

### వేల సంఖ్యలో రోడ్లపైకి జనం

### కాగడాల ప్రదర్శనతో కదం తొక్కిన మహిళలు

### లెక్కచేయని పోలీస్ ఆంక్షలు

### ర్యాలీలో టిడిపి, జనసేన, సిపిఐ నేతలు

**అనంతపురం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు అరెస్టు నిరసిస్తూ జనం వేల సంఖ్యలో రోడ్లపైకి వచ్చారు. మహిళలు సామాన్య ప్రజలు కూడా పెద్ద ఎత్తున ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని ప్రధాన వీధుల్లో టిడిపి, జనసేన, సిపిఐ నేతలు ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శనపేరుతో జరిగిన ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగడాల ప్రదర్శనతోపాటు ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా, చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మాజీ సీఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారంటూ ఉమ్మడి జిల్లా టిడిపి నేతలు, జనసేన, సిపిఐ నాయకులు కార్యకర్తలు, ఆయా పార్టీల అభిమానులు ర్యాలీ నిర్వహించారు.

ఈ కాగడాల ప్రదర్శనకు, ర్యాలీకి అనుమతి లేదని పోలీసు అధికారులు ప్రకటించడంతోపాటు నిరసన కార్యక్రమాలకు అడ్డంకులు సూచించినప్పటికీ ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలి రావడం విశేషం అని చెప్పొచ్చు. అనంతపురం శివారులోని రుద్రంపేట బైపాస్ నుంచి జిల్లా ప్రభుత్వ

≫2

## అవి నిరూపించలేని కేసులు

### స్కిల్ కేసులో బాబు అరెస్టుకు ఒక్క ఆధారమూ చూపలేదు

### అక్రమ అరెస్టుపై నిరసన చేస్తే హత్యాయత్నం కేసులా

### సీతానగరం నిరసన దీక్షలో నారా భువనేశ్వరి



సితానగరంలో బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన దీక్షలో మాట్లాడుతున్న భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 27:** స్కిల్ డవ్‌లప్‌మెంట్‌కేసులో అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసారు కానీ ఇప్పటివరకూ ఒక్క అదారమూ చూపలేకపోయారని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రూ 371 కోట్లు దారి మళ్లించారని చెబుతూన్న ఆ డబ్బులు ఎక్కడికి వెళ్లాయో నిరూపించడంలేదని అన్నారు. ఏకేసులో అయినా అధారాలు చూపించి అరెస్టుచేస్తారు కానీ ఈ కేసులో అధారాలు లేకుండా అరెస్టు చేసి ఇపుడు డబ్బులు ఎక్కడికి వెళ్లాయో విచారిస్తూన్నారని అన్నారు. ఇలాంటి విచిత్రాలు ఎవరూ చూసి వుండరని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సితానగరంలో బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన దీక్షలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు ప్రజల సోమ్ము దోచుకోలేదని అయినా జైల్లో నిర్భందించారని అయన కోసం మీరందరూ పోరాటానికి వచ్చారు. ప్రజల మనిషని జైల్లో వేసి పందోమ్మిది రోజులైంది. చంద్రబాబు వేసిన ప్రశ్నలకు సిఐడి సమాధానం చెప్పలేక పోయింది. నలభై ఐదేళ్ల రాజకీయ ప్రస్తానంలో ఎన్నో కేసులు పెట్టారుకానీ ఏదీ నిరూపించలేక పోయారు. సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉండి పనిచేసిన వ్యక్తి చంద్రబాబు.

≫2

## జడ్జిల నియామకాల్లో ఇంత జాప్యమా?

### కేంద్రంపై సుప్రీంకోర్టు అసహనం

5లో



బుధవారం ఇండోర్‌లో జరిగిన స్మార్ట్‌సిటీల సదస్సులో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# పోలవరం బ్యాక్‌వాటర్‌పై తెలంగాణ ఆగ్రహం

## కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్న ఎపి

## కేంద్ర జలసంఘానికి తెలంగాణ సర్కార్ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** పోలవరం బ్యాక్‌వాటర్‌తో తెలంగాణకు చెందిన 954 ఎకరాల భూమి ముంపుకు గురవుతున్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. ముంపు కారణంగా జనవాసాల్లో ప్రజలు జంతుజాలం అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ఈ ఎన్ సి మురళీధర్ కేంద్ర జల సంఘానికి లేఖ రాసి తక్షణమే పోలవరం బ్యాక్ వాటర్ వల్ల సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. పోలవరంపై తొమ్మిది అభ్యంతరాలు ఎత్తి చూపినా ఒక్క దానిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించడంలేదని ఆయన లేఖలో పేర్కొన్నారు. సిడబ్ల్యుసి పిపిఏ సమావేశాలో ఇచ్చి హామిలు కూడా అమలు చేయడలేదని తెలంగాణ అభ్యం తరాలను పెడచెవినపెడుతున్న ఆంధ్రప్రదేశ్ సర్కార్‌ను సహజన్యాయ సూత్రాలకు అనుగుణంగా నడుచుకొనేలా మార్గ నిర్ధేశం చేయాలని మురళీ కోరారు.సుప్రీం కోర్టుకు కేంద్రం నివేదించినట్లు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడంలేదని కంటి తుడుపు చర్యలు సరివని ఆయన పేర్కొన్నారు. మరోవైపు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తనంతట తాను 90 టిఎంసిల నీరు కేటాయించుకున్నదని ఆంధ్రప్రదేవ్ ప్రభుత్వం కేంద్రజలసంఘం చైర్మన్‌కు లేఖ రాసింది. తెలంగాణకు 90 టిఎంసిల నీరు కేటాయించుకునే హక్కు లేదని ఏపి ప్రభుత్వం తెలిపింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ఎగువ రాష్ట్రాలకు మళ్ళించే 45 టిఎంసిలు పూర్తిగా తెలంగాణకు దక్కుతాయని అనడం కోర్టు దిక్కరణ అని ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ ఈ ఎన్ సి చీఫ్ సి.నారాయణరెడ్డి ఆరోపిస్తూ లేఖరాశారు.

దీనికి ప్రతిగా బుధవారం పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తమ అభ్యంతారలు వినతులను పట్టించుకోవడంలేదని తెలంగాణ ప్రభుత్వం ఆక్షే పిస్తూ లేఖా యుద్దంకు దిగింది.

# 3కు వాయిదా

**ఇఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ 29కి వాయిదా**

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఎపి హైకోర్టులో విచారణ ఈ నెల 29 వాయిదా పడింది.ఆ రోజు మధ్యాహ్నం ఈ కేసుపై విచారణ జరుగు తుంది.ఈ చంద్రబాబు బెయిల్ పిటీషన్‌పై బుధవారం జరిగిన విచారణలో సిఐడి తరఫున ఎజి శ్రీరామ్ వాదనలు విన్పించారు. చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వడం సరికాదని,అలా చేస్తే ఆయన సాక్ష్యాధా రాలను తారుమారు చేసే అవకాశం ఉందని వివరించారు.రాజధాని నగరానికి సంబందించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు ,దాన్ని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి 2022 ఏప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సిఐడి పలువురిపై కేసు నమోదు చేసింది.చంద్రబాబును మొదటి నిందితుడిగా పేర్కొంది. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు హైకోర్టులో నిటిషన్ వేసారు.చంద్రబాబు తరపున వర్చువల్‌గా సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూథ్రా ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పూర్వాపరాలను హైకోర్టు దృష్టికి తెచ్చారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేసారని వివరించారు.తమ క్లయింట్‌ను ఇతరులపైన ఉద్దేశం పూర్వకంగానే సీఐడీ కేసులు నమోదు చేస్తోందన్నారు.ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాల్సి న అవసరాన్ని వివరించారు.అయితే ఈ కేసును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

**ఎసిబి కోర్టులో 4కు వాయిదా**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్ ఆయనను కస్టడీకి కోరుతూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్లను విజయవాడ ఎసిబి న్యాయస్థానం అక్టోబరు4వ తేదికి వాయిదా వేసింది.వీటితో పాటు చంద్రబాబును అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌నెట్ కేసుల్లో పీటీ వారెంట్లపై విచారణకు అనుమతిని కోరుతూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్లను అదే రోజుకు వాయిదా వేసింది.చంద్రబాబు స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయ్యారు.ఆయన ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉన్నారు. అక్టోబర్5 వరకు ఆయనకు ఎసిబి విజయవాడ కోర్టు రిమాండ్‌కు ఆదేశించింది.ఈ కేసులో చంద్రబాబును ఈ నెల24,25 తేదిలో సిఐడి కస్టడీలో ఉంచి విచారించారు.కస్టడీలో ఆయన సహకరించలేదని,మరో అయిదు రోజులు కస్టడీకి అవకాశం ఇవ్వాలని సిఐడి ఎసిబి కోర్టులో పిటిషన్ వేసింది.అదే సమయంలో చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు ఎసిబి కోర్టు పిటిషన్ వేసారు.ఈ పిటిషన్‌లపై ఎసిబి కోర్టు విచారణ చేపట్టాల్సివుంది.ఈ నెల 4వ తేదిన విచారణ జరుగుతుంది.చంద్రబాబు కేసులో క్వాష్‌ను కోరుతూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్ వచ్చే నెల 3న విచారణకు వస్తుంది.

# పెల్లుబికిన ప్రజావెల్లువ

>> ఆసుపత్రి జిల్లా పరిషత్, సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు కాగడాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మాజీ మంత్రులు పరటాల సునీత, కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి మల్లికార్జున, అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, పరిటాల శ్రీరామ్ సతీమణి, జనసేన జిల్లా నాయకులు భవాని రవికుమార్, టిడిపి నాయకులు సరిపూటి రమణ, ఆదినారాయణ, మహిళా నాయకురాలు గాండ్ల విశాలాక్షి, విజయశ్రీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి అనుమతి లేదని పోలీసు అధికారులు ప్రకటించి ప్రధాన కూడలిలలో పోలీసు బృందాలు మకాం వేసినా కాగడాల ప్రదర్శనతోపాటు నిర్వహించిన ర్యాలీలో ఎక్కువమంది జనం పాల్గొనడం విశేషం. సీఎం జగన్‌డౌన్ డౌన్, చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి తదితర డిమాండ్లతో ప్లకార్డులు పెట్టుకుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నేతలు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, పార్థసారధి, కందికుంట వెంకట ప్రసాద్, పరిటాల శ్రీరామ్ తదితరులు మాట్లాడుతూ.. టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. వైఎస్సార్సీ ప్రభుత్వంపై తిరగబడేవిధంగా జనం రోడ్లపైకివచ్చారని ఇందుకు అనంతపురంలో జరిగిన ర్యాలీనే ఉదాహరణ అన్నారు. సిఎం జగన్ కక్ష సాధింపు చర్యతో టిడిపి నేతలపైనే అక్రమ కేసులు పెడుతూ వస్తూ చివరకు తమ అధినేతపైనే అక్రమ కేసులు పెట్టాడన్నారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు ఈ ప్రజా నిరసన అద్దం పడుతోందని, ఇప్పటికైనా పాలకులు తమ తప్పును తెలుసుకోవాలని హెచ్చరించారు.



బుధవారం రాజస్థాన్ జుంఘునులోని బిట్స్ పిలానీలో జరిగిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ ప్రభృతులు

# అవి నిరూపించలేని కేసులు

>> ఆయన ఊపిరి ఆలోచన ప్రజలే. ప్రజలకు ఏం చేస్తే మంచి జరుగుతూందో, రాష్ట్రం ఎలా అబివృద్ధి చెందాలి అని నిరంతరం ఆలోచిస్తారని అన్నారు. స్కిల్ డవ్‌లప్‌మెంట్ కేంద్రాల ద్వారా అనేక మంది సిఇఒలుగా ఎదిగారని అన్నారు. ఎప్పుడూ బైటకి రాని నాకు హెరిటేజ్ అప్పగించి ఒక కంపెనీనీ ఎలా నడిపించాలో చెప్పి కంపెనీని అప్పగించగా మూడు నెలల్లో కంపెనీని నడిపించ గలిగాను. తాను వెళ్తున్న దారిలో గుంతలను వీధి లైట్లను కూడా పట్టించుకుని వాటిని పరిష్క రించేవారు. ఇంత బాధ్యతగా ఉన్న వ్యక్తిని జైల్లో పెట్టి ఎం సంతోషంగా ఉంటారు. కుటుంబ పెద్దను జైల్లో పెడితే బిడ్డలు ఊరుకుంటారా నిరసన తెలిపితే హత్యాయత్నం కేసులు పెడుతూన్నారు. సృష్టికి ఆడదే మూలమన్న విషయం మరచిపోయి మహిళలు అనికూడా చూడకుండా కేసులు పెట్టడం దారుణం. రాష్ట్ర ప్రజల పోరాటం ఎన్నటికీ మరచి పోలేమని అన్నారు.యువత భవిష్యత్‌కోసమే లోకేష్ యువగళం ప్రారంభించారని అయన పాదయాత్రను అడ్డుకునేందుకు ఈప్రభుత్వం వాహ నాలు, మైకులు ఇతర సామా గ్రిని ఎత్తుకెళ్లిందని ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం ఆగదని అన్నారు. చేయిచేయికలిపి చంద్రబాబుకు మద్దతుగా ఉందామని అన్నారు. పోలీ సులు వారి విధులను మరిచి ప్రభుత్వం ఏదిచెబితే అదిచేస్తున్నారు. రాష్ట్రం మీ జీవితాల గురించి ఆలోచించి ఎన్నికల్లో మీ ఒటును వినియో గించాలని ధైర్యంతో ఉంటే ఈ ప్రభుత్వాలు ఏమీ చెయ్యలేవదని అన్నారు.

## లోకేష్ అప్పీలు

>> ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ఫిర్యాదుతో సిఐడి ఈ కేసును దర్యాప్తు చేసింది. ఐపిసి , అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద గత ఏడాది ఏప్రిల్‌లో సిఐడి కేసు నమోదు చేసింది. దర్యాప్తు అనంతరం ఇన్నర్ రింగ్ రోడ్డు అక్రమ అలైన్‌మెంట్ కేసులో చంద్రబాబు కీలక నిందితులుగా ఉన్నట్లు సిఐడి పేర్కొంది.ఈ కేసులో ఇప్పటికే ఏ-1గా చంద్రబాబు,ఏ-2గా నారాయణను సిట్ పేర్కొంది. ఇప్పుడు ఏ-14గా పేర్కొంటూ విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానం మంగళవారం ప్రత్యేక మెమో దాఖలు చేసింది.

ఈ పరిణామాల నడుమ నారా లోకేష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టాల్సి ఉంది.

## 'రోబో' చాయ్!

>> మాధ్యమాల్లో పంచుకున్నారు. గుజరాత్ సైన్స్ సిటీలో రోబోటిక్స్ గ్యాలరీ ఎంతగానో ఆకట్టుకుంది. రోబో మాకు చాయ్ ఇచ్చిన ఫొటోను మిస్ అవ్వొద్దు అని మోడీ ఆ ఫొటోలకు క్యాప్షన్ ఇచ్చారు. ఈ గ్యాలరీలో అధునాతన రోబోలను ఆసక్తిగా తిలకించిన ప్రధాని వాటిని తన ఫోన్లో ఫొటోలు తీసుకున్నారు. 2003లో గుజరాత్‌కు మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ వైబ్రంట్ గుజరాత్ తొలి సదస్సు జరిగింది. నాటి సంగతులను మోడీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ తొలి సదస్సు జరిగినప్పుడు అప్పటి కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులెవరూ సమావేశాలకు రాలేదు. నేను అభివృద్ధి గురించి ఆలోచిస్తే వారు రాజకీయాలు చూశారు అంటూ పరోక్షంగా కాంగ్రెస్‌ను విమర్శించారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:27/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 944138
2nd Prize Rs.7000/- 44042
3rd Prize Rs.3500/-
07894 14492 34053 42668 46360
47492 49797 59811 61618 68977
4th Prize Rs.200/-
1522 2584 2690 3321 3876 4827 7799
8310 9054 9266
5th Prize Rs.100/-
2546 3378 5165 5306 5398 6488 7813
8166 8369 8774
6th Prize Rs.50/-
0011 1845 3050 4652 5738 6968 9173
0049 1851 3062 4724 5741 7109 9197
0065 1879 3218 4888 5751 7215 9292
0170 1898 3441 5108 5866 7241 9452
0296 2084 3653 5147 5958 7440 9460
0436 2138 3816 5154 6230 7450 9634
0497 2280 3911 5208 6394 7803 9711
0557 2705 3914 5248 6483 7809 9763
0610 2713 4145 5324 6555 8507 9794
0978 2851 4238 5383 6596 8585 9817
1022 2862 4289 5474 6707 8604
1072 2889 4470 5571 6725 8625
1103 2891 4473 5585 6905 8992
1446 3009 4533 5621 6918 9067
1623 3020 4564 5655 6928 9164

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 429288
2nd Prize Rs.7000/- 35241
3rd Prize Rs.3500/-
02228 17535 28610 31450 32326
33535 42218 45729 56869 90567
4th Prize Rs.200/-
2652 3101 3574 4268 6788 8321 8427
8936 9063 9273
5th Prize Rs.100/-
0182 0386 1322 1926 3481 4501 6197
8384 8842 9966
6th Prize Rs.50/-
0073 1788 3404 5796 6791 7904 9174
0390 1990 3946 5859 6905 7955 9259
0438 2025 4243 5868 6995 8226 9318
0532 2263 4254 5881 7126 8262 9416
0534 2290 4382 5990 7220 8277 9458
0543 2317 4466 6046 7224 8365 9666
0724 2654 4473 6199 7258 8404 9718
0829 2718 4639 6214 7311 8519 9954
0977 2804 4785 6223 7465 8520 9961
1205 2855 4881 6333 7484 8555 9963
1293 2870 5039 6335 7561 8665
1310 2943 5066 6345 7582 8683
1587 3126 5255 6382 7623 8717
1688 3308 5545 6491 7628 8903
1730 3390 5657 6751 7829 8938

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:27/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 847990
2nd Prize Rs.7000/- 24253
3rd Prize Rs.3500/-
42358 49887 56569 66117 66736
71982 75369 81394 84933 89563
4th Prize Rs.200/-
2656 3696 4339 5144 8288 8542 8793
8799 9966 9971
5th Prize Rs.100/-
0145 1417 2515 2889 3333 4135 7536
7949 9290 9478
6th Prize Rs.50/-
0407 1188 2798 4269 6076 7424 8987
0552 1295 2887 4297 6119 7780 9030
0564 1345 3137 4351 6150 7925 9050
0566 1378 3169 4445 6205 7962 9203
0599 1387 3482 4684 6223 7964 9264
0627 1665 3575 4697 6442 8025 9438
0751 1696 3602 5061 6445 8158 9442
0760 1724 3605 5120 6464 8221 9646
0762 1795 3744 5152 6535 8324 9847
0769 1868 3760 5197 6591 8346 9892
0831 2034 3772 5262 6628 8467
0952 2309 3966 5272 6815 8607
0995 2405 4063 5522 6831 8742
1061 2508 4087 5670 7227 8860
1074 2773 4218 6006 7250 8953

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 579566
2nd Prize Rs.7000/- 94516
3rd Prize Rs.3500/-
01924 02303 05832 55310 60107
65527 70011 72550 82211 84899
4th Prize Rs.200/-
1614 3509 4090 4165 5286 5453 5806
6593 9267 9772
5th Prize Rs.100/-
1171 2825 5574 5729 6118 6178 6895
7648 8511 9937
6th Prize Rs.50/-
0004 1542 2669 4297 5906 7466 9222
0007 1546 2779 4310 5945 7475 9272
0047 1707 2946 4336 6062 7527 9542
0149 1805 3266 4458 6111 7654 9567
0558 1952 3276 4489 6221 7675 9568
0736 2004 3358 4676 6348 7807 9625
0763 2020 3515 4892 6529 8284 9640
0921 2181 3558 5078 6681 8319 9667
0961 2238 3724 5098 6686 8596 9808
1123 2326 3738 5116 6749 8651 9854
1188 2353 3919 5145 6918 8666
1228 2410 3956 5252 6938 8700
1287 2465 3981 5332 6941 8760
1414 2508 4169 5494 7108 8765
1529 2561 4223 5774 7416 9105

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:27/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 317650
2nd Prize Rs.7000/- 02509
3rd Prize Rs.3500/-
05591 21718 58850 64956 69462
74777 83326 92253 95682 98355
4th Prize Rs.200/-
0396 1122 1777 2001 3986 4696 5807
6830 8304 9639
5th Prize Rs.100/-
3011 4524 4795 6387 6446 6483 6694
6719 8887 9005
6th Prize Rs.50/-
0104 2017 2991 4831 6344 7752 8788
0159 2058 3218 4843 6351 7787 8972
0195 2115 3335 4924 6462 7805 9047
0328 2243 3447 4993 6754 7955 9273
0406 2329 3594 5008 6825 7969 9287
0492 2366 3727 5331 6865 7999 9401
0602 2435 3764 5560 6869 8123 9587
0692 2660 4155 5586 6900 8250 9690
0706 2692 4171 5666 6967 8289 9781
0863 2745 4221 5761 7324 8391 9855
1201 2848 4455 5838 7423 8416
1513 2881 4517 6045 7428 8509
1616 2922 4523 6077 7551 8540
1737 2961 4556 6247 7557 8548
1843 2964 4661 6251 7693 8641

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 218603
2nd Prize Rs.7000/- 75132
3rd Prize Rs.3500/-
07366 12593 14624 28754 34483
38716 39252 66572 75337 92666
4th Prize Rs.200/-
0124 0660 1158 2379 2599 3221 4273
4541 4795 7996
5th Prize Rs.100/-
2227 2358 2370 3307 4903 5548 5663
6263 6891 8763
6th Prize Rs.50/-
0017 1241 2951 4516 5993 8042 9475
0044 1441 3103 4569 6356 8139 9536
0047 1486 3185 4748 6426 8180 9581
0140 1669 3242 4760 6474 8345 9657
0172 1742 3337 4834 6624 8597 9732
0415 1766 3504 4859 6684 8663 9803
0491 1795 3625 5042 6878 8705 9861
0560 1796 3762 5329 6941 8852 9871
0787 2178 3824 5399 7245 8930 9875
0910 2222 3835 5560 7334 9163 9982
1010 2265 4001 5582 7416 9213
1057 2350 4016 5619 7623 9223
1189 2474 4063 5852 7683 9280
1193 2521 4271 5863 7707 9342
1229 2662 4507 5919 7929 9463

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:27/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 228132
2nd Prize Rs.7000/- 28676
3rd Prize Rs.3500/-
11459 19001 20180 25088 25840
44115 55037 64825 75981 79408
4th Prize Rs.200/-
0428 1484 1862 2638 2941 4010 4655
6755 7965 8510
5th Prize Rs.100/-
0210 1888 2550 2726 3694 4578 5847
7727 9525 9863
6th Prize Rs.50/-
0069 1401 2860 4579 6174 7337 9005
0108 1408 2981 4611 6320 7460 9185
0111 1535 3145 4743 6400 7674 9443
0236 1579 3213 5236 6518 8035 9610
0326 1778 3408 5471 6703 8102 9654
0334 1898 3434 5476 6789 8143 9656
0349 2002 3460 5514 6977 8152 9795
0465 2046 3474 5527 7072 8252 9802
0471 2250 3660 5583 7123 8474 9821
0516 2311 3873 5588 7175 8482 9929
0749 2391 4182 5655 7181 8550
0944 2562 4250 5683 7187 8617
1004 2614 4264 5931 7189 8826
1100 2812 4347 5954 7251 8851
1352 2830 4449 5970 7323 8990

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 386985
2nd Prize Rs.7000/- 59004
3rd Prize Rs.3500/-
10415 17461 21125 40000 50462
58011 59308 60858 74047 82624
4th Prize Rs.200/-
1885 1919 2757 4202 4463 4600 4633
5669 7222 8600
5th Prize Rs.100/-
0589 0742 3048 3944 4000 4543 5029
5525 7994 8203
6th Prize Rs.50/-
0118 2279 3528 4987 6202 7408 8691
0278 2516 3669 5011 6345 7413 8782
0352 2541 3913 5069 6661 7465 9024
0788 2601 4003 5126 6719 7674 9278
0943 2648 4028 5222 6796 7774 9314
1195 2680 4101 5416 6920 7813 9439
1442 2803 4119 5493 7006 7963 9538
1480 2821 4538 5503 7060 7977 9720
1573 2960 4619 5556 7084 8054 9893
1624 3145 4664 5597 7086 8347 9926
1829 3203 4695 5923 7114 8467
2056 3258 4721 6004 7115 8505
2093 3269 4782 6141 7244 8510
2094 3326 4803 6145 7249 8525
2145 3419 4892 6194 7386 8572

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:27/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 736445
2nd Prize Rs.7000/- 28292
3rd Prize Rs.3500/-
12779 16850 34019 55748 61930
70995 84676 86018 87683 88601
4th Prize Rs.200/-
0883 1562 4428 6203 6998 7736 8694
9075 9127 9490
5th Prize Rs.100/-
1110 2912 4704 5056 5450 6080 7563
8518 8799 9114
6th Prize Rs.50/-
0120 1880 3724 4979 6515 7737 9222
0183 1916 3725 5130 6566 7756 9290
0607 1920 3744 5199 6737 7858 9325
0651 1970 3765 5262 6864 8044 9657
0744 2061 3784 5359 6910 8123 9685
0784 2256 3814 5556 7216 8152 9690
0833 2264 3839 5591 7234 8153 9767
0984 2269 3840 5693 7322 8264 9835
1232 2716 3853 5756 7373 8492 9931
1312 3079 3931 5758 7472 8527 9995
1376 3085 4362 5844 7523 8584
1408 3245 4466 6126 7573 8682
1450 3352 4475 6254 7616 8710
1652 3368 4598 6311 7648 8854
1792 3412 4668 6396 7732 8988

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 564341
2nd Prize Rs.7000/- 38916
3rd Prize Rs.3500/-
01464 10768 11511 15300 20918
26393 30650 30986 44857 52822
4th Prize Rs.200/-
2474 3360 4024 6402 6625 6687 6820
7901 9273 9614
5th Prize Rs.100/-
0395 1889 1929 2209 2656 3924 6267
6602 8189 8398
6th Prize Rs.50/-
0058 1222 2645 4671 6017 7536 8199
0123 1236 2762 4713 6048 7612 8202
0232 1397 3025 4740 6090 7821 8393
0343 1565 3079 4750 6247 7829 8407
0492 1647 3440 4886 6252 7883 8437
0596 1688 3465 4894 6254 7891 8446
0850 1753 3776 4920 6311 7939 8961
0853 1813 3902 4963 6388 7952 9040
0866 1823 4082 4974 6409 8011 9581
0895 1840 4198 5145 6424 8067 9957
0945 1869 4349 5400 6600 8072
0975 1953 4359 5430 6641 8089
1102 1970 4528 5498 6957 8111
1110 2439 4565 5683 7224 8149
1155 2530 4645 5821 7346 8162

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:27/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 965482
2nd Prize Rs.7000/- 98440
3rd Prize Rs.3500/-
19291 21198 32479 43142 43795
54230 54407 76233 76738 87329
4th Prize Rs.200/-
1315 1736 2659 2958 3797 4301 4788
6070 7641 9180
5th Prize Rs.100/-
0241 5090 5549 5707 5897 7063 7468
8700 9540 9626
6th Prize Rs.50/-
0080 1026 2641 4382 5975 7865 9008
0206 1270 2877 4622 6029 8060 9087
0276 1311 2887 4659 6106 8106 9164
0319 1536 2912 4669 6294 8189 9359
0362 1590 2924 4792 6456 8247 9504
0544 1663 2976 4819 6516 8347 9665
0611 1898 2985 5063 6873 8539 9741
0623 2153 2999 5195 6936 8556 9837
0701 2242 3275 5354 7056 8571 9913
0740 2301 3287 5432 7120 8604 9945
0785 2416 3483 5525 7144 8606
0841 2422 3953 5527 7151 8676
0954 2439 4184 5545 7287 8722
0998 2456 4232 5566 7381 8781
1018 2556 4255 5944 7637 8915

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 153704
2nd Prize Rs.7000/- 97763
3rd Prize Rs.3500/-
18449 29714 31595 31921 42837
64172 64792 75538 86219 86929
4th Prize Rs.200/-
3326 4451 5830 5889 6204 6622 6725
6762 7799 8942
5th Prize Rs.100/-
1006 1129 2047 2242 2521 2554 4739
4773 6574 9016
6th Prize Rs.50/-
0075 1964 3610 4674 6131 7740 8906
0186 2147 3663 4680 6143 7762 9012
0463 2349 3694 4705 6147 7872 9039
0779 2389 3749 4733 6158 7938 9079
0916 2414 3791 4858 6244 8019 9226
1016 2501 3798 5016 6317 8053 9460
1022 2652 3911 5076 6421 8054 9473
1063 2694 3934 5162 6444 8111 9556
1223 2718 4142 5263 6598 8248 9576
1364 2747 4146 5267 6751 8345 9759
1424 2831 4188 5280 6754 8372
1483 2880 4305 5296 6879 8418
1786 2946 4426 5386 7291 8601
1826 3195 4477 5417 7330 8693
1929 3386 4579 5514 7646 8863

# ఇక సహించం

>> అనూహ్య ఫలితాలను సాధిస్తామన్నారు. రాష్ట్రం నుంచి అధికంగా ఆక్వారంగం నుంచి ఎగుమతులు బాగానే ఉన్నాయన్నారు.అయితే ఆక్వా రైతులకు వ్యాపారుల నుంచి రావాల్సినంత సహకారం లేదంటున్నారన్నారు.ఈ సమస్యను అధిగమించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటామన్నారు.ఆక్వా ఉత్పత్తుల క్వాలిటీ పెంచడానికి వీలుగా రైతులకు సహకరించే విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా ఉత్పత్తుల క్వాలిటీ పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్బీకెల ద్వారా ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో మెరైన్ ఉత్పత్తుల్లో 46శాతం రాష్ట్రం నుంచే జరుగుతున్నాయన్నారు.అందుకనే ఈ రంగాన్ని తగిన విధంగా ప్రోత్సహించాలన్నారు.సింగిల్ డెస్క్ పద్ధతిలో పరిశ్రమలకు అనుమతుల విధానంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. అత్యంత పారదర్శక విధానంలో భాగంగా ఈ మార్పులను తీసుకుని వస్తున్నామన్నారు. విశాఖలో డేటా సెంటరును ఏర్పాటు చేస్తున్నామన్నారు.త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆక్వా రైతులకు జరుగుతున్న నష్టంపై ఆరా తీసి,అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వీలుగా ఒక కమిటీని ఏర్పాటు చేసారు.ఈ కమిటీలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ,సిదిరి అప్పలరాజుతో పాటుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ,సీనియర్ ఉన్నతాధికారులు విజయానంద్, పూనం మాల కొండయ్య,కన్నబాబు సభ్యులుగా ఉంటారని తెలిపారు.రాష్ట్రంలో ఆక్వా రైతులు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారు. ఉత్పతి వున్నా చేపలు,రోయ్యలు పెంపకానికి వాటి మేత ధరలు అధికంగా పెరగడం సమస్యగా మారింది.ఆక్వారంగంపై పెట్టుబడికి తగిన రేటు,ఉత్పత్తి,.ఎగుమతి రంగాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇదే సందర్భంగా ఆక్వాఫీడ్ ధరలను వ్యాపారులు జట్టు కట్టి పెంచేసారు.అయితే ఆక్వా ఉత్పత్తుల ధరలు తగ్గించారని వివరించారు.దీని వలన ఆక్వారంగం తమకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందని వివరించారు.ఈ ఇబ్బందులను రైతు సంఘాలు,ఇతర నిఘా వర్గాలు ద్వారా సీఎం జగన్‌కు సమాచారం అందించింది.పలువురు రైతులు సైతం సీఎం జగన్‌కు ఫిర్యాదు చేసారు.శ్రీకాకుళం జిల్లా బడగట్ల పాలెంలో మేజర్ ఫిషింగ్ హార బ్రర్‌ను, అదే జిల్లాలోని మంచినీళ్లపేటలో ఫిష్ ల్యాండ్ నిర్మాణం చేస్తారు.విశాఖ జిల్లా పూడిమాడకలోను,పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోను, కృష్ణాజిల్లా మచిలీపట్టణంలోను,గుంటూరు జిల్లా నిజాం పట్టణంలోను, ప్రకాశం జిల్లా కొత్త పట్టణంలోను, నెల్లూరు జిల్లా జువ్వల దిన్నెలో మేజర్ ఫిషింగ్ హార్బరులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.అంతే కాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగుణంగా 8పిషింగ్ హార్బర్లు నిర్మిస్తోందన్నారు.టెస్టింగ్ ల్యాబ్‌లు కోల్డ్‌చైన్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ విధమైన నిర్దిష్ట చర్యలు ప్రక్రియల ద్వారా ఓడరేవులు,పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం,తద్వారా ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు,సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్థిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇదే సందర్భంలో నాడు,నేడు కింద రాష్ట్రంలోని అన్ని పశువైద్యశాలను ఆధునీకరించాలని, అవసరమైన చోట నూతన నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. పశువులకు సైతం అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చిన క్రమంలో అందుకు అనుగుణంగా విస్తృత ప్రయోజనం కల్పించాలని కోరారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.అందులో భాగంగానే ఆక్వా రంగాన్ని ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు.వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల.పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంవో ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి ఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు.అదే సందర్భంలో ఆక్వా రంగానికి అండగా నిలవాలన్నారు.రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు. గ్రామాల్లో ఏదీకావాలన్నా లంచంలేకుండా పనులు చేసుకోవచ్చునన్నారు.రైతుల ఉత్పత్తులలో స్ధానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు,. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సిఎం జగన్ సూచించారు.రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాలన్నారు. మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కూడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు.ఆర్‌బికెలను అందుకు అనుగుణంగా రూపొందించాలన్నారు.వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు,ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సిఎం వైఎస్ జగన్ అన్నారు.ఇందుకు సంబంధించి ఒక ప్రణాళికను రూపొందించి నెల రోజుల లోపు అమలులోకి తీసుకుని రావాలన్నారు.ఆక్వా రంగంలో ఉత్పత్తులకు మార్కెట్ డిమాండ్ పెరగడానికి వీలుగా నాణ్యమైన విత్తనం అందే విధంగాను చర్యలు ఉండాలన్నారు.ఆక్వా రంగానికి ప్రభుత ్వం వ్యవసాయ రంగంతో పాటుగా పూర్తి అండగా ఉంటుందని తెలిపారు.

## వారం - వర్జ్యం

**28-9-2023, గురువారం**
**శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్లపక్షం**

చతుర్దశి సా.6.49, పూర్వాభాద్ర రా.1.48, వ.ఉ.10.10-11.35, దు.ఉ.9.58-10.46, 2)మ.2.46-3.34, శుభసమయం - ఉ.5.10-5.45, రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభకార్య ప్రసంగాలను సాగిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు. అయినప్పటికీ సానుకూల ఫలితాలను సాధిస్తారు.

**మిథునం :** ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం :** కుటుంబ సమస్యలు వృత్తిమీద ప్రభావం చూపకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

**సింహం :** చర్చలు ప్రయాణాలు ఫలిస్తాయి. ముఖ్యమైన ఒప్పందాలలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి.

**కన్య :** హక్కుల కోసం న్యాయ పోరాటాన్ని సాగిస్తారు. సనాతన సాంప్రదాయ విషయాల మీద ఆసక్తిని కనబరుస్తారు.

**తుల :** కోపతాపాలకు దూరంగా ఉండండి. విలువైన సమాచారాన్ని సకాలంలో అందుకుంటారు.

**వృశ్చికం :** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటుంది. సంతాన విద్యా అవసరాలపైన దృష్టిని సారిస్తారు.

**ధనుస్సు :** విదేశీ విద్యా, ఉద్యోగ వ్యవహారాలు సానుకూల పడతాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు అనుకూలం.

**మకరం :** ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. స్తంభించిన కార్యక్రమాలలో కదలిక ఏర్పడుతుంది.

**కుంభం :** కటుంబ విషయాలలో గోప్యత అవసరం. వాహనాలకు రిపేర్స్ తప్పక పోవచ్చు.

**మీనం :** పెద్దగా ఉపయోగం లేని ప్రయాణాలను చేస్తారు. వ్యవసాయ రంగంలోని వారికి అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'ఇన్నర్'పై జగన్ సర్కార్ కట్టుకథలు


ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

## వేయని రోడ్డులో రూ.2,400 కోట్లు లబ్ధి అనడం రాజకీయ కుట్ర

## పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని లేని రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని భావించిన నాటి సిఎం చంద్రబాబు, శివరామకృష్ణన్ కమిటీ సిఫార్సుల ప్రకారం నీటి వసతి, రవాణా సౌకర్యం ఉండి, రాష్ట్రానికి మధ్యలోఉండే ప్రాంతాన్ని రాజధాని నిర్మాణానికి ఎంపిక చేశారని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఇన్నర్ రింగ్ రోడ్డుప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఆమె పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..

అమరావతిని రాజధానిగా ప్రకటించి నపుడు ప్రతిపక్షనేతగాఉన్న జగన్‌రెడ్డి కూడా టిడిపి ప్రభుత్వ నిర్ణయాన్ని చప్పట్లతో స్వాగతించారని అన్నారు.. రాజధాని నిర్మాణంలో భాగంగా అమరావతి ప్రాంతంలో నిర్మించాలనుకున్న ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులో అవినీతి జరిగిందని నేడు జగన్‌రెడ్డి, వైఎస్సార్సీ ప్రభుత్వందుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏమీ లేని దానిలో అవినీతి జరిగిందని చెప్పడటం పిచ్చివాగుడేనని అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సిఎం నరపభుత్వం రాజకీయ కక్షసాధింపుల్లోభాగంగానే ఇలాంటి పిచ్చి అంశాలను తెరపైకి తెస్తున్నాయని అన్నారు. అనురాధ వెల్లడించిన అంశాలు ఇలా ఉన్నాయి.

**ఇన్నర్ రింగ్‌రోడ్డు..ప్రాజెక్టు.. వాస్తవాలు:**

రూపాయి అవినీతికి ఆస్కారం లేని ప్రాజెక్టు.. ఇన్నర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టుపై టిడిపి ప్రభుత్వంలో కేవలం చర్చమాత్రమే జరిగిందన్నారు. అదికూడ ఎక్కడా కార్యరూపం దాల్చలేదన్నారు.. రాజధాని అమరావతి ప్రాంతానికి ఇతర ప్రాంతాలను అనుసంధానిస్తూ ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్టుపై చర్చించిందన్నారు.. దానిలో భాగంగా సింగపూర్‌కు చెందిన ప్రతిష్టాత్మక సంస్థ సుర్బానా జూరాంగ్ వారు తయారుచేసిన మాస్టర్ ప్లాన్‌ను అనుసరించి స్టంప్ కన్సల్టెంట్‌సంస్థ దీన్ని తయారు చేసిందన్నారు. స్టుప్ తయారుచేసిన ఇన్నర్‌రింగ్ రోడ్డు ముసాయిదాలో మూడు ఆప్షన్‌లు ఇవ్వగా, ఎపి సిఆర్డీఏ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో 8.2.2017న (101-2017) తీర్మానంలో ఒక ఆప్షన్ ఎంచుకుని నిర్ణయంతీసుకున్నారని తెలిపారు. దీనిపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన తర్వాత 12.2.2018న (202-2018)సమావేశంలో ఇన్నర్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్‌ముసాయిదాను ఆమోదించారన్నారు. ఈ ముసాయిదాను 17.2.2018న ప్రముఖ దినపత్రికల్లో ప్రచురించి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 30రోజులలోపు ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించార న్నారు.. వచ్చిన 1185 అభ్యంతరాలు,సూచనలను ఒక ప్రత్యేక కమిటీద్వారా పరిశీలనచేయించి వాటికి అనుగుణంగా మార్పులుచేశారన్నారు.. 10 రోజులపాటు వీరితో చర్చలు కూడ జరిపారన్నారు. ఈవిధంగా తయారైన ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్ తుది ప్రణాళికను ఎగ్జిక్యూటివ్ కమిటీ 10.9.2018న సిఫారసు చేయగా దాన్ని సిఆర్డీఏ అథారిటీ 19.9.2018న ఆమోదించిందన్నారు. ఈ తుది నమూనా ప్రకారం ఇన్నర్ రింగ్‌రోడ్ 75 మీటర్ల వెడల్పుతో 96.25 కిలోమీటర్ల మేరకు, అమరావతిలోని 27 రోడ్లను కలుపుతూ 87.19 కిలోమీటర్ల రోడ్డును ప్రతిపాదించారిని తెలిపారు.. ఈ నిర్మాణంలో 41 గ్రామాల్లో 3521.7 ఎకరాల భూమి అవసరం అవుతుందని అమరావతిని కలిపి 27 రోడ్లకు గాను 109.88ఎకరాల భూమి అవ సరం అవుతుంది నిర్ధారించినట్టు తెలిపారు. ఈ 41 గ్రామాల్లో ఏయే సర్వే నెంబర్లనుంచిరోడ్డు వెళుతుందో సర్వేనెంబర్లతో సహా బహిరంగంగా ప్రకటిం చారన్నారు.. మే2023లో సమాచార హక్కు చట్టం కింద ఎపి సిఆర్డీఏఇచ్చిన సమాచారంప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం ఒక్క ఎకరాభూమి కూడ సేకరించలేదన్నారు.ఏ రకమైన బడ్జెట్‌ను కేటాయించలేదన్నారు. 2018 సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ ఇవ్వటంతోనే ఆగిపోయిందన్నారు.

**కార్యరూపం దాల్చని ప్రాజెక్టుపై కట్టు కథలు..వాస్తవాలు:**

వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 27.4.2022న ఎపి సిఐడికి ఈ రోడ్డును ప్రతిపాదించటంలో చంద్రబాబు, నారాయణ కుట్రచేసి హెరిటేజ్, రామకృష్ణా హౌసింగ్, లింగమనేని సంస్థలకు వేలకోట్ల రూపాయలు లబ్ధి కలిగేవిధంగా అవకతవకలకు పాల్పడి అధికార దుర్వినియోగం చేశారని ఫిర్యాదుచేశారన్నారు.వెంటనే సిఐడి 6.5.2022లో రిజిస్టర్ చేయటం జరిగిందన్నారు.. అంటే కేవలం వారం రోజుల్లో ఇంతపెద్ద వ్యవహారంపై ప్రాథమిక దర్యాప్తు ముగించటం, రామకృష్ణారెడ్డి ఆరోపణలను ధృవీకరించటం, సిఐడివిభాగం 16-2022 నెంబర్‌తో 9.5.2022న ఎఫ్ఐఆర్ నమోదు చేయటం అంతా ఆఘమేఘాలపై జరిగిపోయిందన్నారు. ఇది జరిగాక గత 16 నెలల్లో నారాయణ, లింగమనేని రమేష్, రామకృష్ణ సంస్థలకు చెందిన వ్యక్తులను అరెస్టు చేయటానికి వారి ఆస్తులను జప్తుచేయటానికి సిఐడి చేయని ప్రయత్నమే లేదన్నారు..దీంతో ఎవరిపైన అయితే తప్పుడు ఆరోపణలు చేసి, విచారణ పేరుతో వేధించిందో వారందరూ కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారని, దాంతో ఈ కథ అపుడే ముగిసిందన్నారు. దాన్ని మరలా బయటకు తీసి ఇపుడు చంద్రబాబు, లోకేష్‌ను అదే కేసులో విచారించటానికి సిద్ధమయ్యారని అన్నారు. కాగితాల్లో తప్ప కన్పించని ఇన్నర్ రింగ్‌రోడ్ వ్యవహారంలో పెద్దకుంభకోణం జరిగిందని, రూ.3400 కోట్లు అక్రమంగా లబ్ధిపొందాలని జగన్‌రెడ్డి జేబు సంస్థ సిఐడి, ఎసిబి కోర్టులో మెమో దాఖలుచేసిందన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో చంద్రబాబుపై పెట్టిన కేసు అయినా, ఇన్నర్‌రింగ్‌రోడ్ వ్యవహారంలో లోకేష్ పేరు చేర్చడమైనా టిడిపిలో అలజడి రేపి, ప్రజలను గందరగోళ పరచాలన్న ప్రభుత్వ కుట్రల్లో భాగమే అన్నారు. నాలుగేళ్లుగా వైఎస్సార్సీ ప్రభుత్వం రాష్ట్రంలోవిధ్వంసాలు సృష్టిస్తూ, అవినీతి దోపిడీయే ధ్యేయంగా పాలన సాగించిందన్నారు. ఈ ప్రభుత్వం పని అయిపోయందని వచ్చే ఎన్నికల్లో టిడిపినే విజయం సాధిస్తుందని, ఇప్పటికే అన్ని సర్వేలు చెబుతున్నాయని అనురాధ అన్నారు. దీంతోఏదో రకంగా తెలుగుదేశంను దెబ్బ తీయాలని, ఆ పార్టీ అధినేతను మానసికంగా దెబ్బ కొట్టాలన్న దురాలోచనలో భాగమే మొన్నటి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకేసు, నేడు ఇన్నర్ రింగ్‌రోడ్డ ప్రాజెక్టుపై చేస్తున్న దుష్ప్రచారం అన్నారు, ఇన్నర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టులో అవినీతి జరిగిందటూ ఏ14గా లోకేష్ పేరు చేర్చటం రాజకీయ కక్ష సాధింపులో భాగమే అన్నారు. రైతులు రాజధాని నిర్మాణానికి ఇచ్చిన భూములను ఎవరైనా అన్యాక్రాంతం చేస్తుంటే, వారు చూస్తూ ఊరుకుంటారా? ఈ నీతిమాలిన ప్రభుత్వానికి ఆ మాత్రం ఇంగిత జ్ఞానం కూడ లేదంటూ అనురాధ ఎద్దేవాచేశారు.


అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్క్‌ను బుధవారం ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

# నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**మంగళగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొదలు పెట్టిన నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి రోడ్డు మార్గంలో ఎయిమ్స్ ఆస్పత్రికి సమీపంలో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు 20హెక్టార్ల విస్తీర్ణంలో అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్క్‌ను బుధవారం ఉదయం రాష్ట్ర ఎనర్జి,ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు, సైన్స్ అండ్ టెక్నాలజీ, మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, శాసన సభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి ప్రారంభించారు.అనంతరం మీడియాతో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ వినూత్నంగాపట్టణాలకు దగ్గరలోఉన్న అటవీ ప్రాంతంలో ఆహ్లాదకర నిర్మాణాచే చేసి వాటికి నగరవనాలని పేరు పెట్టడం జరుగుతుందన్నారు.ఈ నగరవనాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు.

ఈ కోవలోనే ఈరోజు మంగళగిరి ఏకోపార్కును ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఏకో పార్కునందు రూపొందించిన ఎంట్రన్స్ ఆర్చ్, పిల్లలు ఆడుకునే స్థలం, వాకింగ్ ట్రాక్, విశ్రాంతిగది, సిట్టింగ్ బెంచీలు, ఓపెన్‌జీమ్, యోగా సెంటర్, పిల్లలకు అద్వం చర్ ప్లే జోన్,కొండపైకి నడిచి వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన దారిని మంత్రి పెద్దిరెడ్డి పరిశీలించి చాలా అందంగా రూపుదిద్దడం జరిగిందని సంతోషాన్ని వ్యక్త పరిచారు.ఏకో పార్కులో మొక్కలు నాటి వాటికి నీరు అందించారు.

## మిలాద్- ఉన్- నబీ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్



**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** మిలాద్- ఉన్- నబీ సందర్భంగా ముస్లిం సోదరులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలు తెలిపారు.రాజ్‌భవన్ నుంచి విడుదలైన ప్రకటనల్లో సర్వమానవ సౌభాతృత్వమే ఇస్లాం లక్ష్యమన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవితం మానవాళిరి ప్రేమ, మానవత్వం.ధర్మాలను బోధిస్తుందన్నారు. మనం మన తోటి ప్రజలకు విశ్వాసం, నమ్మకం, శ్రద్ధ, కరుణతో సేవ చేసినప్పుడు ప్రవక్త లక్ష్యం నేరవేరుతుందన్నారు.ఈద్ మిలాద్- ఉన్- నబీ శుభదినమన్నారు.దయ,కరుణలతో పాటు పవిత్ర ప్రవక్త బోధనలను గుర్తు చేస్తుందన్నారు.మహమ్మద్ జన్మదినం అందరిలో శాంతి,సద్భావనలను కలిగిస్తుందన్నారు.

## ఎఎన్‌యుకు ప్రపంచ వర్సిటీల ర్యాంకు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఏఎన్‌యు మరొక ప్రపంచ స్థాయి ర్యాంకును సాధించింది. లండన్‌లోని టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంస్థ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2024ని విడుదల చేసింది. ఇందులో ఏఎన్‌యు ప్రపంచవ్యాప్తంగా 1201-1500వ ర్యాంకును పొందిందన్నారు. తద్వారా వర్సిటీని భారతదేశంలోనే ఉత్తమయూనివర్సిటీగా పేర్కొంది. టైమ్స్ సంస్థ ర్యాంకులు ప్రకటించేందుకు ఇనిస్టిట్యూట్ టీచింగ్ విషయాల పరిశీలన, పరిశోధన, అనులేఖనాలు, అంతర్జాతీయ ఔట్‌లుక్, పరిశ్రమ ఆదాయం వంటి అంశాలను పరిశీలించి ఈ ర్యాంకులను ప్రకటిస్తారు. దేశంలోని 91 యూనివర్సిటీలలో 58వ ర్యాంకును, ప్రపంచ వ్యాప్తంగా 1904 వర్సిటీలలో టీచింగ్‌లో విభాగంలో వర్సిటీ 207వ ర్యాంకును పొందింది. ఈసందర్భంగా వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తంలో ఈ ర్యాంకు వర్సిటీ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ ర్యాంకు సాధనకు ఉద్యోగుల కృషి, పరిశ్రమలు, సమాజం, ప్రభుత్వం సహాయసహకారాలు మూలం అన్నారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణలు మాట్లాడుతూ వర్సిటీ దినదినాభివృద్ధికి కృషిచేస్తున్న ప్రతీ ఒక్కరిని అభినందించారు. ఈ సందర్భంగా ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డాక్టర బి.నాగకిషోర్‌ను వీసి రాజశేఖర్ అభినందించారు. వర్సిటీకి ప్రపంచ ర్యాంకు రావడం పట్ల వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు సంతోషం వ్యక్తం చేశారు.

## న్యాయవాదులపై పోస్టులు పెట్టిన 26 మందికి నోటీసులు

**విజయవాడ,సెప్టెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్ తరువాత ఆయన పిటిషన్‌లను విచారించిన జడ్జిలపై రాజకీయ పరంగా, ఉద్దేశపూర్వకంగానే దూషణపర్వం కొనసాగిందని ఎపి ప్రభుత్వం కోర్టుదృష్టికి తీసుకుని వెళ్లింది. హైకోర్టులో ఇవాళ క్రిమినల్ కంటెంప్ట్ పిటిషన్‌పై విచారణజరిగింది.పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో పలుఅంశాలను ప్రభుత్వఅటర్నీ జనరల్ శ్రీరామ్ హైకోర్టుకు వివరించారు.చంద్రబాబు అరెస్ట్ తరువాత హైకోర్టు.దిగువన కోర్టు జడ్జిలపై అనేక అనుచిత వ్యాఖ్యానాలు,అభ్యంతర పోస్టింగ్‌లు వచ్చాయి. టిడిపి నేతలు, చంద్రబాబు సానుభూతి పరులు న్యాయ వ్యవస్థపై దుర్మార్గపు వ్యాఖ్యలు చేసారు.న్యాయమూర్తులపై నిందలు,ఆరోపణలు, విమర్శలు చేసింది.ఈ వ్యహారంలో టిడిపి నేత బుద్ధా వెంకన్న,గోరంట్లబుచ్చయ్యచౌదరి. ఎస్.రామకృష్ణ, కల్యాణి సహా 26 మందికి నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఏపీ డీజీపిని ఆదేశించింది.వీరికి చెందిన గూగుల్, ఎక్స్, ఫెస్‌బుక్‌కు కుడా నోటీసులు ఇవ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబును సిఐడి అరెస్ట్ చేసింది. ఎసిబికోర్టులో హాజరుపరిచింది. కోర్టులో 10గంటలవాదనల తరువాత చంద్రబాబుకు రిమాండ్ విధించింది.ఆపై హైకోర్టులో క్వాష్‌పిటిషన్ దాఖలు చేసారు. దానిని హైకోర్టు కొట్టేసింది.ఈ తీర్పులను ఇచ్చిన జడ్జీలను సామాజిక మాధ్యమాల వేదికగా రాయడాని, చూడటానికి వీలులేనిరీతిలో ట్రోల్ చేసారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై పాట విడుదల

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ రూపొందించిన పాటను బుధవారం రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విడుదల చేశారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణరావు ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న ఈపాటను ఇక్కడిఎన్టీఆర్ భవన్‌లో రిలీజ్ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వాస్తవాలు వివరించేలా ఉందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, టిడిపి జనర్ధాన్, పంచుమర్తి అనురాధ, షరీఫ్, నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోహన్, బోండా ఉమామహేశ్వరరావు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, అనగాని సత్యప్రసాద్, ఏలూరి సాంబశివరావు,ఉండి రామరాజు, ఉండల్లి శ్రీదేవి, బీద రవీంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

లేఖ నెం. 107/2023-టి.ఎ, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది: 25.09.2023

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్నిర్మాణం/ఏర్పాటు మరియు డివిజన్ అటవీ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ భాగంగా స్వాధీనం చేసుకున్న హేమర్ (సీజెడ్) & పాస్ హేమర్‌లను (డివిజన్లవారిగా డిజైన్లు) తయారు చేయుటకు టెండర్లు కోరడమైనది. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 27.09.2023, ఉ.11.00గం.కు. వివరాలను https://tender.apeprocurement.gov.in లో పొందగలరు.

సం/-. జిల్లా అటవీశాఖ అధికారి, తూర్పుగోదావరి డివిజన్, రాజమహేంద్రవరం.

DIPR.No. 11073/CL/Advt/1/1/2022-23 తేది: 27.09.2023




## మిలాద్- ఉన్- నబీ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, సెప్టెంబరు27 ప్రభాతవార్త ప్రతినిధి :** మహ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమస్త జనం సంక్షేమాన్ని మహ్మద్ ప్రవక్త ఆకాంక్షించారని జగన్ అన్నారు.మిలాద్ -ఉన్- నబీ ప్రాధాన్యతను ప్రస్తావించారు.కరుణ, సామరస్యత, సోదరభావం పెంపొందించుకోవాలన్న మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళిని ధర్మమార్గంలో నడిపేందుకు స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. ఇస్లాం సంప్రదాయాలు ఆదర్శ జీవన విధానాన్ని ప్రోత్సహిస్తాయని వ్యాఖ్యానించారు.

## గేరు మార్చినా ఉపయోగం లేదు

### అన్నిరంగాల్లో రాష్ట్రం సర్వనాశనం

### టిడిపి సీనియర్ నేత కళావెంకట్రావు

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా వైఎస్సార్సీ అరాచక, దౌర్జన్య,మోసపూరిత పాలన పట్ల ఉగ్రులై నిన్ను భరించలేం జగన్‌రెడ్డీ..అని అంటుంటే... సిఎం జగన్ మాత్రం 'ఆంధ్రాకు మళ్లీ జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో విధ్వంసం, విద్వేషంతో అన్ని రంగాలను నాశనం చేసి అన్నివర్గాల ప్రజలను సమస్యల వలయంలోకి నెట్టారన్నారు. నిన్నగాక మొన్న ఇండియా టుడే సీఓటర్ నిర్వహించిన సర్వేలో వైఎస్సార్సీకి 3 స్థానాలకు మించి రావన్న విషయం బట్టబయలైందని అన్నారు. ఇపుడు 175 స్థానాల్లో గెలుపంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ప్రజలను మభ్యపెట్టటానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అరాచకాలను, అప్రజాస్వామిక నిర్ణయాలను నిరసిస్తూ వైఎస్సార్సీ శ్రేణులు టిడిపిలోకి చేరుతు న్నారని అన్నారు. సర్పంచ్‌లు టిడిపిలోచేరుతుంటే వారిని కిడ్నాప్ చేయటానికి యత్నించారన్నారు.. రాష్ట్రానికి జగన్‌రెడ్డి పాలన ఒక యమగండంగా మారిందన్నారు. ఎందుకు జగన్ ఆంధ్రాకు కావాలో ఆయన చెప్పాలన్నారు. 2.13 లక్షల ఉద్యోగాలను ఇవ్వకుండా యువతను మోసం చేసినందుకా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా? అని ప్రశ్నించారు.

# కెఎల్ శాటిలైట్ ప్రయోగం సక్సెస్


కెఎల్ శాట్ ఉపగ్రహ ప్రయోగాన్ని ప్రారంభిస్తున్న కెఎల్‌యు చైర్మన్ కోనేరు సత్యనారాయణ

## రాకెట్ ప్రయోగం దిశగా అడుగులు

## కెఎల్‌యు చైర్మన్ కోనేరు సత్యనారాయణ

**మంగళగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** అనుకున్నట్లుగానే కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అధ్యాపకులు,విద్యార్థులతో కలసి రూపొందించిన కెఎల్ శాట్-1 విజయవంతమైంది. దీంతో వర్సిటీ ప్రాంగణంలో సంబరాలు అంబరాన్నంటాయి.విశ్వవిద్యాలయ చైర్మన్ కోనేరు సత్యనారాయణ సతీసమేతంగా హాజరై స్వహస్తాలతో శాటిలైట్‌ను నింగిలోకి వదిలారు.సర్వత్రా ఉత్కంఠ నడుమ కొనసాగిన ఈ ప్రక్రియ ఎట్టకేలకు విజయవంతం కావడంతో అందరూ ఊపిరి పీలు ్చకున్నారు.ప్రత్యేకంగా చెన్నైలో తయారు చేయించిన బెలున్‌లో గ్యాస్‌ను నింపడంతో ఆ బెలూన్ కాస్తా తెలికై భూ గురుత్వాకర్షణను దాటుకొని నింగిలోకి దూసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్న సమయంలో సరిగ్గా కిలోన్నర బరువున్న చిన్నతరహా ఉపగ్రహాన్ని ఆ బెలూన్‌కి అనుసంధానం చేసి నింగిలోకి పంపారు.

**అంతా అనుకున్నట్లుగానే...**

పరిశోధకులు ముందుగా చెప్పినట్లుగానే సుమారు గాలిలో గంటన్నపాటు ప్రయాణించిన కెఎల్ శాట్-1 భూమి గురుత్వాకర్షణను దాటుకొని సుమారు 35 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది.అక్కడ కొంతసేపు ఉన్న తర్వాత మండే సూర్యతాపానికి గ్యాస్‌తో నిండిఉన్న బెలూన్ ఒక్కసారిగా పగలిపోయింది.దాంతో వెంటనే భూ గురుత్వాకర్షణకు లోనై ఉపగ్రహం తిరిగి సమాంతరంగా భూమిని వేగంగా చేరుకునే ప్రయత్నం చేస్తున్న సందర్భంలో అప్పటికే అనుసంధానింపబడి ఉన్న పారాచూట్ యాక్టివేట్ అయి ఉపగ్రహ వేగాన్ని నియంత్రిస్తుంది. నిదానంగా భూమిని చేరుకుంటున్న ఉపగ్రహం కెఎల్ యూనివర్సిటీకి 80 కిలోమీటర్ల వృతంలో ఏదో ఒక ప్రాంతంలో పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేశారు.ఈరోజు ఉదయం 10.30గంటలకు శాటిలైన్ పంపిన సిగ్నల్స్ ప్రకారం సత్తెనపల్లి సమీపంలో ట్రాక్ అవుతున్నట్లు రూపకర్త డాక్టర్ కె.శరత్‌కుమార్ వెల్లడించారు.


ఈ సందర్భంగా వర్సిటీ చైర్మన్ కోనేరు సత్యనారాయణ మాట్లా డుతూ తమ విద్యార్థులు రూపొందించిన శాటిలైట్‌ను తాను లాంచ్ చేయడం చారిత్రాత్మకఘట్టమన్నారు. గన్నవరం, చైన్నె ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ అనుమ తితో ఈ ప్రయోగం చేసినట్లు పేర్కొన్నారు.తాము వాతావరణ పరిస్థితులపైన అధ్యాయనం చేయడానికి గత పది సంవత్సరాల క్రితమే సూపర్ కంప్యూటర్‌ను రూ.కోటి ఖర్చు చేసి కొనుగోలు చేశామన్నారు.ఇటీవల మరో రూ.4కోట్లు ఖర్చుచేసి ఆ సూపర్ కంప్యూటర్‌ను అప్‌డేట్ చేయించామన్నారు.వాతావరణ మార్పులపైన తమ వర్సిటీలోని పరిశోధన అధ్యాపక బృందం గత పది సంవత్సరాలుగా పరిశోధనలు చేస్తున్నారన్నారు.

అయితే ఈ శాటిలైట్ వలన తమ పరిశోధనలు మరింత ముందుకు వెళతాయన్నారు.రాష్ట్ర ప్రజలకు తమ పరిశోధకుల అధ్యాయనాల నివేదికలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

రానున్నకాలంలో తాము రాకెట్ లాంచింగ్‌చేసే విధంగా అడుగులు వేస్తామన్నారు. ఆ దిశగా ప్రయత్నాలను తమ పరిశోధనా అధ్యాపకులు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో దేశీయ శాటిలైట్లు అందిస్తున్న సమాచారం ప్రకారం ఒక గంట వరకు వాతావరణ పరిస్థితులపై నివేదికలు అందుతూ ఉంటాయని అయితే తాము రూపొందించిన శాటిలైట్ మాత్రం ప్రతి సెకనుకు వాతావరణ నివేదికను అందిస్తుందన్నారు.

తమ శాటిలైట్ అందించే వాతారణ సమాచారం రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో కెఎల్ వర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత, వైస్ చైర్మన్ కోనేరు రాజాహారీన్,వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారధివర్మ,ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్ వెంకట్‌రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు,విభాగాధిపతులు పాల్గొని శాటిలైట్ రూపొందించిన విద్యార్థులను, డాక్టర్ కె.శరత్‌కుమార్‌ను శ్రీకావ్య,ఇసీఇ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్ లను అభినందించారు.

# సిఎం తన ఆస్తులను ధైర్యంగా ప్రకటించే దమ్ముఉందా?



## కన్పించని ఇన్నర్ రింగ్‌రోడ్‌కు, లోకేష్‌కు సంబంధం ఏంటి?

## 1.50లక్షల ఎకరాల చుక్కల భూములను కాజేసిన జగన్‌సర్కార్

## రానున్న ఎన్నికల్లో రైతులే చుక్కలు చూపిస్తారు

## మీడియా సమావేశంలో పల్నాడు టిడిపి అధ్యక్షుడు జివి

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నీతిపరులంటే జగన్‌రెడ్డికి ఏహ్యాభావమని, అందుకే చంద్రబాబు, లోకేష్‌లను తప్పుడు కేసులతో అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జివి ఆంజనేయులు అన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డువ్యవహారానికి లోకేష్‌కే ఏం సంబంధం అని ప్రశ్నించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా చేసిన లోకేష్‌కు రాజధానిలో వేయని ఇన్నర్‌రింగ్ రోడ్డుకు లింకు పెట్టం జగన్‌రెడ్డి భయానికి నిదర్శనమని అన్నారు. యువగళం పాదయాత్రతో జగన్‌రెడ్డి ప్యాంట్లు తడుపుకుంటున్నారని అన్నారు. లోకేష్‌పై తప్పుడు కేసులు పెట్టి ఆయన్నికూడ జైలుకు పంపే ప్రయత్నాలు చేస్తున్నారని జీవి దుయ్యబట్టారు. బుధవారం ఇక్కడ పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూసేకరణ జరగకుండా ఎక్కడా రోడ్డే వేయకుండా లోకేష్ ప్రమేయం ఉందని సిఐడి చెప్పటంముమ్మాటికీ జగన్‌రెడ్డి దుర్మార్గాల్లో భాగమే అన్నారు.

ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పటం నిజంగా బుద్ధిలేనితనమే అన్నారు. అమలుకు నోచుకోని ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ సిఐడి ఎఫ్ఐఆర్‌లో యువనేత పేరును చేర్చారంటే జగన్‌రెడ్డి ఎంతగా లోకేష్‌కు భయపడుతున్నారో తెలుస్తోందన్నారు. చంద్రబాబు ఆయన కుటుంబం పదేళ్ల నుంచి తమ ఆస్తుల వివరాలను ప్రకటిస్తుంటే. జగన్‌రెడ్డి ఒక్కసారికూడా ఎందుకు ప్రకటించలేదని జివి ప్రశ్నించారు. అలా ప్రకటించే దమ్ము జగన్‌కు ఉందా? అని ప్రశ్నించారు. రాజకీయాలు అడ్డుపెట్టుకుని ఎక్కడా ఏనాడూ చంద్రబాబు తప్పుచేసిందే లేదన్నారు. నీతినిజాయితీలకు మారుపేరుగా ఉన్నచంద్రబాబును ప్రజలు ఆదరిస్తున్నారనే అక్కసుతోనే అన్యాయంగా తప్పుడు కేసులతో మా నాయకుడిని జైలుకు పంపారన్నారు. జగన్‌రెడ్డి బతుకే బినామీ బతుకని, తన ఆస్తుల్ని కూడ తనవి కావనే చెప్పుకునే దుస్థితిలో ఆయన ఉన్నారని అన్నారు. 1.50 లక్షల ఎకరాల చుక్కల భూములు కాజేసిన జగన్‌రెడ్డి అతని ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులు చుక్కలు చూపించటం ఖాయమని అన్నారు.

వార్త

ఏమీ తెలియని అమాయకులకు
మౌనమే సగం బలం.

- సాధి

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడంలేదు. దేశంలో రాను రాను కల్తీ పెరుగుతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, చివరకు ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ అన్నింటికి మించి పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, ఇదీఅది అనితేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది.మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు.కానీ ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడంలేదు. బహిరంగ వ్యాపారమే. పాలల్లోనే కాదు పాల ద్వారా తయారయ్యే నెయ్యి, ఇతర తీపిపదార్థాలు,బట్టర్ లాంటివి కూడా కల్తీమయం అయిపోతున్నాయి. మొన్న హైదరాబాద్‌లో కేజీల కొద్దీ కల్తీనెయ్యి పట్టుబడింది. కొందరిని అరెస్టు చేశారు. వారు ఎంతోకాలంగా పాల ఉత్పత్తులను కల్తీ చేస్తూ అమ్ముకుంటున్న విషయం దర్యాప్తులో బయటపడింది. ఇక ఉత్తర భారతదేశంలో అనేక ప్రాంతాల్లో పాలల్లో కల్తీ ప్రమాదకరస్థాయికి చేరుకుందని చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీవేనన్న వాస్తవాన్ని సాక్షాత్తు జాతీయ ఆహార భద్రత ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది.ఈ దురాఘాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాదియేడాదికి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడంలేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం చూసినా దేశవ్యాప్తంగా ముప్ఫైశాతంపైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. వర్షాకాలంలో కొంత ఉత్పత్తి పెరిగినా ఎండాకాలం వచ్చేసరికి గణనీయంగా పడిపోతున్నది. ఉత్పత్తికి, వినియోగానికి ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు పెద్దఎత్తున కల్తీకి పాల్పడుతున్నారు. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే పాలల్లో భారీ ఎత్తున కల్తీ బయటపడింది.ఇక గ్రామాల నుంచి నగరాలకు వచ్చే పాలఅమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాల ఉత్పత్తులను పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. గతంలో కూడాభారీ ఎత్తున చిన్న సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను,గేదెలను సరఫరా చేశారు.అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో గిట్టుబాటుకాక ఎనభైశాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. గ్రామాల్లో పాలఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ఫలితంగా గ్రామాల నుంచికాకుండా పట్టణాల నుంచి నగరాల నుంచి గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి.మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేద ప్రజలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒకమార్గం. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా మారిపోయాయి. చిన్న, సన్నకారు రైతుల్లో అధికశాతం పాల ఉత్పత్తికి మంగళం పాడారనే చెప్పొచ్చు. మధ్యతరగతి, పెద్దరైతులు కూడా పాడిపరిశ్రమ పట్ల పెద్దగా శ్రద్ధచూపడం లేదు.గతంలో ఎన్నో భూములు విస్తారంగా ఖాళీగా ఉండేవి. అటు ప్రభుత్వ భూములు, ఇటు పెద్దల బీడుభూములు ఎన్నోపశువులు మేపుకోవడానికి ఉపయోగించుకునేవారు. భూముల డిమాండ్ పెరగడంతో ఎక్కడికక్కడ భూముల చుట్టూ పటిష్టమైన కంచెలు ఎవరికివారు వేసుకున్నారు. దీంతో పశువులు మేయడానికి భూములు లేకుండాపోయాయి. భూములు లేనివారు పశువులను పెంచుకునే అవకాశాలు తగ్గిపోయాయి. పెద్ద రైతులేమో ఆవైపు దృష్టిపెట్టడం లేదు. కూలీల సమస్య తీవ్రరూపం దాల్చడంతో అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతోగ్రామాల్లో పాడిపరిశ్రమ పతనం అంచునకు చేరిందని చెప్పొచ్చు. ఇక ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్న పెద్ద పెద్ద డయిరీల్లో అధికశాతం నష్టాల ఊబిలో కూరుకుపోయి కొన్నిమూతపడినా, మరికొన్ని అదే బాటలో పయనిస్తున్నాయి. ప్రభుత్వాల నుండి ప్రోత్సాహకాలు అంతంతమాత్రంగానే ఉండడంతో అసలు పాడిపరిశ్రమ మనుగడ సాగించగలదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి పాడిపరిశ్రమను ప్రోత్సహించకపోతే రాబోయే రోజుల్లో స్వచ్ఛమైన పాలు దొరకడం ప్రశ్నార్థకమే.

దేనిని విశ్వసించాలి, దేనిని కోరాలి, దేనిని విధిగా నిర్వహించాలన్న మూడు విషయాలను ముక్తి సాధకుడు ముఖ్యంగా తెలుసుకోవాలి.



థామస్ ఆక్వినాస్

మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌గా ఉపయోగించాలి.



హెచ్.డబ్ల్యు. బీచర్

## ప్రజావాక్కు



### ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలికాలంలో పశుసంపద గణనీయంగా పెరుగుతోంది.ప్రస్తుతం 30లక్షలకుపైగా కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వ్యవసాయం చేయడంవల్ల వచ్చే ఆదాయం పెట్టిన పెట్టుబడి ఖర్చులకే సరిపోతుండడం వల్ల ఇతర ఆదాయ మార్గాలను కర్శకులు ఎంచుకుంటున్నారు. అయితే పశుసంపద పెరుగుతున్న దానికి అనుగుణంగా మానవ వనరులు పెరగడం లేదు. వైద్యసిబ్బంది కొరత వల్ల రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో పశువైద్య శాలలు మూతపడే దశకు చేరుకున్నాయి. ప్రభుత్వం పశుసంపద అభివృద్ధికి పలు పథకాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలువంటి వాటిని అందచేస్తోంది. గొర్రెలపంపిణీ తర్వాత వాటి సంఖ్య పెరుగుతూ వస్తోంది. కానీ వీటి పెరుగుదలకు అనుగుణంగా పశువైద్యసిబ్బంది పోస్టులను భర్తీ చేయడం లేదు. ప్రస్తుతం పశువైద్య శాఖలో 255కిపైగా సిబ్బంది నియామకాలను చేపట్టాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికిఅందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజ్‌ల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్లు కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలో ఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమమధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలిసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. బెట్టింగ్ మత్తులో పడుతున్న యువత తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటున్నారు.

-ఆర్. ప్రకాశరావు, విశాఖపట్నం

### రైతు మెచ్చే పాలన కావాలి

రైతు అనేవాడు ఈ దేశానికి వెన్నెముక లాంటి వారు. రైతులేనిదే ఏ రాజ్యం,దేశం మనుగడ సాగించలేదు. రైతు మంచి పాడిపంటలతో పదికాలాలపాటు సుభిక్షంగా ఉంటేనే ఏదేశమైన, రాష్ట్రమైన, సుఖ,సంతోషాలతో వర్ధిల్లుతుంది. అలాకాకుండా రైతుల జీవితాలు ఒకవేళకష్టాల, నష్టాల ఊబిలో కూరుకుపోయి వారు తీవ్రదారిద్ర్యాన్ని అనుభవిస్తే మాత్రం అదిఏదేశానికైనా,ఏరాష్ట్రానికైనాఎనలేని అరిష్టమే.

- బి.మధు, నంద్యాలజిల్లా

### క్రీడాకారుల పట్ల వివక్ష తగదు

చైనాలో సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8వరకు జరగనున్న 19వ ఆసియా క్రీడలలో పాల్గొననున్న అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులకు అతిథ్య చైనా ప్రభుత్వం అక్రిడిటేషన్లు, వీసాలు నిరాకరించినట్లు వార్తలు వస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను తమ భూభాగంలోనివిగా చెప్పుకుంటున్న చైనా ఉద్దేశ్యపూర్వకంగానే అరుణాచల్‌ప్రదేశ్ క్రీడాకారులుఆసియా క్రీడలలో పాల్గొనకుండా అడ్డుపడినట్లు తెలుస్తుంది.ఇది అంతర్జాతీయ క్రీడా నియమాలకు విరుద్ధం. ఇరుదేశాల మధ్య భూభాగ సమస్యలను దౌత్యస్థాయిలో పరిష్కరించుకోవాలి.అంతేకానీ సమస్యను క్రీడలతో ముడిపెట్టడం సమంజసం కాదు. చైనా వైఖరిని క్రీడాభిమానులు ఖండిస్తున్నారు. ఆసియా ఒలింపిక్ మండలి చొరవ తీసుకొని భారత్‌కు చెందిన అరుణాచల్‌ప్రదేశ్‌క్రీడాకారులను ఆసియాక్రీడలలో పాల్గొనేలా చూడాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విద్యాలక్ష్మి పథకం అవసరం

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ డిపార్ట్‌మెంట్, సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ బాలికలకు ఉచితమైన కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు, హాస్టల్ వసతి, పుస్తకాలు, దుస్తులు ఉచితంగా అందించి కేజీ టు పిజి విద్యా ఆధ్వర్యంలో నూతన సంక్షేమ పథకాన్ని విద్యా సంస్కరణలో భాగంగా ప్రవేశపెట్టాలి. దీంతో బాలికల విద్యకు ప్రోత్సాహం లభిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటంలేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యధావిధిగా నాణ్యత పాటించడం లేదు. ప్రభుత్వ నియమం ప్రకారంహోటల్ యజమానులు వారు అందించే ఉత్పత్తులు సేవ,మెనూ,ధర ట్యాగ్‌ను పోస్ట్‌చేయాలి. అయినప్పటికీఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు. వారు అందించే ఆహార నాణ్యతలో కూడా ఎటువంటి మెరుగుదల లేదు. చాలా మంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు. కల్తీ ఆహారం తిని ప్రయాణికులు జబ్బుల పాలవుతున్నారు. ప్రభుత్వం ప్రమాణాలు పాటించని హోటళ్లపై కొరడా ఝుళిపించాలి.

-పి.శివసాయి, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలి

*విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బతీస్తాయో 80,90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థికవ్యవస్థల పతనం చూస్తే తెలిసిపోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి దేశీయ పొదుపు కీలకం అని సౌత్ కమిషన్ ఏనాడో స్పష్టంగా చెప్పింది. అయినా మన పాలకుల తీరు మారట్లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యను ఆరోగ్యాన్ని కల్పించడం, పోషకాహార కల్పన, యువతకి నైపుణ్యాల మెరుగుదల కల్పన వంటివి ప్రభుత్వ తక్షణ ప్రాధమ్యాలు. దేశ పాలకులు వాటిపై దృష్టిపెడితేనే దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి.*

**పి.సతీష్**

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 18వ జి-20 సమావేశాలను కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఇందుకోసం రూ.900 కోట్లు బడ్జెట్‌గా అనుకున్నప్పటికీ దాదాపు రూ. నాలుగువేల కోట్లకు పైగా ఖర్చు చేసింది. ముగింపు ప్రసంగంలో భాగస్వామ్య దేశాలకు కృతజ్ఞతలు చెప్పిన ప్రధాని మోడీ ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించిన విజన్‌పై చేస్తోన్న కృషికి జి-20 వేదికగా మారడం తనకు సంతోషాన్నిచ్చిందన్నారు. జి-20 సమావేశాలకు విచ్చేసిన అతిథులకు బంగారు పళ్లెంలో వడ్డించారని పత్రికలలో వార్తలు వచ్చాయి. మరోవైపు మనదేశ ప్రజలు నిరుద్యోగం, చాలీచాలని వేతనాలు, కుటుంబ బడ్జెట్‌ను ధ్వంసం చేస్తున్న ఆకాశాన్నంటే ధరల లాంటి సమస్యలతో సతమతమవుతున్నారనేది చేదు వాస్తవం. కుటుంబాల పొదుపు సగానికిసగం పడిపోయిందని ప్రజల కొనుగోలు శక్తి నానాటికీ తీసికట్టుగా మారిందనే విషయాన్ని తాజాగా ఆర్థిక గణాంకాలు చెప్తున్నాయి. మనదేశం బ్రిటన్‌ను దాటి ఐదోవ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెగ సంబరపడిపోతున్నారు. అయితే బ్రిటన్ ప్రజల తలసరి ఆదాయం 49,400 డాలర్లు కాగా, మనదేశ ప్రజల తలసరి ఆదాయం సుమారు 2,500 డాలర్లు. అంటే తలసరి ఆదాయం విషయంలో మనకు, బ్రిటన్‌కు దాదాపు 20 రెట్లుతేడా! మనదేశ ఆర్థిక వ్యవస్థ బ్రిటన్‌ను మించిపోతే మనదేశ ప్రజలకు ఏం ఒరిగింది?ప్రపంచ దేశాల్లో తలసరి ఆదాయం విషయంలో మనదేశస్థానం 138. జి-20దేశాల్లో ఇండియా స్థానం18. ఆకలి సూచికలు, మానవాభివృద్ధి సూచికలు, స్వేచ్ఛ, ప్రజల జీవన ప్రమాణాలు ఇలా ఎందులో చూసినా జి-20 దేశాల్లో మన స్థానం తీసికట్టుగానే ఉంది. 1980లో ఇండియా, చైనా ఆర్థిక వ్యవస్థలు సమాన స్థాయిలో ఉంటే నేడు చైనా ఆర్థికవ్యవస్థ మన కంటే ఐదురెట్లు ఎక్కువ. చైనా ప్రస్తుతం ప్రపంచంలో 2వస్థానంలో ఉంది. ఎన్ని ప్రతికూలతలు ఎదుర్కొన్నా చైనా ఇప్పటికీ ప్రపంచానికే గ్రోత్ ఇంజిన్‌గా ఉంది. దీనికి ప్రధాన కారణం చైనా ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్ర గణనీయం.ఫార్చ్యూన్ 500 కంపెనీలలో చైనాప్రభుత్వరంగ సంస్థలు గణనీయమైన సంఖ్యలో ఉంటే, మనదేశానికి చెందిన ఎల్‌ఐసి, ఎస్‌బిఐ వంటి అతి కొద్ది ఆర్థికసంస్థలే స్థానం సంపాదించాయి. అమెరికా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో వారి దేశ జిడిపిలలో నాలుగుశాతంపైగా నిధులు ఖర్చుపెడుతుంటే మనదేశం కేవలం 0.65శాతం నిధులు ఖర్చుపెడుతోంది. పేటెంట్స్ కోసం దరఖాస్తులు చేసే విషయంలో ప్రపంచంలో చైనా మొదటిస్థానంలో ఉంటే అమెరికా, జపాన్‌లు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ విషయంలో మన పరిస్థితి వర్ణనాతీతం. ప్రపంచ ఆకలిసూచిలో మనదేశ స్థానం నానాటికీ దిగజారిపోతుంది. 121 దేశాల జాబితాతో వెలువడిన ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 107వ స్థానంలో ఉంది.ఒకపక్కన మల్టీ డైమన్షనల్ పావర్టీ సూచికలు తగ్గాయని దాదాపు 13.5 కోట్ల మంది గత ఐదేళ్ల కాలంలో దారిద్ర్యరేఖపైకి ఎగబాకారని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. మరోకపక్క దాదాపు 80కోట్ల మందికి గరీబ్ కళ్యాణ్ యోజన పేరుతో ఐదు కిలోల బియ్యం లేదా గోధుమలు, సంక్షేమ పథకాల రూపంలో ఇస్తున్నామని,దీంతో పేద ప్రజలకు పెద్ద లబ్ధి చేకూరుతోందని పత్రికలలో, టీవీ ప్రకటనలలో ప్రచార హోరు గుప్పిస్తున్నారు. 80కోట్లమంది ప్రభుత్వం ఇస్తున్న ఐదు కేజీల తిండిగింజల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉంటే వారు ఎలా పేదరికం నుంచి బయటపడినట్లు? ప్రభుత్వలెక్కల ప్రకారం చూసినా దేశంలో 21 శాతంపైబడి కోట్ల పేదలు ఉండడం గమనార్హం. 2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ప్రకారం సగానికిపైగా మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. వారికి సరైన పోషకాహారం లేకపోవడంవల్లే ఇలా జరుగుతోంది.ప్రజాపంపిణీ వ్యవస్థలో పది కోట్ల మంది ప్రజలకు భాగస్వామ్యం లేదు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 14



శాతం మందికి సంవత్సర కాలంలో సగటు పని దినాల్లో పనిచేసే అవకాశం లేకుండాపోయింది. ప్రఖ్యాత లేగాటమ్ ప్రొస్పెర్టీ సూచికల ఆధారంగా 167 దేశాల్లో మనదేశం 103వ స్థానంలో ఉంది. ఆరోగ్య కల్పన విషయంలో 112వ స్థానంలో, విద్యలో 106వ స్థానంలో, వ్యక్తిగత స్వేచ్ఛ విషయంలో 112వస్థానంలో ఉంది. 2014లో మనదేశం రూ.58.6 లక్షల కోట్ల అప్పును కలిగి ఉంటే 2023 నాటికి అది రూ. 155.6లక్షల కోట్లు దాటింది. 2014 నాటికి సగటు ప్రతీ భారతీయునిపై రూ. 43,124 అప్పు ఉంటే అది రూ. 1,09,373 అయింది. అప్పుల్లో మునిగిపోతోన్న ఆర్థిక వ్యవస్థ తారాజువ్వలా ముందుకు ఎలాపోతున్నట్లు? నిరుద్యోగ సమస్య నేడు చాలా జటిలంగా మారింది.యువకుల్లో నిరుద్యోగిత తారాస్థాయికి చేరింది. వియత్నాం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లేబర్ పార్టిసిపేషన్ 70 శాతం నుండి 80 శాతం ఉంటే, మనదేశంలో అది గరిష్టంగా 54 శాతం మాత్రమే. ప్రభుత్వరంగ సంస్థల డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అధికారిక గణాంకాల ప్రకారం2014 నుండి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో రెండు లక్షల డెబ్బై వేల పర్మినెంట్ ఉద్యోగులు తగ్గిపోయారు. ఈ సంస్థలు గత తొమ్మిదేళ్లలో రూ.2.49 లక్షల కోట్లరూపాయల లాభం ఆర్జించాయి. అదే కాలంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు లక్షల్లో పెరిగారు. సంస్థలు లాభసాటిగా ఉన్నా నియామకాలు జరగడం లేదన్నది సుస్పష్టం. భారతదేశంలో ఆదాయాల వ్యత్యాసం మును ఎన్నడూ చూడని దారుణ స్థితిలో ఉంది. దేశవ్యాప్తంగా ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుండడం, నిరుద్యోగం పెరుగుతుండడంపై ప్రతిపక్షాలతోపాటు పలువురు ఆర్థిక నిపుణులు కేంద్ర ప్రభుత్వాన్ని కొంతకాలంగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి చర్యలు తీసుకోవాలని చేసిన సూచనలను, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లు పెంచడమే మార్గం కాదని, ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలని సూచనలు ఇస్తూనే ఉన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి తిరోగమనంలో ఉన్నప్పటికీ కార్పొరేట్ వర్గాలకు చెందిన పైస్థాయి బిలియనీర్ల సంఖ్య ప్రతి యేడాది గణనీయంగా పెరుగుతోంది. వీరి సంపదలోని ఈ అనూహ్య పెరుగుదల ఏ విధమైన ఉత్పత్తి క్రమం నుంచి వచ్చిందికాదు. దేశ సహజ వనరులను, దేశ సంపదను ప్రభుత్వమే కార్పొరేట్‌శక్తులకు తాయిలాలుగా ఇస్తోంది. దేశంలో బడా కార్పొరేట్ సంస్థ చేతుల్లో దేశంలోని పోర్టుల్లో 25 శాతం, సిమెంట్ ఉత్పత్తుల్లో 45 శాతం,స్టీల్ పరిశ్రమలో 33శాతం, టెలికాంలో 60శాతం, బొగ్గు ఎగుమతుల్లో 45 శాతం కేంద్రీకృతమై ఉన్నాయి. దేశం సంపద ప్రైవేట్ గుత్త సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కారాదని, ప్రభుత్వం అలాకాకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు.మరి సంపద కేంద్రీకృతం అవుతుండడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా?కేంద్ర ప్రభుత్వానికి 2014 నుండి ఇప్పటిదాకా పెట్రోల్, డీజిల్ అమ్మకంపై వచ్చిన ఆదాయం రూ.26లక్షల కోట్ల రూపాయల పైమాటే. మనదేశంలో సగటున 26 కోట్ల కుటుంబాలున్నాయని అంచనా. అంటే కేవలం పెట్రోల్, డీజిల్ ధరల రూపేణా ప్రతికుటుంబంపై పడిన అదనపు భారం లక్ష రూపాయలు పైమాటే. కేంద్ర ప్రభుత్వానికి విపరీతంగా వస్తున్నపరోక్ష పన్నుఆదాయంతో ధరలనియంత్రణచేపట్టలేదా? ఒకపక్క ద్రవ్యలోటు పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తున్నారు.మరొకపక్క బడాబాబులు బ్యాంకులకు బకాయిపడ్డ లక్షల కోట్లు పారుబకాయిలను మాఫీ చేస్తున్నారు. గత 9ఏళ్లలో బ్యాంకులకు బకాయిలు పడిన పెద్దల 14.56 లక్షల కోట్లు పారుబకాయిలను మాఫీచేసికేవలం 15శాతం మాత్రమే వసూలు చేయగలిగారు.మూడేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకులను 12కి కుదించారు. 2021-22లో ఎఫ్‌డిఐ రూపేణా రూ.4.37 లక్షలకోట్లు మనదేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే 2022-23 సంవత్సరంలో మనదేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి రూ. 3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. అస్థిరమైన విదేశీ పెట్టుబడుల కోసం అర్రులు చాస్తున్నారు. విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బతీస్తాయో 80,90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థికవ్యవస్థల పతనం చూస్తే తెలిసిపోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి దేశీయ పొదుపు కీలకం అని సౌత్ కమిషన్ ఏనాడో స్పష్టంగా చెప్పింది.అయినా మన పాలకుల తీరు మారట్లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యను ఆరోగ్యాన్ని కల్పించడం, పోషకాహార కల్పన, యువతకి నైపుణ్యాల మెరుగుదలకల్పన వంటివి ప్రభుత్వ తక్షణ ప్రాధమ్యాలు. దేశ పాలకులు వాటిపై దృష్టి పెడితేనే దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వడంద్వారా ఉపాధి కల్పన పెరుగుతుంది. వ్యవస్థను గాడిలో పెట్టె నిర్ణయాలు తీసుకోకపోతే ప్రజల జీవితాలు ఇంకా దుర్భరంగా మారే ప్రమాదం ఉంది. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలకు రక్షణ కరవే!

**బుగ్గన మధుసూదనరెడ్డి**

మన కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిర్భయ, దిశ చట్టాలు తీసుకువచ్చినా మహిళలపై అత్యాచారాల పరంపర మాత్రం దేశంలో నిత్యకృత్యంగా మారడం అత్యంత దురదృష్టకరం. ప్రతిరోజు ఏ పేపర్, ఏన్యూస్ ఛానల్ చూసినా దేశంలోని ఏదోఒక రాష్ట్రంలో మహిళలపై చిన్నారులపై అఘాయిత్యాలు జరిగిన దుర్వార్తలే మన కంట కనపడుతూ ఉంటాయి. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి పలు ఉత్తరాది రాష్ట్రాలలో అయితే మహిళలపై అత్యాచారాలు శృతిమించిపోతున్నాయి. అక్కడి రాష్ట్రాలలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం పోలీసు డిపార్ట్‌మెంట్ వారికి సైతం కూడా శక్తికి మించిన భారంగా పరిణమించి లా అండ్ ఆర్డర్ అనేది కూడా ఒక్కొక్కసారి అక్కడ అదుపు తప్పుతుండటం అత్యంత ఆందోళనకరమైన పరిణామం. మనదేశంలో మహిళలు అన్ని రంగాలలో తమదైన శైలిలో దూసుకుపోతున్నప్పటికీ వారి మాన ప్రాణాలకు మాత్రం మనదేశంలో రక్షణ కరవు అవుతుండడం గగన కుసుమంగా పరిణమిస్తుండడం మనదేశంలో ఏర్పడినఅత్యంత ప్రమాదకర పరిస్థితికి అద్దంపడుతున్నది. ఇందుకు ప్రధాన కారణాలను ఒక్కసారి మనం మననం చేసుకోవాల్సివస్తే నిందితులకు, రేపిస్ట్‌లకు సత్వరమే కఠిన శిక్షలు అమలు చేయకపోవడం, చట్టంలోని లొసుగులను వారికి అనుకూలంగా మలుచుకుంటుండడం కూడా ఇలా విచ్చలవిడిగా మహిళలపై అత్యాచారాలు, వేధింపులు, అఘాయిత్యాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడానికి సాక్షిభూతంగా నిలుస్తున్నాయి. మనదేశానికి స్వేచ్ఛ, స్వాతం



త్ర్యాలు లభించి దాదాపు 76 సంవత్సరాలు పూర్తి అయినా ఇంకా మహిళలు పట్టపగలు కూడా ఒంటరిగా బయటకు వెళ్లలేని దౌర్భాగ్యస్థితి మనదేశంలో రాజ్యమేలుతున్నది అనే మాట ఎవరు కాదనలేని పచ్చియదార్థం. అహింసావాది, మన జాతిపిత మహాత్మాగాంధీ సెలవిచ్చినట్లు అర్థరాత్రి నడిరోడ్డున మహిళలు ఎలాంటి భయం, భీతిలేకుండా స్వేచ్ఛగా సంచరించినప్పుడే మన భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు. కానీ మనదేశంలో అర్థరాత్రి మాట దేవుడెరుగు కనీసం ఏదైనా పని నిమిత్తం ముఖ్యంగా నగరాలలోని మహిళలు పట్టపగలు సైతం బయటకు వెళ్లలేని సందిగ్ధావస్థలో నేటి మహిళలు కొట్టుమిట్టాడుతున్నారు. అనే విషయం అక్షర సత్యం.ఏదిఏమైనా మన మహిళాలోకానికి అత్యంత పూర్తిస్థాయిలో రక్షణ కల్పించినప్పుడే ఏ పాలకులు అయినా, పోలీసు న్యాయవ్యవస్థ అయినా తమ కర్తవ్యాన్ని, బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించినట్లు లెక్క. కానీ మహిళల రక్షణ విషయంలో మనదేశంలో అలాంటి ఆరోగ్యకరమైన పరిస్థితి కనుచూపుమేరలో కూడా కానరావడం లేదు అనేది పచ్చి యదార్థం. ఏమైనా ఎప్పుడైతే మనదేశంలో మహిళలపై నిత్యం ఏదో ఒక ప్రదేశంలో జరుగుతున్న అఘాయిత్యాలు అత్యాచారాలు, వేధింపులు కొంతలో కొంతైన తగ్గుముఖంపడతాయో అప్పుడే మనదేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో దూసుకుపోయినట్లు లెక్క.కనీసం రాబోయే కాలంలోనైనా మనదేశంలోని మహిళలు ఎలాంటి ఇబ్బందులు వేధింపులు, హింసలకు గురికాకుండా తమ మానాన తాము స్వేచ్ఛగా జీవించే వాతావరణాన్ని కల్పించేలా మన పాలకులు, న్యాయ, పోలీసు వ్యవస్థ చాలా తీవ్రస్థాయిలో కృషిసల్పాలని మనమంతా మనసా, వాచా, కర్మణా హృదయపూర్వకంగా కోరుకుందాం. ●

# రిజర్వేషన్‌ల అమలులో జాప్యమెందుకు?



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారతదేశంలో మొదటిసారి బ్రిటిష్‌కాలంలో 1931లో కులగణన జరిగింది. జనాభాలో ఏ కులం ఎందరు ఉన్నారనేది అప్పుడే పక్కాగా తేలింది. ఆ లెక్క ప్రస్తుత పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లను కలుపుకుని ఉంటుంది. కానీ ఆ తరువాత ఏ ప్రభుత్వమూ కులాలవారీగా జనాభాను లెక్కపెట్టలేదు. దేశంలోనిమెజార్టీ వర్గాలైన ఒబిసిప్రజలు కులగణన చేయాలని దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నారు. స్వతంత్ర్య భారతదేశంలో మొదటి జనాభా లెక్కల సేకరణ 1951లో జరిగింది. ఒబిసిల జనగణన విషయంలో మాత్రం నవభారతంలో కులతత్వం సమసిపోతుందనే ఒక ఆదర్శపూర్వక భావనతో నాటి ప్రభుత్వం కులగణకు ద్రోహం చేసింది. 2014లో బిసివర్గాల జనాభా లెక్కలు సేకరిస్తామని బిజెపి గతంలో హామీనిచ్చి గద్దెనెక్కి కమిటీ పేరుతో కాలయాపన చేసింది. ఎన్నికల ముందు 2018లో పార్లమెంట్ వేదికగా నాటి హోంశాఖ మంత్రి 2021లో జరగనున్న జనాభా లెక్కలలో బిసి జనగణన సైతం చేపడతామని మొండి చెయ్యి చూపించారు. దీనివల్ల వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలిసి ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాల విషయంలో తమకు దామాషా ప్రకారం దక్కాల్సినవాటా విషయంలో తమకు రిజర్వేషన్ల కోటా తేలాలంటే తమ జనాభా లెక్కలు తేలితేనే సాధ్యమవుతుందని నేడు దేశవ్యాప్తంగా బిసి వర్గాలు డిమాండ్‌ను ముందుకు తెస్తున్నాయి. నరేంద్రమోడీ గొప్పగా చెప్పుకున్న సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అర్థం ఇదేనని సైతం వారు గుర్తు చేస్తున్నారు. బిసిలు తమ జనాభాలో సగం వంతు మాత్రమే రిజర్వేషన్లు పొందుతున్నారు. 92 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే ఒబిసిలకు ఆర్థిక, సామాజిక ఫలితాలు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1980లో వెలుగు చూసిన మండల్ కమిషన్ నివేదిక ఎస్సీ,ఎస్టీ లాగా ఇతర వెనుకబడిన తరగతుల వారు సైతం అనేక రకాల వివక్షకు గురవుతున్నారని, ఆ వర్గాలకు విద్యావకాశాల్లో,ప్రభుత్వ ఉద్యోగాలలో సమప్రాతినిధ్యం ఇంకా దక్కలేదని తేల్చిచెప్పింది. 1990లో విశ్వనాథ్ సింగ్ ప్రభుత్వ మండల్ కమిషన్ నివేదికని ఆమోదించడంతోపాటు బిసి వర్గాలకు విద్యావకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించింది. 1931 నాటి జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుని బిసి రిజర్వేషన్లను 27శాతంగా నిర్ణయించింది. బిసిల రిజర్వేషన్ సక్రమంగా అమలు కావాలంటే రాబోయే జనాభా లెక్కల్లో విధిగా బిసి వర్గాల జనాభా లెక్కలు సైతం సేకరించాలని మండల్ కమిషన్ సిఫార్సు చేసింది. దానికనుగుణంగా 1996లో నాటి దేవగౌడప్రభుత్వం 2001లో జరగనున్న జనాభా లెక్కల్లో బిసిల జనాభా లెక్కలు తేల్చాలని పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానంద్వారా ప్రకటించింది.ఆనాడు అధికారంలోఉన్న వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ ఆదేశాలకు అనుగుణంగా మా ప్రభుత్వం బిసిజనగణన చేపట్టబోదు అంటూ నిర్మొహమాటంగా తోసిపుచ్చింది. ఆ కారణంగా స్వతంత్ర్య భారతదేశంలో చేపట్టాల్సిన మొట్టమొదటి బిసి జనగణన అటకెక్కింది. 2011లో యూపిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బిసిల జనగణనకు ప్రయత్నం జరిగినప్పటికీ కారణాలేమిటో కానీ ఆ గణన సరిగా జరగలేదని వివరాలను దాచిపెట్టింది. పైగా తప్పుల తడకగా ఉన్నదని ప్రభుత్వమే అంగీకరించడం వెనుక బిసిలుఅంటే అగ్రవర్ణాలకు ఎంతటి వ్యతిరేకతఉన్నదో అర్థంచేసుకోవచ్చు. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒబిసి డేటా బయటకు రాకుండా నాటి నుంచి నేటివరకు పాలకులు జాగ్రత్త పడ్డారు. 2021లో జనాభా లెక్కలు కొవిడ్ కారణంగా ఆగిపోయాయని చెప్పే కేంద్ర ప్రభుత్వం కొవిడ్ తగ్గినా జనాభా లెక్కలు మాత్రం మొదలు పెట్టలేదు. ఒబిసిల గణాంకాలు తేలితే ఆర్థిక, సామాజిక, రాజకీయంగా రిజర్వేషన్లు పొందుతారని కుట్రతో జనగణన చేయడం లేదనే విమర్శ ఉంది. ఈ దేశంలో పులులకు, సింహాలకు సైతం లెక్కలు ఉంటాయి. మా బిసివర్గాల జనాభా ఎంతో తేల్చడానికి అభ్యంతరం ఏమిటి? అంటూ ఒబిసి సమాజం ప్రశ్నిస్తున్నది. ఓట్లు మావి సీట్లు మీకా? అంటూ మెజార్టీ ప్రజల మనోగతాన్ని తెలియచేస్తున్నారు.ఎన్నికల కాలం వచ్చేసరికి నేడు దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బిసి జనగణనకి మద్దతుగా డంబాచారం చేస్తున్నాయి. తెలంగాణ, ఎపి,బీహార్, ఒడిశా, రాష్ట్రాల అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించాయి. అధికారంలో లేనప్పుడు బిజెపి సైతం స్వయంగా బిసి జనగణనకు మద్దతునిచ్చి, ఒబిసిగా చెప్పుకునే నరేంద్రమోడీ ప్రధానిగా ఎలాంటి కదలిక లేకపోవడాన్ని మెజార్టీవర్గాల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.1953లో ఏర్పర్చిన కాకా కాలేల్కర్ కమిషన్‌ఇచ్చిన రిపోర్టు ఏమైనప్పటికీ రాష్ట్రప్రభుత్వాలు రిజర్వేషన్లు పెంచుకోవడమనేది స్పష్టంగా చెప్పడం జరిగింది. దాని ఆధారంగా తమిళనాడు ప్రభుత్వం 50శాతం పైగా అమలుచేస్తుంది. సామాజిక వివక్షకు గురైన తమకు సామాజిక న్యాయం అందించాలని ఒకవైపు బిసి వర్గాలు ఉద్యమిస్తుంటే వారి ఉమ్మడి ప్రయోజనాలను దెబ్బతీసేలా అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్స్ఇచ్చి పుండుమీద కారం చల్లినట్లు చేసింది. ఈ పరిణామాలతో మరింత ఆగ్రహించిన బడుగులు జనాభాలో మేమెంతో మాకంతా శాతం వాటా ప్రభుత్వపథకాలలో నిగ్గుతేల్చాలని నిలదీస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతర్వాత ఒబిసిల జనగణన చేయాలని, అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసింది. ఇటీవల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి లేఖరాశారు.అధికారికంగా మాత్రం స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జనాభా లెక్కల్లో కేవలం ఎస్సీ, ఎస్టీల లెక్కలే వేస్తున్నారు తప్ప ఒబిసిలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. బిసి జనాభా ఇంతా అని తేలితే దానికితగ్గట్టు చట్టసభల్లో ప్రాతినిధ్యంకోసం రాజకీయ రిజర్వేషన్ డిమాండ్ వస్తుంది కాబట్టి, దాన్ని నివారించడానికి ఈ జనగణన చేపట్టడం లేదు. ఏ ప్రాతిపదిక కింద ఒసిలకు పదిశాతం రిజర్వేషన్ ఇచ్చారు? నిజంగానే శాస్త్రీయంగా ఏదైనాకమిషన్ నివేదిక ఉందా?1993లోనే సుప్రీం కోర్టు జనాభా దామాషా ప్రకారం చూపగలిగితే పెంచుకోవచ్చని స్పష్టం చేసింది.చిత్తశుద్ధిఉంటే రాజ్యాంగ సవరణ ద్వారా ఎప్పుడో సవరించేవాళ్లు. కాంగ్రెస్, బిజెపిలు అధికారంలో ఉండి ఒబిసిల రిజర్వేషన్లకు మొదటి నుండి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. ●

# జడ్జిల నియామకాల్లో ఇంత జాప్యమా?

## కేంద్రంపై సుప్రీంకోర్టు అసహనం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** దేశవ్యాప్తంగా న్యాయమూర్తుల నియామకాల్లో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. గతేడాది నవంబర్ నుంచి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులు 70 వరకు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. వాటిని ఇన్నాళ్లు ఎందుకు పెండింగ్‌లో ఉంచారని కేంద్రాన్ని ప్రశ్నించింది. న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాంశు ధూలియాలతో కూడిన సుప్రీం కోర్టు బెంచ్ ఈ సమస్య పరిష్కారానికి అటార్నీ జనరల్ కార్యాలయం చొరవ తీసుకోవాలని పేర్కొంది. దీనికి అటార్నీ జనరల్ ఆర్.వెంకటమరణి ఏడు రోజులు సమయం అడిగారు. దీనిపై జస్టిస్ సంజయ్ కిషన్ స్పందిస్తూ నేను ఎన్నో చెప్పాలనుకున్నాను. కానీ నన్ను నేను నియంత్రించుకుంటున్నాను. సమస్య పరిష్కారానికి అటార్నీ జనరల్ ఏడు రోజులు మాత్రమే సమయం అడిగారు. నేను ఇప్పటికి మౌనంగా ఉంటున్నారు. వచ్చేసారి ఇక ఊరుకోను. అటార్నీ జనరల్ కార్యాలయమే కేంద్రం దగ్గరున్న పెండింగ్ సిఫార్సుల సమస్యను పరిష్కరించాలి. ఎందుకంటే న్యాయమూర్తుల కొరత అన్నది అతి పెద్ద సమస్య' అని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ కుండబద్ధలు పెట్టారు. జడ్జీల నియామకం జాప్యం అవుతున్న కొద్దీ చాలా మంది లాయర్లు తమ దరఖాస్తుల్ని వెనక్కి తీసుకుంటున్నారని, అత్యంత ప్రతిభ కలిగిన లాయర్లు న్యాయమూర్తుల పదవుల్లోకి రాకుండా ఉండడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. కిందటి వారం వరకు 80 సిఫార్సులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత 10 మంది నియామకం జరిగింది. ఇప్పుడు పెండింగ్‌లో 70ఉన్నాయి. వాటిలో 26 న్యాయమూర్తుల బదిలీలకు సంబంధించినవి. ఒక సమస్యాత్మక హైకోర్టుకు సంబంధించిన ప్రధాన న్యాయమూర్తి నియామకం కూడా ఇంకా పెండింగ్‌లో ఉంది' అని జస్టిస్ కౌల్ వివరించారు. న్యాయమూర్తుల నియామకం అంశంలో కేంద్రం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తుందో అర్థం కావడం లేదన్నారు.

# నెల్సన్ మండేలా మనవరాలు కేన్సర్‌తో మృతి



**దక్షిణాఫ్రికా, సెప్టెంబరు 27:** జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నల్లజాతి సూరీడు, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా మనవరాలు జొలేకా మండేలా(43) చనిపోయారు. రచయిత, ఉద్యమకారిణి అయిన జొలేకా రొమ్ము కేన్సర్‌తో పోరాడుతూ కన్నుమూశారు. కేన్సర్ చికిత్స కోసం ఈ నెల 18న జొలేకా మండేలా ఆసుపత్రిలో చేరారు. ఊరిపితిత్తులతో పాటు ఆమె శరీరంలోని ప్రధాన భాగాలకు కేన్సర్ కణాలు వ్యాపించాయి. దీం తో సోమవారం సాయంత్రం ఆమె కన్నుమూశారు. ఇన్ని రోజు లు ఆమెను జాగ్రత్తగా చూసుకున్న వైద్య బృందానికి ధన్య వాదాలు అని ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు వెలువడింది. 1980 లో జన్మించిన జొలేకా మండేలా తన చివరి శ్వాసవరకు రచయితగా, ఆరోగ్య సంరక్షణ కార్యకర్తగా, న్యాయం కోసం ప్రజాగళం వినిపించిన ఉద్యమకారిణిగా పనిచేశారు. జొలేకామండేలాకునలుగురు పిల్లలున్నారు. తనకు కేన్సర్ సోకడంతో దానికి సంబంధించిన చికిత్స, తన చిన్నతనంలో లైంగిక వేధింపులు, డ్రగ్స్‌కు అలవాటు తదితర అంశాలపైఇటీవలే డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు.జొలేకామండేలా మృతిపట్ల నెల్సన్ మండేలా ఫౌండేషన్ సంతాపం తెలిపింది. 32 యేళ్ల వయసులో తొలిసారి ఆమెకు కేన్సర్‌సోకడంతో చికిత్స చేయించుకున్నారు. అనంతరం 2016లో మళ్లీ కేన్సర్ తిరగబెట్టడంతో ఆమె మృతి చెందారు.



# పెళ్లి వేడుకలో అగ్నిప్రమాదం

## ఇరాక్‌లో 100 మందికిపైగా సజీవదహనం

**మోసూల్, సెప్టెంబరు 27:** ఇరాక్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పెళ్లి వేడుకలో పేల్చిన బాణసంచా కారణంగా ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకొని 100మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇరాక్‌లోని నినెవెహ్ ప్రావిన్స్‌లో మంగళవారంరాత్రి ఈ దుర్ఘటన జరిగింది. స్థానిక కథనాల ప్రకారం, హమ్‌దానియా ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి పెళ్లి వేడుక జరుగుతుండగా ఉన్నట్లుండి మంటలుచెలరేగాయి. చూస్తుండగానే అవి హాల్ అంతా వ్యాపించాయి. దీంతో ఈ వేడుకలో పాల్గొన్న అతిథులు, కుటుంబసభ్యులు అందులో చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ దుర్ఘటనలో 114 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నినెవెహ్ ప్రావిన్స్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 150 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టతరాలేదు. అయితే పెళ్లి వేడుకలో పేల్చిన బాణసంచా కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానిక వర్గాలు పేర్కొన్నాయి. వేడుక జరుగుతున్న సమయంలో కొందరు టపాసులను పేల్చారు. ఈ క్రమంలోనే షాండ్లియర్‌కు మంటలు అంటుకున్న క్షణాల్లో వ్యాపించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఘటన సమయంలో వధూవరులు స్టేజీపై డ్యాన్స్ చేస్తున్నారు. ప్రమాదంలో వారు కూడా గాయపడినట్లు తెలుస్తోంది.

# నా పేరిట సొంత ఇల్లు లేదు..

## లక్షలాది ఆడబిడ్డలను సొంతింటి యజమానులను చేసిన కేంద్రప్రభుత్వం: ప్రధాని మోడీ



**బొడేలి, సెప్టెంబరు 27:** తన పేరిట ఓ ఇల్లు లేదని, అయితే దేశంలోని లక్షలాది ఆడబిడ్డలను కేంద్రంలోని తమ ప్రభుత్వం సొంత ఇంటియజమానులుగా మార్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీబుధవారం అన్నారు. గుజరాత్‌లో మంగళవారం నుంచి ప్రారంభమైన రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ వచ్చిన సందర్భంగా చోటాఉదేపూర్ జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత మాట్లాడారు. దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల్లో రూ.4,500కోట్ల వ్యయమైన విద్యా రంగప్రాజెక్టులను ప్రధానిమోడీ ఈ జిల్లాలోని బొడేలి పట్టణం లో ప్రారంభించారు. అయితే ఈ పట్టణంలో ఎక్కువగా గిరి జనుల ఆధిపత్యమే కొనసాగుతుంది. తాను ఈ రాష్ట్ర ముఖ్య మంత్రిగా కొనసాగిన కాలంలో మీతో ఎక్కువ సమయం గడిపే అవకాశంవచ్చిందని, పేదలు ఎదుర్కొంటున్న కష్టాలు, అంశాల గురించి తనకు అవగాహన ఉందని, వాటిని పరిష్కరించేందుకు తాను ప్రయత్నించానని ప్రధాని మోడీ అన్నారు. ప్రస్తుతం తానుఎంతో సంతృప్తిగా ఉన్నానని, కేంద్రంలోని తమ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలకోసం నాలుగుకోట్ల ఇళ్లను నిర్మించిందన్నారు. పేదలకోసం, వారి గూడు కోసం గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదన్నారు. తాము వారు ఆత్మగౌరవంతో బతికేందుకు పేదల కోసం ఇళ్లు నిర్మించామని ప్రధాని మోడీ అన్నారు. అయితే దేశంలోని పేదలప్రజల అవసరాల మేరకు మధ్యవర్తుల ప్రమేయంలేకుండా తమ ప్రభుత్వం ఆవాసాలను నిర్మిస్తున్నదని అన్నారు.ఆక్రమంలోనే లక్షలాది ఇళ్లను నిర్మించి మహిళల పేరిట రిజిస్టర్ చేయించామన్నారు. అయితే తనకంటూ తన పేరిట ఇల్లు లేనప్పటికీ, తమ ప్రభుత్వం దేశంలోని ఆడబిడ్డలను సొంత ఇంటి యజమానులను చేయగలిగిందని, ఈ విషయంలో తాను చాలా సంతృప్తిలో ఉన్నానని ప్రధాని మోడీ అన్నారు. ఇదిలా ఉండగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రాష్ట్ర ప్రభుత్వ విద్యావిభాగానికి చెందిన విద్య సమీక్ష కేంద్ర పేటిక ఏర్పాటును కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌పట్ల ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా చాలా ఆకర్షితులయ్యారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటువంటి విద్య సమీక్ష కేంద్రాలను దేశవ్యాప్తంగా నెలకొల్పాలని తనను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కోరినట్లు ప్రధాని మోడీ తెలిపారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఏర్పాటైన విద్య సమీక్ష కేంద్రాన్ని ఇటీవల ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా సందర్శించారు. అయితే కార్యక్రమం తర్వాత దేశంలోని అన్నిజిల్లాల్లోనూ ఇటువంటి విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఈ ప్రాజెక్టుకు తమ వంతు సహకరించేందుకు ప్రపంచ బ్యాంకు సిద్ధంగానుందని అన్నట్లు ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. మారుమూలప్రాంతం నుంచి వచ్చిన ఉన్నా నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎట్టకేలకు తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రధానిమోడీ అన్నారు. ఈ సందర్భంగా పేర్లేవీ ప్రస్తావించకుండానే విపక్షాలపైధ్వజమెత్తారు. రిజర్వేషన్లపై కూడా వారు రాజకీయాలు చేస్తున్నారన్నారు. తానుగుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేవరకు గిరిజన ప్రాంతాల్లో ఓ సైన్సు పాఠశాల లేదని, ఇటువంటి స్థితిలో, సైన్సు స్కూళ్లు లేని స్థితిలో మీరు ప్రతిష్టాత్మకమైన మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలు పొందడం ఎలా సాధ్యమవుతుందని ప్రధాని అన్నారు.

# మణిపూర్ వెళ్లేందుకు మోడీకి ఒక్కరోజు కూడా వీలు కాలేదా?: కాంగ్రెస్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** మణిపూర్ పర్యటించేందుకు ప్రధాని నరేంద్ర మోడీకి సమయం లేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. మణిపూర్‌లో కల్లోలిత పరిస్థితులను పరిశీలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఒక్క రోజు సమయం కూడా ఎందుకు దొరకడం లేదో అర్థం కావడం లేదు. అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ఆయనకు మణిపూర్‌ను సందర్శించే సమయం లేకపోవడం ఎంతో బాధాకరం. దేశంలో ఏం జరుగుతున్నా మోడీకి పట్టింపులేదు. మణిపూర్ రాష్ట్రాన్ని విడిచిపెట్టారు. ప్రధానమంత్రి అధికారంలోకి రావాలని మాత్రమే ఆరాటపడుతున్నారు' అని ఆయన ఎక్స్ వేదికగా మండిపడ్డారు. మరోవైపు ఇదే అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా మోడీపై విమర్శలు గుప్పించారు.' 147 రోజులుగా మణిపూర్ ప్రజలు బాధపడుతున్నారు. కానీ ప్రధానికి మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించడానికి సమయం లేదు. మణిపూర్ హింసలో విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్న భయానక ఫోటోలు మరోసారి యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈ గొడవలో మహిళలు, పిల్లలను హింసించడం ఆయుధంగా మారిందని ఇప్పుడు స్పష్టమవుతోంది.అందమైన మణిపూర్ రణరంగంగా మారడానికి కారణం బిజెపి. ప్రధాని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్‌ను తొల గిస్తేనే అక్కడి హింసాకాండను ఆపేందుకు మొదటి అడుగువేసినట్లు అవుతుంది'అని ఖర్గే పేర్కొన్నారు. జాతుల మధ్యవైరంతో అట్టుడికి పోయిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో జులైలో అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులు, సాయుధ మూకల చేతిలో హతకు గురైన విషయం విదితమే. వారి మృతదేహాల ఫోటోలు ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చాయి. సోమవారం రాత్రి నుంచి సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మళ్లీ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

# పన్నూపై నిషేధం విధించండి

## కెనడా హిందూ గ్రూపుల విజ్ఞప్తి



**ఒట్టావా, సెప్టెంబరు 27:** ఖలిస్థానీ టెర్రరిస్టు గురుపత్వంత్ సింగ్ పన్నూపై కెనడాలో నిరసన పెరుగుతోంది. అతడు హిందువులపై విద్వేషపూరిత ప్రసంగాలు చేయడంతో ది హిందూ ఫోరం కెనడా (హెచ్ఎఫ్‌సి) ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడు కెనడాలో అడుగుపెట్టకుండా నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. అతడు భారతీయుల్లో భయాన్ని పెంచుతున్నాడని ఆరోపించింది. హెచ్ఎఫ్‌సికి చెందిన లీగల్ కౌన్సిల్ పీటల్ థ్రోనింగ్ మంగళవారం దేశ ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్‌ను కలిశారు. ఈ సందర్భంగా హెచ్ఎఫ్‌సి ఆందోళనను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇమ్మిగ్రేషన్ శాఖ తగిన దర్యాప్తు జరిపి పన్నూపై చర్యలు తీసుకోవాలని కోరారు.' గురుపత్వంత్‌సింగ్ పన్నూ అమెరికాకు చెందిన సిఖ్స్ ఫర్ జస్టిస్‌కు ప్రతినిధిగా ఉన్నారు. అతడు సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని కోరుతున్నారు. ఈ క్రమంలో అతడు హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై ప్రకటన విడుదల చేశాడు. ఇప్పటికే పన్నూ,అతడి గ్రూపుపై భారత ప్రభుత్వం ఉగ్రవాదులుగా ప్రకటించింది.అతడు హింసాత్మక వేర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తున్నాడు. అతడు ఇటీవల ప్రకటన చేసిన సమయంలో కెనడాలో ఉన్నాడా అనే విషయంపై దర్యాప్తు చేయాలి. ఆ సమయంలో ఇక్కడ ఉంటే తగిన చర్యలు తీసుకోవాలి.అతడిని కెనడాలోకి రాకుండా నిషేధించాలి' అని హెచ్‌ఎఫ్‌సి తరపు పీటర్ కోరారు. సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్జేఎఫ్) నేత గురు పత్వంత్ సింగ్‌పన్నూపై ఇప్పటికే భారత్ కన్నెర్ర చేసింది. పంజాబ్‌లోని ఆ వేర్పాటువాద నేత ఆస్తులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) శనివారం జప్తు చేసింది. ఖలిస్థాన్ మద్దతుదారుడు హార్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య అంశంపై కెనడాతో వివాదంరగులుతున్నవేళ, సామాజిక మాధ్యమాల్లో హిందువులపై పన్నూ తీవ్రస్థాయిలో రెచ్చిపోయాడు.కెనడా విడచి వెళ్లాల్సిందిగా హెచ్చరికలు జారీ చేశాడు.

# నిజ్జర్ హత్య వెనుక పాక్ ఐఎస్ఐ!



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 27:** ఖలిస్థానీ సానుభూతిపరుడు హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమం లో నిజ్జర్ హత్యకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిఘా వర్గాల సమాచారాన్ని వెల్లడించాయి. భారత్–కెనడా మధ్య సంబంధాలను దెబ్బతీసేందుకే ఐఎస్ఐ. నిజ్జర్‌ను అంతమొందించి ఉంటుందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ నిజ్జర్‌కు కెనడాలో ఉంటున్న పాక్ ఐఎస్ఐ నిఘా ఏజెంట్లలో సంబంధాలున్నాయి. కెనడాకు వచ్చే తమ గ్యాంగ్ స్టర్లకు పూర్తి మద్దతు ఇవ్వాలని ఐఎస్ఐ గత కొన్నేళ్లుగా నిజ్జర్‌పై ఒత్తిడి పెం చుతోంది. కానీ అతడు మాత్రం ఖలిస్థానీ నేతలకు అనుకూలంగా పని చేస్తున్నాడు. ఇక స్థానికంగా పాపులారిటీ పెంచుకున్న అతడు, డ్రగ్స్ అక్రమ దందాను నియంత్రిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే అతడిపై కోపం పెంచుకున్న ఐఎస్ఐ నిజ్జర్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇద్దరు ఏజెంట్లకు ఈ బాధ్యతను అప్పగించినట్లు నిఘా వర్గాల సమాచారం. ఇక కెనడాలో నిజ్జర్ ఉంటున్న ప్రాంతానికి చుట్టుపక్కల ఐఎస్ఐ మాజీ అధికారులు నివసిస్తున్నట్లు తెలిసింది. వీరిలో మేజర్ జనరల్స్ నుంచి హవల్దార్ స్థాయి అధికారులు ఉన్నారు. వీరి ద్వారానే నిజ్జర్ కదలికలను తెలుసుకున్నట్లు తెలిసింది. ఈ యేడాది జూన్‌లో హార్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఓ గురుద్వారా సాహిబ్ ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తులు అతడిని కాల్చి చంపారు. నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్,' గురునానక్ సిక్ గురుద్వారా సాహిబ్' అధిపతి అయిన హార్‌దీప్, భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ఒకడు. అతడి తలపై రూ.10లక్షల రికార్డు ఉంది. ఈ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉండొచ్చంటూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు రాజుకున్నాయి.

## ఇ-మెయిల్ చూడని వైనం..

# 'బెయిల్' వచ్చినా 3యేళ్లు జైల్లోనే!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఓ కేసులో శిక్ష అనుభవిస్తోన్న వ్యక్తి, బెయిల్ కోసం ప్రయత్నించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం అతడికి శాపంగా మారింది. న్యాయస్థానం బెయిల్ ఇచ్చినప్పటికీ, అందుకు సంబంధించి ఇ-మెయిల్‌లో వచ్చిన ఆర్డరు కాపీని అధికారులు తెరవకపోవడంతో అతడు మూడేళ్లపాటు జైల్లోనే ఉండాల్సి వచ్చింది. దీని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నిందితుడికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉదంతం గుజరాత్‌లో వెలుగు చూసింది. గుజరాత్‌కు చెందిన చందన్‌జీ ఠాకూర్ (27) ఓ హత్య కేసులో దోషి. దీంతో అతడు జీవితఖైదు అనుభవిస్తున్నాడు. అయితే సెప్టెంబరు 29, 2020న అతడి శిక్షను గుజరాత్ హైకోర్టు నిలిపివేసింది. ఇందుకు సంబంధించి హైకోర్టు రిజిస్ట్రీ జైలు అధికారులకు ఆర్డరు కాపీని ఇ-మెయిల్‌లో పంపించింది. కానీ జైలు అధికారులు మాత్రం మెయిల్‌లో ఉన్న అటాచ్‌మెంట్‌ను తెరిచి చూడలేదు. దాంతో ఇప్పటివరకు జైల్లోనే ఉండాల్సి వచ్చింది. తాజాగా అతడు బెయిల్ కోసం మళ్లీ హైకోర్టును ఆశ్రయించడంతో అధికారుల నిర్వాకం వెలుగులోకి వచ్చింది. ఈ అంశాన్ని గుజరాత్ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది.' బెయిల్ ఆర్డరు కాపీలు కోర్టు రిజిస్ట్రీ నుంచి జైలు అధికారులకు చేరినప్పటికీ అందులోని అటాచ్‌మెంట్‌ను మాత్రం ఓపెన్ చేయలేకపోయారు.అంతేకాకుండా ఆ ఇ-మెయిల్‌ను జిల్లా సెషన్స్ కోర్టుకు పంపినప్పటికీ, అక్కడకూడా సరైన పర్యవేక్షణ కనిపించలేదు. దరఖాస్తుదారుడికి బెయిల్ వచ్చినప్పటికీ ఆ స్వేచ్ఛను అతడు ఆస్వాదిం చలేక పోయాడు' అని హైకోర్టుధర్మాసనం పేర్కొంది.బాధితుడి దీనస్థితిని పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం,అధికారులు నిర్లక్ష్యం వహించినందుకుగాను అతడికి రూ.లక్ష పరిహారాన్ని అందించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా కొవిడ్ సమయంలో ఇలా మెయిల్‌లో ఇచ్చిన ఆదేశాలన్నీ అమలయ్యాయా? లేదా అనే విషయాన్ని తెలియచేయాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీకి సూచించింది.

# రోడ్డుపై అత్యాచార బాధితురాలు, సాయం కోరినా కనికరించని వైనం



**భోపాల్, సెప్టెంబరు 27:** సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. ఇంటా, బయటా నిత్యం ఏదో ఒకచోట వేధింపులు ఎదరవుతూనే ఉన్నాయి. చిన్నారుల నుంచి పండు ముసలి వరకు ఎవరిని వదిలిపెట్టడం లేదు. దాడులు, వేధింపులు, అఘాయిత్యాలు, అత్యాచారాలతో మృగాళ్లు రెచ్చిపోతున్నారు. ఎన్ని కఠిన చట్టాలు తీసుకొచ్చినా మహిళలపై నేరాలు తగ్గడం లేదు. దుర్మార్గుల ప్రవర్తనలో ఎలాంటి మార్పు రావడంలేదు. తాజాగా మధ్యప్రదేశ్‌లో సభ్యసమాజం తలదించుకునే ఘటన ఒకటి వెలుగు చూసింది. మైనర్ (12) కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత పాశవికంగా అఘాయిత్యానికి ఒడిగట్టారు. అత్యాచార బాధితురాలు ఒంటిపై గాయాలతో, ప్రతి ఇంటికి వెళ్తూ సాయం కోసం అర్థించే దృశ్యాలు సోషల్ మీడియాలో కలవరం రేపుతున్నాయి. అర్ధనగ్నంగా, రక్తస్రావంతో బాలిక బాధపడుతూ కనిపిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ దారుణ ఘటన ఉజ్జయిని సమీపంలోని బాద్‌నగర్ రహదారిపై చోటుచేసుకుంది. ఈ దిగ్భ్రాంతికర దృశ్యాలు రోడ్డుపై ఉన్న సిసికెమెరాల్లో రికార్డయ్యాయి. షాక్‌కు గురిచేస్తోన్న ఈ వీడియో 12 ఏళ్ల వయసున్న ఓ బాలిక ఇంటిపై ఓ క్లాత్‌తో వీధుల్లో తిరుగుతూ కనిపిస్తుంది. రోడ్డు మీద ప్రజలు ఆమెను చూస్తూ ఉన్నారే తప్ప సాయం చేసేందుకు మాత్రం ముందుకు రాకపోవడం మరింత సిగ్గుచేటు. సహాయం కోసం ఓ వ్యక్తిని సంప్రదించగా అతను బాలికను వెళ్లిపోమ్మంటూ నెట్టేయడం వీడియోలో స్పష్టంగా తెలుస్తోంది. చివరికి బాధితురాలు ఓ ఆశ్రమానికి చేరుకుంది. అక్కడ ఓ పూజారి ఆమెను చూశారు. ఆమెపై టవల్ కప్పి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు జరిపిన పరీక్షల్లో బాలికపై అత్యాచారం జరిగినట్లు నిర్ధారించారు. బాలిక ఒంటిపై తీవ్ర గాయాలుండటంతో మెరుగైన చికిత్స కోసం ఇండోర్ తరలించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు దీనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి చర్యలు తీసుకుంటామని ఉజ్జయిని పోలీస్ చీఫ్ సచిన్ శర్మ తెలిపారు. బాలికపై ఎక్కడ అఘాయిత్యం జరిగిందో ఇంకా తెలియరాలేదని, దీనిపై విచారణ జరిపి త్వరలోనే వివరాలు వెల్లడిస్తామన్నారు. ప్రస్తుతానికి బాధితురాలి వివరాలు కూడా తెలియలేదని అయితే ఆమె మాటలు చూస్తుంటే ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కి చెందినట్లు తెలుస్తుందన్నారు. ఈ భయానక సంఘటన మధ్యప్రదేశ్‌లో మహిళలపై జరుగుతున్న ఘోరాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. 2019 నుంచి 2021 మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో అత్యధికంగా మహిళలు, బాలికల అదృశ్యం కేసులు నమోదయ్యాయి. ఎక్కువ అత్యాచారాల ఘటనలు నమోదయ్యాయి. వాటిలో 50 శాతానికి పైగా నేరాలు మైనర్లపైనే జరిగాయి.

# విద్యార్థుల హత్యతో మణిపూర్‌లో మళ్లీ కలకలం

## అఫ్‌స్పా చట్టం మరో 6 నెలలు పొడిగింపు



**ఇంఫాల్, సెప్టెంబరు 27:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మళ్లీ కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యార్థుల హత్య దృశ్యాలతో రాష్ట్రంలో మరోసారి నిరసనలు పెల్లుబికాయి. పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో దాదాపు రాష్ట్రమంతటా అఫ్‌స్పా చట్టం పరిధిని విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. జాతుల మధ్య వైరంతో అట్టుడికిపోయిన ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో అల్లర్ల సమయంలో మైతేయ్ వర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థులు దారుణ హత్యకు గురయ్యారు. వారి మృతదేహాల ఫొటోలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మరోసారి నిరసనలు చోటుచేసుకున్నాయి. ఈ హత్యలను ఖండిస్తూ విద్యార్థులు కూడా బుధవారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. సిఎం నివాసానికి సమీపంలో నిరసనకు దిగారు. ఈ క్రమంలోనే పోలీసులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ చెలరేగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జ్ చేశారు. భాష్పవాయువు ప్రయోగించి వారిని చెదరగొట్టారు. ఈ ఘర్షణల్లో పలువురు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం మొత్తం కల్లోలంగా ఉందని ప్రకటించిన సర్కార్ సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం పరిధిని విస్తరించింది. 19 పోలీస్ స్టేషన్ల పరిధులు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఈ చట్టం అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబరు 1వ తేదీ నుంచి ఆరు నెలల పాటు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని వెల్లడించింది. అఫ్‌స్పా చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో భద్రతా బలగాలకు విశేషాధికారాలు లభిస్తాయి. వారంట్ లేకుండా వారు ఎక్కడైనా సోదాలు నిర్వహించవచ్చు. ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు. ఈ క్రమంలో సైనికులు ఎవరిని కాల్చి చంపినా వారిపై ఎలాంటి విచారణ జరగదు. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కొన్నేళ్లుగా ఈ చట్టం అమల్లో ఉండగా గతేడాది మణిపుర్‌లో ఈ చట్ట పరిధిని కుదించారు.

# కావేరీ జలాలపై సుప్రీం కోర్టులో సవాల్ చేస్తాం

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య




**బెంగళూరు, సెప్టెంబరు 27:** తమిళనాడుకు కావేరీ జలాలు విడుదల చేయాలంటూ కావేరీ జల నియంత్రణ కమిటీ జారీ చేసిన ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామన్నారు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. బుధవారం మాలె మహదేశ్వర హిల్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన సిఎం సిద్ధరామయ్య తమ వద్ద తగినంత నీరు లేదని జల నియంత్రణ కమిటీకి నివేదిక సమర్పించామని సెప్టెంబరు 25 నాటికి కావేరీ బేసిన్‌లోని నాలుగు రిజర్వాయర్ల ఇన్‌ఫ్లో చాలా తక్కువగా ఉందని వాటి సామర్థ్యంలో 53.04 మాత్రమే ఉందన్నారు. ఈ ఆగస్టు సెప్టెంబరు నెలల్లో గత 123 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలంటూ తమిళనాడు కావేరీ జల నియంత్రణ కమిటీని కోరగా సెప్టెంబరు 28 నుంచి అక్టోబర్ 15 వరకు రోజుకు 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సిందిగా కమిటీ కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు చాలా తక్కువ వర్షపాతం నమోదైందని ఇప్పటికీ తాగునీటి సమస్య ఉన్నా వ్యవసాయానికి మాత్రమే నీటిని సమకూర్చగలుగుతున్నామన్నారు. ఇదిలా ఉండగా తమిళనాడు ప్రభుత్వం మొత్తం 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కోరగా 3000 క్యూసెక్కుల నీటి ని విడుదల చేస్తే సరిపోతుందన్న సిడబ్ల్యుఆర్‌సి ఆదేశాలపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

# ఎంపిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూరీకి కీలక బాధ్యతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పార్లమెంట్‌లో బిఎస్పీ ఎంపి డానిష్ అలీపై మతానికి సంబంధించి వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి రమేష్ బిధూరికీ ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. రానున్న రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సేవల్ని వినియోగించుకునేందుకు ఓ నియోజకవర్గ ఇంఛార్జిగా పార్టీ నియమించింది. రాజస్థాన్ ఉపముఖ్యమంత్రి సచిన్‌పైలట్ టోంక్ నియోజకవర్గం నుంచి పోటీలో దిగనున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో అక్కడ ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుతో ఉన్న బిజెపి రమేహ్ బిధూరికీ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా బాధ్యతలు అప్పగించింది. ఇటీవల ఆయన ఎంపిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పీకర్‌తో సహా ప్రతిపక్షాలు విరుచుకుపడ్డాయి. స్పీకర్‌కు కాంగ్రెస్ పార్టీ రాసిన లేఖలో పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూ మైనారిటీ వర్గానికి చెందిన సభ్యుడిపై ఇలాంటి పదాలు ఉపయోగించలేదు అని పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. వివాదం నేపథ్యంలో బిధురి చేసిన వ్యాఖ్యలపై బిజెపి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బిజెపి సైతం ఆయన కామెం ట్స్‌ని సీరియస్‌గా తీసు కుంది. ఇంతలో ఎన్నికల బాధ్యతలు అప్పగించడం చర్చనీ యాంశం అయింది.

# అమెరికాలో టెక్ సిఇఒ దారుణ హత్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** అమెరికాలో ఓ యువ టెక్ సిఇఒ దారుణ హత్యకు గురయ్యారు. బాల్టిమోర్ ప్రాంతంలో ఎకోమ్యాప్ టెక్నాలజీస్ కంపెనీ వ్యవస్థాపకురాలు, సిఇఒ పావాలాపెరి గత సోమవారం తన అపార్ట్‌మెంట్‌లోనే విగత జీవిగా కనిపించారు. ఓ నేరగాడు ఆమెను హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాల్టిమోర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లాపెరి ఉంటున్న అపార్ట్‌మెంట్ నుంచి సోమవారం ఉదయం పోలీసులకు ఓ ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. ఆమె ఫ్లాట్ నుంచి ఎంతకీ బయటకు రావడం లేదని దాని సారాంశం. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని అపార్ట్‌మెంట్ తలుపు తెరిచి చూడగా లాపెరి విగతజీవిగా కనిపించారు. ఆమె తలకు బలమైన గాయ మైనట్లు గుర్తించారు. దీని కారణంగానే ఆమె మరణించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈమె హత్యకు 32 ఏళ్ల జేసన్ డీన్ బిల్లింగ్‌స్లే అనేవ్యక్తి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. లైంగిక నేరం కేసులో గతం లో శిక్ష అనుభవించిన అతడు గతేడాది అక్టోబరులో జైలు నుంచి విడుదల య్యాడు. అతడు అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని, అతడివల్ల హానీ జరగొచ్చని బాల్టిమోర్ పోలీసులు ప్రజలను హెచ్చరించారు. అతడి కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. అయితే లాపెరితో జేసన్‌కు ఎలాంటి పరిచయంలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. నేరప్రవృత్తిలో భాగంగానే అతడు ఆమెపై దాడిచేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తు న్నారు. 26 యేళ్ల లాపెరి 2018లో ఎకోమ్యాప్ టెక్నాలజీస్ పేరుతో స్టార్టప్ కంపెనీని ప్రారంభించారు. తక్కువ కాలంలో ఈ కంపెనీకి మంచి పేరొచ్చింది. మెటా వంటి దిగ్గజసంస్థలకు ఈకంపెనీ సేవలందిస్తోంది.దీంతో ఈ యేడాదిప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన 30అండర్ 30జాబితాలో చోటు దక్కించుకున్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# మల్లవాని తోట ప్రధాన రహదారి

## ప్రమాదాలు జరుగుతున్నా ? పట్టించుకోరా?




**కడియం సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):-**

గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు పాడై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ప్రజాప్రతినిధులు గాని, అధికారులు కానీ పట్టించుకోకవడం పట్ల స్థానికులు ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వీరవరం అలాగే ఆలమూరు మండలంలోని మడికి గ్రామ శివారు మల్లవాని తోట గ్రామ సరిహద్దు రెండు జిల్లాల సరిహద్దు రోడ్డు ప్రమాదకరంగా మారింది. గత కొన్నేళ్ల క్రితం కడియం నుండి దుళ్ళ వరకు ప్రధాన రహదారికి నూతనంగా తారు రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేసినప్పటికీ ఈ ప్రాంతంలో కొంత మేర వాటర్ స్టాక్ నేట్ వ (నీరు నిల్వ ఉండే ప్రాంతంగా నిర్ధారించి) సిసి రోడ్డు నిర్మించు నిమిత్తం తారు రోడ్డు వేసి యుండలేదు. అప్పట్లో పలు ప్రమాదాలు జరగడంతో ప్రజలు ప్రయాణికులు గగ్గోలు పెట్టి నిరసనలు కూడా వ్యక్తం చేశారు. అనంతర కాలంలోనే సిసి రోడ్డు సంగతి ఏమైందో ఏమో గాని ఆగమేఘాల మీద ఇదే ప్రాంతంలో తారు రోడ్డు నిర్మించారు. ఈ నిర్మాణం మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలి, మరలా రోడ్డు పాడే ఈ ప్రాంతం ప్రమాదంగా మారి మరింత ప్రయాణం నరకయాతనగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి కనీసం తాత్కాలిక మరమ్మత్తులును చేపట్టాలని స్థానికులు వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు.

## బివిసి గ్రూప్ కి అటానమస్ గుర్తింపు

**అమలాపురం,సెప్టెంబరు27,ప్రభాతవార్త**

ఇంజనీరింగ్ విద్యలో పేరెన్నికగన్న బివిసి గ్రూప్ కి అటానమస్ గుర్తింపు లభించింది. బివిసి గ్రూప్ పరిధిలో వున్న అన్ని కళాశాలలు ఇప్పుడు అటానమస్ గా యుజిసి వారిచే గుర్తించ బడ్డాయి. గతంలోనే అటానమస్ గా బివిసి ఓడలరేవు,బివిసి భట్లపాలెం కళాశాలలు గుర్తించబడ్డాయి.ఇప్పుడు బివిసి రాజముండ్రి క్యాంపస్ కూడ యుజిసి చేత అటానమీ హెూదా పొందినది.ఈ సందర్భంగా కళాశాలల అధినేత బోనం కనకయ్య మాట్లాడుతూ రాష్ట్రం లోనే గ్రూప్ కళాశాలల్లో అన్ని అటానమస్ హెూదా పొందిన కళాశాలలు గా గుర్తింపు పొందడం గర్వకారణం గా ఉందని హర్షం వ్యక్తం చేసారు.చైర్మన్ బోనం సతీష్ మాట్లాడుతూ త్వరలోనే యూనివర్సిటీ హెూదా పొందే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ సందర్భంగా కళాశాలల విద్యార్థులు,సిబ్బందికి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యలో బివిసి కి తనదైన ముద్ర వుంది. విద్యా బోదన లోను,కేంపస్ సెలక్షన్ లోను,కళాశాలల నిర్వాహణలోను మంచి గుర్తింపు పొందిన బివిసి గ్రూపు కి యుజిసి గుర్తింపు లభించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.



## అమలాపురం టౌన్ సిఐ గా క్రాంతి కుమార్

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 27**

**ప్రభాతవార్త.**



అమలాపురం పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీస్ అధికారిగా టి. క్రాంతి కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్లో పట్టణ సిఐ పోలీస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అమలాపురం డీఎస్పీ అంభికా ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు, డీఎస్పీ క్రాంతి కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ పట్టణంలో క్రైమ్ శాఖ నుండి బదిలీ పై అమలాపురం వచ్చిన క్రాంతి కుమార్ కోనసీమ ప్రాంతంలో ఐ.పోలవరం, రామచంద్రపురం గొల్లపాలెం లోను ఎస్పై గా పని చేసి విశిష్ట సేవలను అందించి పేరు తెచ్చుకున్నారు.

# సేవ్ ఆంధ్ర ప్రదేశ్.. సేవ్ డెమోక్రసీ..



## నిరసన దీక్షలో నినదించిన నారా భువనేశ్వరి.

**సీతానగరం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త.**

45 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజల కోసం అవిశ్రాంతంగా పనిచేసి, ఒక్క అవినీతి మరక కూడా లేని వ్యక్తిని కేవలం కక్ష పూరితమైన ప్రయోజనాల కోసం గత 19 రోజు లుగా జైలులో నిర్బంధించడం దారుణమని నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సీతానగరంలో జరిగిన బాబు కోసం నేను సైతం నిరసన దీక్షలో భువనేశ్వరి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపా డాల్సిన బాధ్యత రాష్ట్రాన్ని రక్షించు కోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఏర్ప డిందని స్కిల్ డెవలప్మెంట్ పేరుతో ఆరోపణలను అసరాగా తీసుకుని కనీస విచారణ చేపట్టకుండా ప్రధాన ప్రతిపక్ష నాయ కుణ్ణి 19 రోజులుగా జైల్లో నిర్బంధిం చారని ఈ పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ఎక్క డుందని అన్నారు. విచారణ చేపట్టిన అనంతరం సాక్షాధారాలు చూపించి అరెస్టు చేస్తారని కానీ ఈ కేసులో అరెస్టు చేసిన తర్వాత విచారణ చేపడుతున్నారని 371 కోట్ల రూపాయలను దారి మళ్ళీస్తే అవి ఎక్కడికి వెళ్లాయో ఇప్పటికీ నిరూపించలేకపోయారు అని అన్నారు.

చంద్రబాబు అవినీతి కి పాల్పడలేదన్న నిజం రాష్ట్రవ్యాప్తంగా అందరికీ తెలిసిన అని అందుకే ఈ స్థాయిలో ప్రజలు సంఘీభావం తెలపడానికి ముందుకు వస్తున్నారని బాధ్యతగా సమాజ సేవ చేసిన వ్యక్తిని జైల్లో పెడితే బిడ్డలు లాంటి కార్యకర్తలు ప్రజలు ఊరుకోరు అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు మహిళలు యువత ఆలోచిం చాల్సిన సమయం ఏర్పడిందని మహిళలను ఉన్నతమైన వ్యక్తులుగా చూడాలని ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి చంద్రబాబు అని దానికి నిదర్శనమే ఒక కంపెనీ సీఈఓ గా తనను తయారు చేయడం అని భువనేశ్వరి అన్నారు . తాను అధికారంలో ఉండగా రోడ్ల పైన గుంతలు ఉన్న బల్బులు వెలగకపోయినా అప్పటికప్పుడు ఆ సమస్యలను పరిష్కరించి నిబద్ధత కలిగిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని భువనేశ్వరి అన్నారు. 45 సంవత్సరాల చంద్రబాబు రాజకీయ జీవితంలో ఎంతోమంది ఎన్నో కేసులు పెట్టిన ఇప్పటికీ ఒక కేసును కూడా నిరూపించలేకపోయారని స్కిల్ డెవలప్మెంట్ స్కాం పేరుతో అనేకమంది ఉన్నతమైన వ్యక్తులుగా మారి పలు కంపెనీలకు సీఈవోలుగా ఎదిగిన విషయాన్ని మీకందరికీ తెలిసిన విషయమే అని అలాంటి స్కిల్ డెవలప్మెంట్ కు అవినీతి మరక అంటించి అందులో దోషిగా పెట్టడాన్ని కేవలం కక్షపూరిత రాజకీయమని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలను అని కూడా చూడకుండా వ్యాన్లలో ఎక్కించి పోలీస్ స్టేషన్లో వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, 75 సంవత్సరాల వయసున్న మాజీ ఎంపీ తోట సీతారామ లక్ష్మి అనే మహిళపై హత్యాయత్నం కేసు పెట్టారని ఆమె హత్య చేసే అంత స్థాయిలో ఉన్నారా అనేది ప్రభుత్వం గుర్తు ఎరగాలి అన్నారు. యువత భవిష్యత్తు కోసం లోకేష్ ఇవ్వగలం పాదయాత్ర ప్రారంభించారని ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు చేసే హక్కు కూడా లేకుండా వాహనాలను మైక్ సిస్టంలను ప్రభుత్వం ఎత్తుకెళ్లి పాదయాత్రకు అడ్డంకులు సృష్టించినా లోకేష్ పాదయాత్రను పడుకోలేరని అన్నారు. తప్పుడు కేసులు నమోదు చేయడం బలవంతంగా అనగదొక్కే కార్యక్రమాలు చేయడం సరి అయినది కాదని దీనిని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. మహిళలు యువత రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు ద్వారా తమ బలాన్ని చూపించాలని ఎక్కడ ఎవరు ఏ ఇబ్బందులు పెట్టినా భయపడకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి అని ప్రతి వ్యక్తికి తమ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సేవ్ ఆంధ్ర ప్రదేశ్ సేవ్ డెమోక్రసీ సత్యమేవ జయతే అని భువనేశ్వరి నిన్నదించారు. అనంతరం దీక్షా శిబిరంలో ఉన్న మహిళల వద్దకు వెళ్లి పలకరించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గంలో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కి పెద్ద ఎత్తున ప్రజాదరణ వస్తుందని రాబోయే ఎన్నికల్లో ఈ అన్యాయాలను ప్రతిఘటించడానికి పటిష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడానికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అందరూ ముందుకు వచ్చి ఎన్నికల్లో సుస్థిరమైన పాలన అందించే పార్టీకి అండగా నిలబడాలన్నారు. నారా చంద్రబాబు నాయుడు అరెస్టు దారుణమైన చర్య అని మచ్చలేని మన నాయకుడైన చంద్ర బాబు నాయుడు సిఐడి కుర్చీ నుంచి సీఎం కుర్చీకి మనమందరం తీసుకెళ్లడానికి కంకణ బద్ధులై ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన గణేష్ నిమజ్జనాల సందడి.

**మామిడికుదురు. సెప్టెంబర్27 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని అన్ని గ్రామాల లోనూ బుధవారం వినాయక విగ్రహ నిమజ్జనాల సందడి నెలకొంది.భక్తుల కోలాహ లాల నడుమ బాణసంచా కాల్పులతో,తీన్మార్ వాయిద్యాలతో వినాయక విగ్రహాలను గ్రామాలలో ఊరేగింపు గా తీసుకొని వెళ్ళి నిమజ్జనాలు చేశారు.భక్తులు గణపతి బొప్పా బోరియా అంటూ నినాదాలు చేశారు.పాసర్లపూడి లో వినాయక విగ్రహాన్ని రెండెడ్ల బండిపై ఊరేగించారు.ఈ సందర్భంగా పలు ఆలయాల వద్ద అన్న సమారాధనలు,లడ్డూల వేలం పాటలు జరిగాయి. మొగలికుదురు జున్నూరి నగర్ లో శ్రీ పృద్వీ గణపతి విగ్రహం చేతిలోని తొమ్మిది కిలోల లడ్డూను స్థానిక యువకుడు నేదూరి రవికిరణ్ రూ.50 వేలకు వేలంపాటలో దక్కించుకున్నాడు.



## రాజకీయ కక్షతోనే రాక్షస పాలన సాగుతుంది

### క్లస్టర్ ఇంచార్జ్ వెన్న శివ

**శంఖవరం సెప్టెంబర్27 ప్రభాతవార్త**

ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని సైకో జగన్ రెడ్డి రాజకీయ కక్షతోనే నాలుగున్నర ఏళ్ల పాలన సాగిస్తున్నారని క్లస్టర్ ఇన్చార్జ్ టి యన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న శివ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జి వరుపులు సత్య ప్రభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలో క్లస్టర్ 7ఇంచార్జ్ వెన్న శివ ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే... దానిని రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారం తీర్చుకుంటున్నారని ఆరోపించారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబును అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేయించిన జగన్ రెడ్డి అహంకార ధోరణిని అవలంబిస్తున్నారన్నారు చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందితే వైకాపా పాలలో రాష్ట్ర ప్రతిష్ట మసకబారిందన్నారు.. రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయాలన్న దుర్బుద్ధితోనే జగన్ తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పిల్ల కాకి జగన్ రెడ్డికి టీడీపీ దెబ్బేంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 7 లోని గ్రామాల నేతలు పాల్గొన్నారు



# ఘనంగా గణేశ నిమజ్జనాలు, అన్నదానాలు,ప్రసాదాలు పంపిణీ.

**ఆత్రేయపురం, సెప్టెంబర్ 27( ప్రభాతవార్త )**


ఆత్రేయపురం మండలం వివిధ గ్రామాలలో బుధవారం ఘనంగా గణేశ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకునికి తొమ్మిది రోజులు పూజల అనంతరం మట్టి విగ్రహాలను ఆయా గ్రామాలలో ఊరేగింపులు నిర్వహించి, గౌతమి వశిష్ట నదులు కాలువలలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆయా పూజా మందిరాల వద్ద భారీ అన్న సమారాధనలు, ప్రసాదాలు పంపిణీ నిర్వహించారు. ఆత్రేయపురం సిద్ధి వినాయక స్వామి, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, శ్రీ సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో, మెరక వీధి రామాలయంలో, శ్రీ ఆంజనేయ స్వామి సెంటర్లో ఏర్పాటు చేసిన, తదితర గణేశ విగ్రహాలను నదీ కాలువలలో నిమజ్జనం నిర్వహించారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష సన్నాహక సమావేశం

**కడియం, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలనే సంకల్పంతో స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో డా. ఎన్ జెస్సీ సుప్రియ, డా. మణి జ్యోత్స్న, డా. నాగసాయిమౌర్య ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం ఈ నెల 30 వ తేదీన దుళ్ల హెల్త్ వెల్నెస్ సెంటర్ 1 లో ప్రారంభమై నెలరోజుల పాటు రోజుకొక విలేజ్ హెల్త్ వెల్నెస్ సెంటర్లో జరుగుతుందని, వాలంటీర్లు, ఎ ఎన్ ఎం లు , ఎం ఎల్ హెచ్ పి ఆశా కార్యకర్తలు ఆరోగ్య సర్వే నిర్వహిస్తున్నారని, సర్వే ద్వారా రోగులను గుర్తించి, వారి పరిధిలో జరిగే హెల్త్ క్యాంప్ కు వారిని తీసుకుని వచ్చి, అవసరమగు పరీక్షలు చేసి మందులు ఇవ్వబోతున్నామని, ఇ.సి.జి పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని, రిజిస్ట్రేషన్, వ్యాధి గుర్తింపు, వైద్యుని ఎంపిక, టెస్టులు, చికిత్సలు జరుగుతాయని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియం , కడియపులంక పి.హెచ్.సి లకు చెందిన ఎ.ఎన్.ఎం లు, ఎం.ఎల్.హెచ్.పి లు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# శ్రీ బాల బాలాజీస్వామి హుండీల ఆదాయం రూ.28,67,311.

**మామిడికుదురు. సెప్టెంబర్27 ప్రభాతవార్త.**

మండలం లోని అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారి హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 67 రోజులకు గాను రూ. 27,98,240 లు,అన్నదానం హుండీల ద్వారారూ. 69,071లు వెరసి మొత్తం. రూ. 28,67,311 ఆదాయం వచ్చిందని,దీనితో పాటు బంగారం 8 గ్రాముల,900 మిల్లీ గ్రాములు, వెండి 435 గ్రాములు సమకూరినట్టు ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వానాధికారిణి జి. మాధవి తెలిపారు. హుండీల లెక్కింపు కార్యక్రమం అమలాపురం తనిఖీదారు జె. రామలింగేశ్వర రావు పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలోఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ గెద్దం మంగా లక్ష్మి, పిఏసీఎస్ ఛైర్మన్ గెద్దం కృష్ణ మూర్తి,ధర్మ కర్తలమండలి సభ్యులు శ్రీ చిట్టాల సత్తిబాబు,గూటం శ్రీను,కొమ్ముల సూరిబాబు, మానుపాటి సూర్య కుమారి,బొరుసు పార్వతి దుర్గా భవానీ, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల శింగరాచార్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి మహాలయ పక్షము

**అమలాపురం,సెప్టెంబరు27,ప్రభాతవార్త.**



మహాలయం అంటే అనంతంలో కలసిపోవటం లేదా పునర్జన్మ లేకుండా చేయగలిగే శాశ్వత మరణం, వినాశనం కాని మరణాన్ని ఇచ్చేది అని అర్థమని గోశాల రామకృష్ణ తెలిపారు. మానవజాతి, సమస్తభాద్ర పదమాస పౌర్ణమి నుండి అమావాస్య వరకు గల తిథులను మహాలయ పక్షము, పితృపక్షమని వ్యవహరిస్తారని ఆయనన్నారు. మానవజాతి, సమస్త జీవరాశి సుభిక్షంగా ఉండాలనే సంక ల్పంతో విశ్వశాంతి, లోకకళ్యాణార్థం విద్యుత్ నగర్లో గల ఆదిశేష నిలయము నందు జరుగుతా యన్నారు. షోడశరాత్రి పితృ, పితృదేవతా పూజా మహోత్సవాలు,తాంత్రిక ప్రక్రియలతో కూడిన జరిగే అఖండ కాలభైరవశాంతి హోమం గురువారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభ మవుతుందన్నారు.అక్టోబర్ 14వ తేదీ అమావాస్య రాత్రి 12 గంటలకు జరిగే ఈ హోమం మహాపూర్ణాహుతితో ముగుస్తాయన్నారు.మహా లయపక్షం పురస్కరించుకుని ఇందుకూరి రజిత పక్షులకు ఆహారంగా 16వేల రూపాయలు విలువైన 100 కేజీల భూందీని అందించారు. అలాగే ఓఅజ్ఞాత భక్తుడు వీధి శునకాలకు 30వేల రూపాయలు విలువైన రెండు క్వింటాలు ఆహారాన్ని, లంకల గన్నవరానికి చెందిన వేమన రామానుజయ్య గోవులకు 16 వేల రూపాయలు విలువైన ట్రాక్టర్ పచ్చగడ్డి అందజేశారు.

# బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ జయంతి...

**కాకినాడ రూరల్,సెప్టెంబర్ 27(ప్రభాతవార్త):**

భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలు బోట్ క్లబ్ వాకర్స్ సంఘం అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మీడియాతో రత్న ప్రసాద్ మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 27న పంజాబీ సిక్కు కుటుంబంలో భగత్ సింగ్ జన్మించారని , నాస్తికుడు, సామ్యవాది అయిన భగత్ సింగ్ 'ఇంక్విలాబ్ జిందాబాద్' అనే నినాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో భగత్ సింగ్ ప్రభావం యువతపై అధికంగా ఉండేదని అన్నారు. 23 సంవత్సరాలకే ఆయన ఉరి తీయబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, రెడ్నం రాజా, సత్యనారాయణ చౌదరి, అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# చంద్రబాబుకు బెయిల్ రావాలని లక్ష్మీ గణపతి హోమం

**దేవరపల్లి సెప్టెంబరు 27 (ప్రభాతవార్త):**

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు బెయిల్ రావాలని కోరుతూ బుధవారం యాదవోలులో నిర్వహిస్తున్న లక్ష్మీ గణపతి హోమం లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మద్దిపాటి వెంకటరాజు గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు హోమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆండ్రు అనిల్, గన్నమని కృష్ణ, ముళ్ళపూడి దొరాజీ చౌదరి, నుదుటిమాటి శ్రీనివాస్, యర్రగొల్ల అంజి బాబు, జనసేన మండల అధ్యక్షుడు కాట్నం గణేష్, తెలుగుదేశం ,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జై జై గణేశా! బై బై గణేశా!

## అన్న సమారాధనలు, లడ్డు పాటలు, నిమజ్జనాలు..

**అంబాజీపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త..**

అంబాజీపేట మండలంలోని పలు గ్రామాల్లో గణపతి ఆలయాలు, మండపాల వద్ద నెలకొల్పిన గణనాథుని ఊరేగింపులు బుధవారం ఘనంగా జరిగాయి. గంగలకుర్రు మలుపులో ఉన్న శ్రీ విజయలక్ష్మి గణపతి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన చేపట్టారు. అనంతరం స్వామివారి లడ్డును జి.అగ్రహారం గ్రామానికి చెందిన గూడాల ఫణి రూ. 16,800లకు వేలంపాటలో దక్కించుకున్నారు. స్థానిక బండారువారివీధిలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద భారీ అన్న సమారాధన చేపట్టి, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారి భారీ విగ్రహాన్ని కొలువు తీర్చి, పురవీధుల్లో ఊరేగించుకుంటూ మాచవరం రామఘటం రేవులో నిమజ్జనం చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారిని పురవీధుల్లో ఊరేగించి గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. జై జై గణేశా.. బై బై గణేశా అంటూ కుర్రకారు కేరింతలు కొట్టారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# సిఎంతో వంటెద్దు

**అమలాపురం, సెప్టెంబరు27, ప్రభాతవార్త.**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని వైఎస్సార్ సీపీ నేత వంటెద్దు వెంకన్నా యుడు కలిసారు. బుధవారం అసెంబ్లీ సమా వేశాలు వుండవెల్లిలో వున్న సిఎం ను వంటెద్దు కలిసారు. ఈ సందర్భంగా వచ్చే కొత్త ప్రభుత్వ అసెంబ్లీ సమావేశాలు కూడా మీ ఆద్వర్యంలో నే జరగాలని జగనన్నతో వెంకన్నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవంతం చేయండి

## వీఆర్వో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

**శంఖవరం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**



అక్టోబరు 1వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అద్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే 17వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు మన వి.ఆర్.ఓ. సోదరు లంతా పాల్గొని జయప్రదం చెయ్యాలని వి.ఆర్.ఓ.ల సంఘం కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు యు.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కత్తిపూడి లో గల కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 30 నుండి అక్టోబరు 2 వతేదీ వరకు కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయన్నారు. రెవెన్యూ శాఖ లో పనిచేస్తున్న వి.ఆర్.ఏ.స్థాయి సంఘాల నుండి కలెక్టర్ కార్యాలయం ఉద్యోగుల స్థాయి వరకు ఉన్న సమస్యలపైన, రాబోయే మూడు సంవత్సరాల కాలములో భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుగుతాయన్నారు.ఇప్పటికే మూడు నెలలు పాటు ఉద్యమం చేసి సుమారుగా 37 డిమాండ్లకు పరిష్కరించబడినాయి. కావున వి.ఆర్.ఏ.లు, వి.ఆర్.ఓలు, ఎం.ఆర్.ఓ.కార్యాలయం,ఆర్.డి.ఓ.కార్యాలయం,కలెక్టర్ కార్యాలయం, ఉద్యోగుల అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# నాణ్యమైన పశుదాణాలనే విక్రయించాలి.. ఏ డీ ఏ విజయరెడ్డి..

**అంబాజీపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త..**

నాణ్యమైన పశుదాణాలనే విక్రయించాలని, ప్రభుత్వ నిబంధనలను ధిక్కరించి నాసిరకం పశు దాణాలు విక్రయిస్తే శాఖాపరమైన చర్యలుతీసుకుంటామని పి.గన్నవరం ఏడీఏ ఎల్. విజయరెడ్డి హెచ్చరించారు. అంబాజీపేటసత్య వెంకటేశ్వర ట్రేడర్స్, పి.గన్నవరం కల్కి మెడికల్ షాపులను ఆయన బుధవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఏడీఏ విజయరెడ్డి మాట్లాడుతూ గుర్తింపులేని, నాణ్యతలేనిపశుదానాలను విక్రయించ కూడదన్నారు. అలా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ నాలుగు నెలలకోసారి పశుదాణా దుకాణాలను తనిఖీలుచేస్తామన్నారు. పశువుల షాపులో విక్రయించే దాణాల క్యాంపిల్స్ను సేకరించి వాటి నాణ్యతను తెలుసుకునేందుకు విజయవాడ వెటర్నరీ బయాలజికల్ రీసెర్చ్ఇనిస్టిట్యూట్ కు పంపుతామన్నారు. దాణా విక్రయించే దుకాణదారులు ఫీడ్ యాక్ట్లైసెన్స్ పొంది ఉండాలన్నారు. లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయడంతో పాటుచట్టపరమైన చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామన్నారు. అంతకుముందు దాణా దుకాణాల్లో స్టాకు రిజిష్టర్లను, గోదాములను పరిశీలించారు. ఏడీఏ వెంటవైద్యాధికారులు డి.రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్ లు ఉన్నారు



# ఆదిత్య ఇంజనీరింగ్, ఫార్మసీ"కళాశాలలకు యూజీసీ అటానమస్ హెూదా

## -ఆదిత్య వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి

**గండేపల్లి సెప్టెంబర్ 27(ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల "ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్' కళాశాల, "ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి" ఆదిత్య ఫార్మసి కళాశాలలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) న్యూ ఢిల్లీ వారి నుండి అటానమస్ స్టేటస్ లభించినట్లు ఉత్తర్వులు అందాయని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి తెలిపారు. కళాశాలలో గల సౌకర్యములను విద్యాబోధనలో గల ఉన్నత ప్రమాణాలను ప్రాతిపదికగా తీసుకొని యూజీసీ ఈ స్టేటస్ ను ప్రకటించడంజరిగిందని తెలిపారు.ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు ఈ విద్యా సంవత్సరం 2023-24 నుండి 2028-29 వరకు 5 సంవత్సరాలకు, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలకు 2023 -24 నుండి 2032-33 వరకు 10 సంవత్సరాలు, ఆదిత్య ఫార్మసీ కళాశాలకు 10 సంవత్సరాలు ఈ అటానమస్ స్టేటస్ పొందినట్లు యు.జి.సి నుంచి ఉత్తర్వులు రావడం ఆదిత్య గ్రూప్ నకు గర్వకారణమని, భవిష్యత్తులో మరింతగా అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ తో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దగలమని తెలిపారు. ఈ సందర్భంగా ఈ అటానమస్ స్టేటస్ సాధించుటకు కృషిచేసిన సిబ్బందికి ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి , డాక్టర్ సతీష్ రెడ్డి అభినందనలు తెలిపారు.ఈసమావేశంలోక్యాంపస్ డైరెక్టర్ డాక్టర్.ఎమ్. శ్రీనివాసరెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్. కె. రవిశంకర్, డాక్టర్ డి.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేరు వేరు ప్రమాదాల్లో ఇరువురు మృతి

**దేవరపల్లి సెప్టెంబరు 27 (ప్రభాతవార్త):**



మండలంలో జరిగిన వేరు వేరు జాతీయ రహదారుల ప్రమాదాల్లో ఇరువురు మృతి చెందారు. యర్నగూడెం జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడకు చెందిన వ్యాన్ డ్రైవర్ షేక్ అన్వర్ ఆలీ(35)మృతి చెందాడు.గుంటూరు నుండి కాకినాడకు కొరియర్ సామాన్లతో వెళ్తున్న ఐషర్ వ్యాన్ ముందు వెళ్తున్న లారీని వేగంగా వెళ్లి ఢీకొట్టడంతో క్యాబిన్ లో ఇరుక్కొని తీవ్ర గాయాలతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. దీనిపై హైవే పోలీసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు శవ పంచనామా నిర్వహించి సంబంధిత బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు. అదేవిధంగా గొల్లగూడెం జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున జరిగిన కారు ప్రమాదంలో పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి చెందిన పాస్టర్ మొయ్యే కృష్ణ (41)మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తన సన్నిహితులైన మరో ఇద్దరితో కలిసి వ్యక్తిగత పనిపై హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా గొల్లగూడెం వద్ద ఎదురుగా వేగంగా వచ్చిన ఐషర్ వ్యాన్ కారును ఢీకొట్టడంతో డ్రైవింగ్ చేస్తున్న కృష్ణ సంఘటనా స్థలంలో మృతి చెందగా, కారులో ఉన్న తాటిపాక పోలరాజు, కర్రి ప్రకాష్ స్వల్ప గాయలతో బయట పడ్డారు. మృతుని బంధువు తాటిపాక పోలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించినట్లు దేవరపల్లి ఎస్సై కె.శ్రీహరిరావు తెలియజేశారు.

# మోహన్ రావును పరామర్శించిన జిల్లా అధ్యక్షులు కామన

**అంబాజీపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త..**

బైపాస్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అంబాజీపేటకు చెందిన ఏపీసీసీ సభ్యులు ములపర్తి మోహన్ రావును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు బుధవారం పరామర్శించారు. మోహన్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వివరిస్తూ బలోపేతానికికృషి చేస్తున్నామన్నారు.జిల్లా స్థాయిలో పార్టీని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నామన్నారు. అందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలోపార్టీ మండలశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నెల్లి వెంకటరమణ, ఆదుర్తి నారాయణమూర్తి,పీసీసీ సభ్యులు మాచవరపుశివన్నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు సగ్గు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుంది

## -గండేపల్లి మహాశక్తి చైతన్య రథయాత్రలో జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త)**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుని అక్రమ అరెస్టు చేసి రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగిస్తుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా "మహాశక్తి"చైతన్య రథయాత్ర కార్యక్రమానికి నెహ్రూ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ప్రజల యోగ క్షేమాలతో పాటు ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సి.సి.రోడ్లు, విద్యుత్, తాగునీరు సౌకర్యం కల్పించామన్నారు. రూ.200 ఉండే పెన్షన్ పది రెట్లు పింఛన్ 2వేలు ఇస్తే,. 3వేలు ఇస్తామని అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఉన్న పెన్షన్ లు తీసేసిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయనకు వస్తున్న ఆదరణ చూసి ఈ సైకో జగన్ రెడ్డి చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని నెహ్రూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, బొల్లంరెడ్డి రామకృష్ణ, కొత్త కొండబాబు, వెలమాటి కాశి, దాపర్తి సీతారామయ్య, కంచుమర్తి రాఘవ, సుంకవిల్లి రాజు,చాగంటిసత్యనారాయణమూర్తి, ఆళ్ల సత్తిబాబు, వెంపాటి రాజు , ఉప్పలపాటి సత్తిబాబు,ఇప్పెర్ల, బాబి, తదితరులు పాల్గొన్నారు.





# సామూహిక ఎలుకలు నిర్మూలనతో పంట నష్టం నివారణ

## -జెడిఏ ఎన్.విజయ్ కుమార్

**గండేపల్లి సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):**

సామూహిక ఎలుకలు నిర్మూలనతో పంట నష్టం నివారించి అధిక దిగుబడులు సాధించవచ్చునని జేడిఏ ఎన్.విజయ్ కుమార్ రైతులకు సూచించారు.గండేపల్లి మండలం యర్రంపాలెంలో జిల్లా స్థాయి సామూహిక ఎలుకలు నిర్మూలనా కార్యక్రమం జేడిఏ ఎన్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో బుధవారం ఎలుకలు మందు పంపిణీ చేస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలుకలు వలన వరి చేలో 35 శాతం నిల్వ సమయంలో 15 శాతం పంట నష్టం వాటిల్లుతుందని దీని నివారణ కొరకు రుచి, వాసన రంగులేని బ్రోమోడయోలీన్ మందును నూకలు, నూనె తగు పాళ్లలో కలిపి గుర్తించిన ఎలుకలు బొరియలు వద్ద ఉంచడం ద్వారా వీటి ద్వారా ఏర్పడే నష్టం నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు ఓబిణ్ణి వీరబాబు మాట్లాడుతూ వ్యవసాయశాఖ పంపిణీ చేస్తున్న ఈ మందును సామూహికంగా చేయడం ద్వారా ఎలుకలు వలన కలిగే నష్టాన్ని చాలా వరకు నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిడిఏ హరి (జిల్లా వనరులు కేంద్రం),ఏడిఏ వైవి గంగాధర్ కుమార్ ఏవో శ్రీరాం (జగ్గంపేట), ఏవో సద్గురు మూర్తి, గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు రవి, శ్రీహరి, సత్తిబాబు, బుజ్జి, విఏఏ సుమిత్ర, అలిషా, సత్యనారాయణ విహెచ్ ఏ సాయికిరణ్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# మేము సైతం అంటూ చంద్రబాబుకు అండగా కల్లు గీత కార్మికులు...

**కాకినాడ రూరల్,సెప్టెంబర్27(ప్రభాతవార్త):**

రూరల్ మండలం వలసపాకల సెంటర్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 14వ రోజు రిలే నిరాహారదీక్ష శిబిరం లో మేము సైతం అంటూ కల్లుగీత కార్మికులు నిరసనలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ... జగన్ పాలనంత అవినీతిగా మారిందని ఇసుక దోపిడీ ,ప్రభుత్వ, ప్రైవేటు భూములు కబ్జాలు, నాసిరకం మద్యం ,గనుల దోపిడీ, బైజుస్ అన్నింట్లో వేల కోట్ల రూపాయలు దోచేసారని, రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో చంద్రబాబు సీఎం అయిన వెంటనే అవినీతి సొమ్మునంత ప్రతీ పైసాతో కూడా కక్కించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ 19 రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్నామన్నారు. రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణను తగ్గించడానికి రాజకీయ కక్షతో జైలుకు పంపారని విమర్శించారు. యువగళం పాదయాత్రతో ప్రభంజనం సృష్టించిన యువనేత నారా లోకేష్ పై కూడా అక్రమ కేసులు బనాయించి అరెస్టుకు రంగం సిద్ధం చేయడం సిగ్గు చేటు అని అన్నారు. నారా లోకేష్ పై ఎన్ని కేసులు పెట్టినా శుక్రవారం నుండి యువగళం పాదయాత్ర ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

# గోకవరం లో "జనం కోసం - జనసేన" 685వ రోజు

**గోకవరం సెప్టెంబర్ 27 ప్రభాత వార్త**

జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా గోకవరంలో గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న పాటంశెట్టి దంపతులు.బుధవారం నాడు గోకవరం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటంశెట్టి సూర్యచంద్ర, శ్రీదేవి దంపతులు గ్రామంలో ఉన్న ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ జనసేన పార్టీ సిద్ధాంతాలతో కూడిన కరపత్రాన్ని ప్రజలకు అందజేసి రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, రాబోయే 2024 ఎన్నికలలో జనసేన పార్టీ అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను అభ్యర్థించారు. నాలుగు సంవత్సరాలుగా ఇంటిని వదిలి ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తున్నామని, రాబోయే ఎన్నికలలో ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి పోరాటం చేసే వ్యక్తులను ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని ప్రజలకు ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలో పాటంశెట్టి వెంట జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి దోసపాటి సుబ్బారావు, గోకవరం మండల రైతు విభాగం అధ్యక్షులు ప్రగడ ప్రభ, మండల ప్రధాన కార్యదర్శి అల్లాడ త్రిలోక్ కుమార్, గోకవరం గ్రామ అధ్యక్షుడు పదిలం మురళి, వీర లంకపల్లి గ్రామ అధ్యక్షుడు మామిడిపల్లి నాగేశ్వరరావు, గోకవరం మండల జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు...



# సైకో పాలనతో రాష్ట్ర ప్రజలకు అవస్థలు మోకాళ్ళపై అర్ధనగ్న నిరసన

## -మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):**

ఆంధ్ర రాష్ట్రంలో సైకో పరిపాలనతో రాష్ట్ర ప్రజలు విసుగు చెందారని, జగన్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రం అన్ని విధాలుగా సర్వనాశనమై అంధకారంలోకి వెళ్లిందని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విమర్శించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరం నందు 14 వ రోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. తెలుగు తమ్ముళ్లు మోకాళ్లపై కూర్చుని అర్ధనగ్న నిరసన చేపట్టి సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఏనాడు తప్పు చేయలేదని, నిత్యం ప్రజల కోసమే పనిచేశారని, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే చంద్రబాబు చేసిన నేరమా అని యువత వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, చంద్రబాబు ఏ తప్పు చేయలేదని ఇప్పటికే ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేసి, రాష్ట్రంలోని వ్యవస్థలను ధ్వంసం చేసి అరాచక పరిపాలన కొనసాగిస్తుందని, విజనర్ లీడర్ చంద్రబాబుపై అవినీతి మరక రుద్ది రాజకీయ లబ్ధి పొందాలని వైసీపీ నాయకులు భావిస్తే అంతకన్నా మూర?త్వం మరొకటి ఉండదని, జగన్ కు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని, రాష్ట్రంలో ప్రజలు తిరగబడే పరిస్థితి అతి త్వరలోనే ఉందని, జగన్మోహన్ రెడ్డి అరాచకాలు, అక్రమాలు ఎన్నో రోజులు సాగవని, అన్నింటినీ గమనిస్తున్న రాష్ట్ర ప్రజల తగిన గుణపాఠం చెబుతారని, రానున్న ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టేందుకు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, వనపర్తి బద్రి, బంగారు సత్యనారాయణ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.




# న్యాయానికే సంకెళ్ళు వేసిన జగన్ ప్రభుత్వం

## - రావులపాలెంలో 15వ రోజుకు చేరిన రిలే దీక్షలు

## - సంకెళ్లు వేసుకుని వినూత్న నిరసన తెలిపిన తెదేపా శ్రేణులు

**రావులపాలెం, అక్టోబరు 27 (ప్రభాతవార్త) :**

జగన్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం ద్వారా న్యాయానికి సంకెళ్లు వేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద బండారు ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు బుధవారం 15వ రోజుకు చేరుకున్నాయి. మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామరావు, మేడపాటి కాసురెడ్డిల పర్యవేక్షణలో క్లస్టర్ 3 పరిధిలోని రావులపాలెం, ఊబలంక గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు , కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయానికి సంకెళ్ళు వేసి అక్రమంగా చంద్రబాబును జైలులో పెట్టారంటూ సత్యానందరావు తదితరులు చేతులకు సంకెళ్ళు వేసుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ కక్షలతో పరిపాలన సాగిస్తున్నారని, అక్రమ అరెస్టులు, అవినీతే ధ్యేయంగా పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆధారాలు లేని కేసు పెట్టి అన్యాయంగా చంద్రబాబు నాయుడుని ఇబ్బందులకు గురి చేసి సైకో ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాకా అన్యాయం, అక్రమం, అధర్మం, అవినీతి పేట్రేగిపోతున్నాయన్నారు. రావులపాలెం మండలంలో దళిత యువకులను సైతం వైసీపీ నాయకులు అక్రమ కేసులతో ఇబ్బందులకు గురి చేసారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహనీయుణ్ణి అవమానించారని ప్రశ్నించడమే వారు చేసిన నేరమా అని అవేదన వ్యక్తం చేసారు. ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం జగన్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని, దీనికి రానున్న కాలంలో ప్రజలే సరైన బుద్ధి చెప్తారని సత్యానందరావు అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకుడు వాసిరెడ్డి రాంబాబు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# బీసీల కోసం సీఎం సహాస నిర్ణయం

**గోపాలపురం సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):**

రాష్ట్రంలోని బీసీల సంక్షేమం కోసం సీఎం జగన్ ఎంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర అతిరాశ కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు అన్నారు. బీసీల కుల గణనకు సీఎం జగన్ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానించడం పట్ల బిసిలంతా ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గోపాలపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద సీఎం జగన్ చిత్ర పటానికి బీసీ నాయకులు పలాభిషేకం చేసారు. అనంతర భాస్కరరావు మాట్లాడుతూ.. 1937సం.లో బ్రిటిష్ పాలనలో మాత్రమే బీసీల కుల గణన జరిగిందని, అప్పట్నుంచి ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలోను బీసీల కోసం ఇంత సాహసం చేసిన ముఖ్యమంత్రి ఎవరు లేరన్నారు. బీసీల స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులపై అధ్యాయనం చేసేందుకు మంత్రి చెల్లుబోయిన వేణు ఆధ్వర్యంలో 6 ఐఎఎస్ అధికారులతో కమిటీను ఏర్పాటు చేసారని, ఆ కమిటి నివేదిక ఆధారంగా ఆర్థికంగ వెనుకబడి ఉన్న బీసీలకు జగన్ ప్రభుత్వం చేయుతనందిస్తుందని భాస్కరరావు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, బీసీ నాయకులు దూదిపాల ప్రభాకర్, తానింకి గంగరాజు, ఆన్సర్ భాష, డి.కృష్ణంరాజు, పడమటి సత్యనారాయణ, తాణింకి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ పాలనకు త్వరలో చరమగీతం

**గోపాలపురం సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అరెస్ట్, రిమాండ్ ను నిరసిస్తూ మండలంలోని వెళ్ళచింతలగూడెంలో ఆ పార్టీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వెళ్ళచింతలగూడెం, పెద్దాపురం గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, తెలుగు మహిళా కార్యకర్తలు దీక్షా శిబిరంలో కూర్చున్నారు. శిబిరాని నియోజకవర్గాన్ని టీడీపీ ఇంచార్జ్ మద్దిపాటి వెంకట్రాజు, జనసేన ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజులు సందర్శించారు. చంద్రబాబు జైలుకెళ్ళడం వెనుక సీఎం జగన్ కక్షపూరిత చర్యేనని వెంకట్రాజు దుయ్యబట్టారు. త్వరలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడటం తథ్యమని, జగన్ రెడ్డి మళ్ళీ జైలుకెళ్లడం వెంకట్రాజు అన్నారు. జనసేన ఇంచార్జ్ సువర్ణరాజు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలోను ఇంత అరాచకమైన పాలన లేదని కేవలం కుట్రపూరితమైన చర్యలతోనే చంద్రబాబును అరెస్ట్ చేయించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసీపీకు సరైన గుణపాటం చెపుతారన్నారు. ఆ సమయంలో భారీ వర్షం వచ్చినప్పటికీ ప్లకార్డులు చేతబట్టి వెళ్ళచింతగూడెం నుంచి పెద్దాపురం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొర్లపాటి అన్నవరం, మాజీ జడ్పీటీసీ ఈలి మోహిని పద్మజారాణి, కొర్లపాటి రాము, పిన్నమనేని నాగేంద్ర, పరిమి జగదీశ్, ఇల్లూరి రాంబాబు, చిట్టిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గందరగోళంగా మున్సిపల్ సమావేశం ... టిడిపి, జనసేన కౌన్సిలర్లు బాయ్ కాట్

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త.**

అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ సత్య నాగేంద్ర మణి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన టిడిపి,జనసేన కౌన్సిలర్లు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను నిరసిస్తూ, సైకో పోవాలి అంటూ కౌన్సిల్ సమావేశం లో పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో, దానికి ప్రతిగా వైసీపీ కౌన్సిలర్లు పోటి ఇస్తూ 300 కోట్ల దొంగ అరెస్ట్ అయ్యాడంటూ ప్రతి నినాదాలు చేశారు. దాంతో సభలో కొద్దిసేపు గందర గోళం ఏర్పడింది. అనంతరం టిడిపి, జనసేన కౌన్సిలర్లు బాయ్ కట్ చేసి సభ నుండి నిష్క్రమించారు. ప్రతిపక్షం సభ్యులు లేకుండానే సమావేశం ప్రారంభించారు. ఎజెండా లో చేసిన పనులకు బిల్లులు ప్రస్తావనకు.రాగా వెంటనే వైసిపి కౌన్సిలర్ గొవ్వాల రాజేష్ కుమార్ చేసిన పనులకు బిల్లులు చేయడానికీ ఆమోదం కోసం పెట్టారు సరే, అసలు మీరు పనులను చేసే ప్రదేశానికి వెళ్లి పర్యవేక్షిస్తున్నారా అని అధికారుల్ని ప్రశ్నించారు. అధికారుల నుండి సంతృప్తికరమైన సమాధానాలు రాకపోవడం విశేషం. అన్ని వార్డుల్లోను ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బందుల పడుతున్నారని, తక్షణమే చర్యలు చేపట్టడం అత్యవసరమని కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర కోరారు. దీనికి కమీషనరు మాట్లాడుతూ అక్టోబరు 10 వ తేదీకి త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. చిన్న క్రేన్ కు రిపేరు వచ్చి ప్రక్కనే ఉంచటం వల్ల ఎన్నో పనులు అగిపోతున్నాయని, వెంటనే రిపెపేరు చేయించమని గొవ్వాల రాజేష్ కుమార్ కోరగా, అసిస్టెంటు ఇంజనీర్, కమీషనర్లు వెంటనే చేయిస్తామని బదులిచ్చారు. 25 వార్డు కౌన్సిలర్ దొంగ సుధారాణీ మాట్లాడుతూ మహిళా బిల్లు ఆమోదం హర్షనీయమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు తిక్కిరెడ్డి వేంకటేశ్వరరావు, రుద్రరాజు నాని రాజు, అధికార పక్షం వైసిపి కౌన్సిలర్లు, కమీషనరు విఐ పి నాయుడు, అసిస్టెంటు ఇంజనీర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కోనసీమ... గణేష్ నిమజ్జనంలో విషాదం.... యువకుడు గల్లంతు.

**ఆలమూరు సెప్టెంబర్ 27 (ప్రభాత వార్త):-**

ఆలమూరు మండలం కడియం గ్రామాల్లో విషాదం చోటుచేసుకుంది కాలువలో వినాయ కుడిని నిమజ్జనం చేసే సందర్భంగా అత్తిలి రాకేష్ యువకుడు గల్లంతయ్యాడు. స్నేహితులతో కలిసి ఈత కొట్టే సమయంలో గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు చెప్పే సమాచారం ఏమిటంటే ప్రస్తుతం గోదావరిలో అలాగే ప్రధాన కాలవల్లో మొసళ్ళు తిరుగుతు న్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని స్థానికులు కోరుతున్నారు. మొసలి ఏమైనా తీసుకువెళ్లిందేమో అని సందేహం వ్యక్తం చేస్తున్న స్థానికులు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు రాకేష్ కోసం గాలిస్తున్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది..



పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో పర్యావరణహితం కోరుకుంటోంది నేటి యువత. ఈ ఆలోచనతోనే మట్టి గణపతులకు ప్రాధాన్యమివ్వడం పరిపాటిగా మారిపోయింది. అయితే ఈ మట్టిని కూడా వృథా చేయకూడదనుకున్నారు ముంబయికి చెందిన రింటూ రాథోడ్. అందుకే తినే పదార్థాలైన చాక్లెట్, చిరుధాన్యాలతో రెండడుగుల ఎడిబుల్ వినాయకుడిని తయారుచేశారామె. వృత్తిరీత్యా కేక్ ఆర్టిస్ట్ అయిన ఆమె. చాక్లెట్‌తో అందమైన కళాకృతుల్ని రూపొందించడంలోనూ దిట్ట. అయితే దీతూ ఇలా ఎడిబుల్ గణపతి ప్రతిమను తయారు చేయడం ఇది తొలిసారి కాదు. గత 13 ఏళ్లుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారామె. ఏటా 'రింటూస్ చాక్లెట్ గణేశా' పేరుతో వివిధ రకాల డిజైన్లలో గణపతి ప్రతిమల్ని తయారు చేస్తోన్న ఈ బేకర్.. ఈ ఏడాది తాను తయారుచేసిన చాక్లెట్ మిల్లెట్ గణపతి ప్రతిమ ఫొటోల్ని తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఎప్పటిలాగే ఈసారీ ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో రింటూ గురించి, ఆమె తయారు చేసిన మిల్లెట్ గణపతి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు మీకోసం...

గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో పుట్టి పెరిగిన రింటూ కల్యాణి రాథోడ్ ప్రస్తుతం ముంబయిలో స్థిరపడ్డారు. ఆమెకు చిన్నతనం నుంచి కళలపై మక్కువ ఎక్కువ. ఈ ఇష్టంతోనే బరోడాలోని ఎంఎస్ యూనివర్సిటీలో 'ఫ్యాకల్టీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్'లో ఉన్నత విద్యనభ్యసించారు. కమర్షియల్ డిజైనింగ్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ పట్టా అందుకున్నారు. రింటూ పిజిలో గోల్డ్ మెడలిస్ట్ కూడా.

**టీ పెట్టడమే రాదు !....** చిన్నతనం నుంచి కళలపై మక్కువ ఉన్న రింటూ భరతనాట్యం డ్యాన్సర్‌గా, పెయింటర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే పాకశాస్త్రంలో ముక్కువ పెరిగింది మాత్రం పెళ్లి తర్వాతే అంటున్నారామె. పెళ్లికి ముందు వరకు నాకు టీ పెట్టడమే రాదు. పెళ్లయ్యాకే వంట నాకు పరిచయమైంది. క్రమంగా నాలో ఉన్న పాకశాస్త్ర ప్రావీణ్యం, కొత్త వంటకాలు చేయడంలో ఆసక్తి.. వంటివన్నీ ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. అలా బేకింగ్‌పైనా మక్కువ పెరిగింది. చాక్లెట్‌తో వివిధ కళాకృతులు తయారుచేయడమూ నేర్చుకున్నా.. అంటోన్న రింటూ వినియోగదారుల అభిరుచులకు తగినట్లుగా కస్టమైజ్‌డ్ కేక్స్, సందర్భాన్ని బట్టి త్రీడీ కేక్స్, చాక్లెట్ స్కల్ప్చర్స్ తయారుచేస్తూ ప్రపంచవ్యాప్తి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక ప్రతి వినాయక చవితికి చాక్లెట్, ఇతర పదార్థాలతో ఎడిబుల్ గణపతి ప్రతిమల్ని తయారుచేస్తూ మరింత పాపులారిటీ సంపాదించుకున్నారామె. రింటూస్ చాక్లెట్ గణేశా పేరుతో గత 13 ఏళ్లుగా వివిధ ఆకృతుల్లో ఆమె తయారుచేస్తోన్న ఈ ప్రతిమలు, ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.



**చాక్లెట్-మిల్లెట్స్‌తో...** వైట్ చాక్లెట్, డార్క్ చాక్లెట్, రోజ్‌మిల్క్, ఖీర్.. ఇలా వివిధ రకాల పదార్థాలతో వేర్వేరు రూపాల్లో గణపతి ప్రతిమల్ని తయారుచేస్తోన్న రింటూ.. గతేడాది పంచముఖ గణపతి విగ్రహంతో ఆకట్టుకున్నారు. ఇక ఈసారి చాక్లెట్-మిల్లెట్స్‌తో ఆరోగ్యకరమైన గణపతిని తయారుచేశారామె. 'నా ఆలోచనలన్నీ పర్యావరణహితం కోరుకుంటాయి. ఏటికేడు నేను తయారుచేసే గణపతి విగ్రహాల్లోనూ ఇదే సూత్రం పాటిస్తున్నా. పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఇంట్లోనే సులభంగా నిమజ్జనం చేసుకునేలా ఈ ప్రతిమల్ని రూపొందిస్తున్నా. అలా ఈ ఏడాది తొమ్మిది రకాల చిరుధాన్యాలు, డార్క్, చాక్లెట్, డ్రైఫ్రూట్స్, నట్స్, గింజలు బెల్లం సత్తు, యాలకులు, మొదలైన పదార్థాలతో ఎడిబుల్ చాక్లెట్-మిల్లెట్ గణపతి విగ్రహాన్ని తయారుచేశా. ఇక ఈ విగ్రహం దృఢంగా ఉండడానికి గోంధ్ (ఎడిబుల్ గమ్) వాడాను. భారత ప్రభుత్వం ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే ఈ సారి మిల్లెట్ కాన్సెప్ట్‌తో వినాయకుడిని తీర్చిదిద్దాను. ఇక ఇటీవలే న్యాచురోపతి కోర్సు పూర్తిచేసిన నేను.. కాస్త క్రియేటివ్‌గా ఆలోచించి.. వృశ్చికాసనం వేసినట్లుగా ఉన్న ఈ ప్రతిమను రూపొందించాను ఈ ఏడాది గణపతి విగ్రహ అర్డర్లన్నీ పూర్తయ్యాకే దీన్ని తయారుచేశా. రెండుడుగుల ఎత్తు, 40 కిలోల బరువున్న ఈ విగ్రహాన్ని తయారు చేయడానికి నాకు 30 గంటల సమయం పట్టింది. ఆరోగ్యం, ఆనందం, పర్యావరణహితం.. వంటివన్నీ ఈ విగ్రహంలో ప్రతిబింబిస్తున్నాయి. అంటోన్న రింటూ ఈ గణపతి ప్రతి ఫొటోల్ని తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి. ప్రతి ఏడాదిలాగే ఈసారీ ఈ విగ్రహాన్ని 11వ రోజు ఈ రోజు పాలతో నిమజ్జనం చేసి.. ఆ మిశ్రమాన్ని పేద చిన్నారులకు ప్రసాదంగా పంచిపెట్టనున్నట్లు చెబుతున్నారామె.

**సమాజ సేవలోనూ...** బేకింగ్, చాక్లెట్‌తో వివిధ కళాకృతులు తయారుచేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రింటూ.. తనలో ఉన్న ఈ నైపుణ్యాల్ని నలుగురికీ పంచుతూ వారికీ బేకింగ్ మెలకువలు నేర్పుతున్నారు. ఈ క్రమంలో వర్క్‌షాప్స్ కూడా నిర్వహిస్తూ చాక్లెట్‌తో గణపతి విగ్రహాల తయారీపై ఔత్సాహికులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. రింటూకు సామాజిక స్పృహ కూడా ఎక్కువే. ఈ క్రమంలోనే వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, నిర్వహించడం.. వంటివి చేస్తుంటారామె. 'ది ఫుడ్ ఆర్మీ' పేరుతో ఓ వేదికను ఏర్పాటుచేసిన ఆమె. పేదలు, ఆకలితో అలమటించే వారికి ఆహారం అందిస్తున్నారు. ఇక వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల బాధితులకు ఆహార పొట్లాలు, తగు నీరు పంపిణీ చేస్తున్నారు. తన డిజైనింగ్ నైపుణ్యాలకు గుర్తింపుగా పలు అవార్డులు రివార్డులు అందుకున్న రింటూ.. ఖాళీ సమయాల్లో ప్రయాణాలు చేయడానికి సాహసోపేతమైన క్రీడల్లో పాల్గొనడానికి ఆసక్తి చూపుతానంటున్నారు. ❑



# మధ్యాహ్నం నిద్ర ఆరోగ్యానికి మంచిది కాదా?

**శరీరానికి నిద్ర చాలా అవసరం. సాధారణంగా మనిషికి కనీసం 7 గంటలు పాటు నిద్ర అవసరం. అయితే మనలో చాలామందికి మధ్యాహ్నం పూట నిద్రపోయే అలవాటు ఉంటుంది. మధ్యాహ్నం భోజనం చేశాక కాసేపయినా కునుకు తీయాలనుకుంటారు. అయితే ఇదంత మంచిది కాదంటున్నారు నిపుణులు. 20 నిమిషాల నుంచి అరగంట వరకు నిద్రపోతే పర్వాలేదుగానీ. గంటల తరబడి నిద్రపోతే తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తాయట.**

కునుకు తీస్తున్నారా? ఇక అంతే సంగతి...

- పగటిపూట తరచుగా నిద్రపోయే వారిలో అధిక బరువు పెరిగే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.
- మధ్యాహ్న ఎక్కువసేపు నిద్రపోయే వారిలో కార్డియోవాస్కులర్ వ్యాధి 34 శాతం పెరిగినట్లు నిపుణులు గుర్తించారు.
- గంటల తరబడి నిద్రపోవడం వల్ల రాత్రినిద్రకు భంగం కలుగుతుందని, దీనివల్ల ఉదయం పూట అలసటగా ఉంటుందట.
- తరచూ మధ్యాహ్నం నిద్రపోవడం వల్ల నిద్రలేమి సమస్య తలెత్తుందని, అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని అధ్యయనంలో వెల్లడైంది.
- మరీ ముఖ్యంగా 20 ఏళ్ల పైబడిన వారు మధ్యాహ్నం అస్సలు నిద్రపోకూడదట. ఇది అనారోగ్య సమస్యలకు దారితీస్తుందట.
- మధ్యాహ్నం 90 నిమిషాల కంటే ఎక్కువసేపు నిద్రపోయే వారికి పక్షవాతం వచ్చే ప్రమాదం 25 శాతం ఉంటుందని మెడికల్ జర్నల్ ఆఫ్ అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ నిపుణులు తెలిపారు.
- మధ్యాహ్న నిద్ర వల్ల రాత్రి సమయాల్లో సరిగా నిద్రపోరు, దీనివల్ల రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం, డిప్రెషన్ వంటి సమస్యలకు దారితీస్తాయి.

**.. ఏ సమయంలో నిద్రపోతే మంచిది.....**

మధ్యాహ్నం నిద్రపోయేవారిలో చాలామందికి ఏ సమయంలో ఎప్పటినుంచి నిద్రపోతే మంచిది అన్న సందేహం ఉంటుంది. అయితే మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల మధ్యలోనే చిన్న కునుకు తీస్తే మంచిదట. అది కూడా 10 నుంచి గరిష్టంగా 30 నిమిషాల వరకు మధ్యాహ్నం నిద్రపోతే ఆరోగ్యానికి కూడా మంచిదే. ❑

# అందానికి లక్ష్మీ జుంకాలు..









ఆభరణాలంటే ఇష్టం లేని ఆడవారుండరు. ఒంటి మీద నగలెన్ని ఉన్నా ముఖంలో కళ ఉట్టిపడాలంటే ఈ లక్ష్మీ కమ్మలను పెట్టుకుని చూడండి. సాక్షాత్తు అమ్మవారి రూపం పీఠం వేసుకుని కూర్చున్నట్లే అనిపిస్తాయి. ఈ బుట్టలు. బాగున్నాయి కదూ! ఓసారి ప్రయత్నించేయండి.













# పాలకూరతో పొంగనాలు..



**కావల్సినవి :** పాలకూర-2 కప్పులు (పేస్ట్ చెయ్యాలి), అటుకులు-పావు కప్పు (ఒకసారి కడిగేసుకుని, 2 లేదా 3 నిమిషాల పాటు.. కొద్దిగా మంచినీటిలో నానబెట్టి, గుజ్జులా చేసుకోవాలి). ఉప్మారవ్వ-ముప్పావుకప్పు, బియ్యప్పిండి-పావుకప్పు, మజ్జిగ-పావు కప్పుపైనే, శనగపప్పు-1 టేబుల్ స్పూన్, ఉప్పు, నూనె-సరిపడా.

**తయారీ విధానమిలా...** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో..పాలకూర గుజ్జు, ఉప్మారవ్వ, బియ్యపిండి, ఉప్పు, నానబెట్టిన అటుకులు గుజ్జు వేసుకుని..కొద్ది కొద్దిగా మజ్జిగ వేసుకుంటూ బాగా కలిపి.. 10 నిమిషాల పాటు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో రవ్వ, తగినంత ఉప్పు వేసుకుని.. మజ్జిగతో కాస్త జారుగా చేసుకోవాలి. ఇప్పుడు పొంగనాల పాన్‌లో ప్రతి గుంత లోనూ కొద్ది కొద్దిగా నూనె వేసుకుని.. అందులో రవ్వ మిశ్రమాన్ని వేసుకుని ఇరువైపు లా దోరగా వేయించుకోవాలి. టమోటో సాస్‌తో తింటే ఇవి భలే రుచిగా ఉంటాయి. ❑

# శాపంకాదు, ప్రవర్తనాలోపం

**ప్రశ్న :** నాదొక విచిత్ర పరిస్థితి. తెలిసిన విషయాలు కొన్ని గంటలు కూడ దాచుకోలేనిది. ఎంత పెద్ద రహస్యమైనా ఎవరో ఒకరికి చెప్పక పోతే మానసు అల్లకల్లోలమై పోతుంది. శరీరంఅంతా చమటపడుతుంది .గుండె వేగంగా కొట్టుకుంటుంది.కడుపులో నొప్పి ప్రారంభం అవుతుంది. వాంతులు విరేచనాలను ఆపడం ఎంత కష్టమో రహస్యాలు దాచడం నాకు అంత కష్టంగా ఉంది. ఇది అలవాటో లేక ఏదైనా మానసిక రుగ్మతో తెలియడంలేదు.దీనికి నా స్నేహితులు కూడా ఒక కారణం అనిపిస్తుంది. నేను చెప్పకూడదు అని భావించినా వారు ఒత్తిడి చేయడంలేదా అలగిపోవడం వల్ల చెప్పవలసి వస్తోంది. నేను చిన్న పిల్లలను కాదు. బాగాచదువుకుని మంచి ఉద్యోగం చేస్తున్నాను. నా వయస్సు 26 సంవత్సరాలు. విద్య, వివేకం, జ్ఞానం, సంస్కారం ఉన్న నేను ఈ బలహీనతలను జయించలేకపోవడం అశ్చర్యంగా ఉంది. ఈ సమస్య నుంచి బయటపడటానికి పలు ప్రయత్నాలు చేస్తున్నాను. రోజు కొద్ది సేపు దేవుని ప్రార్థిస్తున్నాను. క్రమం తప్పకుండా ధ్యానసాధన చేస్తున్నాను. అయినా నన్ను నేను నియంత్రించుకోలేకపోతున్నాను. దీనివల్ల కొన్ని సమస్యలు, కొందరికి నష్టాలు తలెత్తాయి.

నా స్నేహితురాలు ఒక అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్‌తో పాటు మరొక అబ్బాయితో సన్నిహితంగా ఉంటుంది. ఇద్దరిని కొద్దిరోజుల పాటు పరిశీలించి ఒకరిని ఎంపిక చేసుకుంటానని చెప్పింది. ఆ విషయం దాచుకోలేక ఇద్దరికి చెప్పేసాను. ఇది పెద్ద గొడవకు దారితీసింది. నా స్నేహితులు అందరూ నన్ను తప్పు పట్టారు. అలాగే ఆఫీసులో ఒకరి విషయాలు ఒకరికి చెప్పడం వల్ల తరచు సమస్యలు వస్తున్నాయి. దీంతో నాతో మాట్లాడాలంటే కొందరు భయపడుతున్నారు. నేను చిన్నప్పుడు విన్నమాటలు నా విషయంలో జరుగుతున్నది అనిపిస్తోంది. కుంతీదేవి కురుక్షేత్ర యుద్ధంలో పాండవులను చంపవద్దని ప్రాధేయపడటానికి తన రహస్య పుత్రుడు అయిన కర్ణుని వద్దకు వెళ్లింది. ఆ సందర్భంలో ఆయన ఆడవారినోటిలో రహస్యాలు దాగవని శాపం పెట్టాడు.రామాయణంలో బట్టలు ఉతికే వారి మాటలు విన్న గూడచారి ఆ విషయం దాచుకోలేక రామునికి చెప్పాడు. దీంతో ప్రజలు అనుమానిస్తున్నందున శ్రీరాముడు సీతాదేవిని అడవులకు పంపారు. ఇలాగే నాకు కూడా ఏదైనా శాపాలు ఎదురయ్యాయో అనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్య నుంచి బయట పడటానికి నాకు సరైన సలహా చెప్పండి.

**- ఒక సోదరి, నెల్లూరు.**



**జవాబు :** అమ్మా మీది శాపంకాదు ప్రవర్తనా లోపం. పూర్వం విజ్ఞానలేమి వల్ల ప్రతివిషయాన్ని పాపం పుణ్యం, శాపం, వరం అనేవారు. అప్పటిల్లో కథలు చెప్పేవారు కూడ గత జన్మ శాపం లేదా పుణ్యం అంటూ వృత్తాంతాలు రాసేవారు. ప్రకృతి సహజంగా జరిగే అంశాలకు, మానసిక ధోరణులు, ప్రవర్తనలకు కర్మ సిద్ధాంతాలు ఆపాదించి చెప్పేవారు. అయితే ఇప్పుడు వివిధ కోణాలలో శాస్త్రీయత విస్తరించింది. మనిషి వ్యక్తిత్వ నిర్మాణం, అలవాట్లు ఆలోచనలు, ప్రవర్తన తదితర అంశాలపై లోతుగా అధ్యయనాలు, పరిశోధనలు జరిగాయి. అలవాట్లు, భయాలు, వ్యసనాలు, ఫోభియాలు మనిషినిఎలా ఆవహిస్తాయో అర్థం చేసుకుంటున్నాము. అలాగే మానసిక రుగ్మతలు తలెత్తడానికి కారణాలు, పరిష్కారమార్గాలు తెలుసుకుంటున్నాము. కొన్ని సందర్భాలలో మాటలకు తగ్గని సమస్యలను మందులతో తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కోణంలో చాలా వరకు సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు సఫలీకృతులు అవుతున్నారు. అత్యంత సంక్లిష్టమైన రుగ్మతలను పూర్తిగా తగ్గించలేక పోయినా నియంత్రించగలుగుతున్నారు. ఇవన్నీ చదివి మీరు భయపడవలసిన పనిలేదు.



**డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు**

మీతోపాటు పాఠకులకు అవగాహనకోసం రాయవలసివచ్చింది. ఇక మీ విషయానికి వస్తే అలవాటుగా ఉన్న అంశం మీ ప్రవర్తనలో భాగమయ్యింది. సహజంగా ప్రతివారికి ఇతరుల విషయం తెలుసుకోవాలన్న ఆసక్తి ఉంటుంది. దీంతో ఇతరుల విషయాలు, సమస్యలు శ్రద్ధగా వింటుంటారు. దానిని మరికొందరితో పంచుకుంటుంటారు. ఈ నేపథ్యంలో ఇలా విషయాలు, తెలుసుకుని, సమాచారం అందించే వారికి ఎక్కువ సమయం కేటాయిస్తుంటారు. దీనితో తమకు తెలిసిన విషయం అందరికంటే ముందుగా చెప్పి, విలువ పెంచుకోవాలని కొందరికి అనిపిస్తుంది. నెమ్మదిగా అలవాటు చేసుకుంటారు. అది ప్రవర్తనలో భాగమవుతుంది. ఇప్పుడు సోషియల్ మీడియా, మీడియా వార్తా పత్రికలు కూడా సమాచారం సేకరించడం, అందించడంలో పోటీ పడుతున్న విషయం తెలిసిందే. రేటింగ్ కోసం విలువలు మరచి సంచనాలు సృష్టించేవారు ఉన్నారు. అలాగే రహస్యాలు లేదా ఇతరుల విషయాలు తెలుసుకుని అందరికి చెప్పడం కొందరికి అలవాటుగా మారుతుంది. రాజకీయాలలో కూడా ఇలాంటి వారు ఎక్కువగా ఉంటారు. మీలో ఈ అలవాటు తప్పన్న భావన కలగడంతో సంఘర్షణ ప్రారంభమయ్యింది. తప్పనితెలిసినా చెప్పకుండా ఉండలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో మానసిక ఆందోళన, ఒత్తిడి తలెత్తి చెమట పట్టడం కడుపునొప్పి రావడం జరుగుతున్నది. కాబట్టి స్వీయనియంత్రణ కోసం ప్రయత్నించండి. ఆలోచన తలెత్తినప్పుడు మనసును మరొక దానిపై మళ్లించేందుకు కృషి చేయండి. ఖాళీగా లేకుండా అభిరుచులపై దృష్టి పెట్టండి. వీలుకాకపోతే కౌన్సెలింగ్ తీసుకోండి. ❑

వ్యధ

# కలయో! వైష్ణవ మాయయో !

ఆధ్యాత్మికం

ఒకరోజు షిరిడీ సంస్థానం అధికారి పాఠక్ గారికి ఉన్నట్లుండి 600 మంది భక్తులు వస్తున్నారని వర్తమానం అందింది. కనీసం రూ.1,200/- కావాలి. ఉన్న డబ్బును అప్పటికే ట్రెజరీలో కట్టేశారు. ఏం చేయాలా అని అంతా ఆలోచిస్తున్నారు. అంతలోనే ఇద్దరు వ్యక్తులు పాఠక్ దగ్గరకు వచ్చి, మాది షిరిడి, ఈ పైకం రేపు వినియోగించండి అని ఇచ్చి గబ గబా వెళ్లిపోయారు. విచారిస్తే, ఆ వ్యక్తులు షిరిడీ వాసులు కానేకారు. సొమ్ము సమయానికి అందింది. మూడవ రోజున ఒక భక్తుడు పాఠక్‌తో సాయి అబ్దుల్ వచ్చి మీకు డబ్బు ఇచ్చినట్లు మూడు రోజుల క్రితం కల వచ్చింది అన్నాడు. మల్కీగ్రామ నివాసి వెంకటరావు. ఒకసారి ఆయన కూతురు ఆపదలో ఉంటే షిరిడీ పోదాము అనుకున్నాడు. కానీ వెళ్లటం కుదరలేదు. సరిగ్గా అప్పుడే ఆయనకు సాయిబాబా ఫొటో, ఊది వచ్చాయి షిరిడీ నుంచి. ఊది పెట్టుకుని సాయిబాబా ఫొటోకు నమస్కారం చేసుకున్నాడు వెంటరావు. ఇక వెంటకరావు కుమార్తెకు అదే సమయంలో బలమైన ప్రేరణ కలిగి, ఫలానా రోజున. ఫలానా సమయంలో సాయిబాబాకు పూజ చేసి, ఆశీస్సులు కోరావా? అని ఉత్తరం రాసింది. సరి చూసుకున్నాడు. అదే సమయంలో ఊది, సాయిబాబా ఫొటో రావటం, తాను ప్రార్థించటం జరిగింది. ఇక వెంకటరావుకు సాయిబాబాపై నమ్మకం ఎక్కువ కాసాగింది. ఒకసారి ఆయనకు ఉండె నొప్పి వచ్చింది. స్పృహతప్పి పడిపోయాడు కూడా. ఆ సమయంలో ఆయనకు సాయినాథుని దర్శనమైంది. సాయిబాబాయే కాదు మరిద్దరు సాయి సేవకులు కూడా కనిపించారు. ఆ ఇద్దరు సాయి సేవకులు వెంకటరావు కాళ్ళు పట్టసాగారు. వెంకటరావు వద్దంటే వద్దని ఆ ఇరువుని వారించసాగాడు. కానీ వారు అంగీకరించలేదు. కొంత సమయం తరువాత ఆ ముగ్గురు అదృశ్యులయారు. ఆయన 1918 ఈస్టర్ సెలవులకు (సుమారు ఇవి మార్చి చివరలో వస్తాయి) షిరిడీకి వెళ్లి సాయిబాబా దర్శనం చేసుకున్నాడు. అతని ఆశ్చర్యానికి అంతులేదు. కారణం ఆయన కాళ్ళను పట్టిన ఇద్దరు సేవకులు అక్కడ ఉన్నారు. కలయో? వైష్యమాయయో! అన్నట్లుంటాయి సాయీశనితో సంఘటనలు.



**- యం.పి.సాయినాథ్**



## భువనేశ్వరికి మహిళల సంఘీభావం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని చాగల్లు, పెద్దాపురంకు చెందిన వివిధవర్గాల మహిళలు కలిసి బుధవారం సంఘీభావం తెలిపారు. రాజమహేంద్రవరం, విద్యానగర్‌లోని క్యాంపు కార్యాలయంలో భువనేశ్వరిని కలిసి తమ మద్దతు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, మహిళల అభివృద్ధికి కృషిచేసిన చంద్రబాబుపట్ల ప్రభుత్వంకక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా తమ గ్రామాలలోని యువతకూడా శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారన్నారు. పార్టీ అధికారంలో ఉండి చంద్రబాబు అరెస్టు దాకా తమకు నిత్యం అండగా నిలుస్తున్న మహిళల రుణం తీర్చుకోలేనిది భువనేశ్వరిఅన్నారు. కేసులు పెడతామని పోలీసులు బెదిరిస్తున్నా ధైర్యంగా మహిళలు ముందుకువచ్చి చంద్రబాబు కోసం పోరాడుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా గోవిందరాజస్వామి పవిత్రోత్సవాలు, పూర్ణాహుతి



**తిరుపతి రవాణా, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** తిరుపతిలోని గోవిందరాజస్వామి వారి ఆలయంలో మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు బుధవారం సాయంత్రం పూర్ణాహుతితో ఘనంగా ముగియనున్నాయి. ఇందులో స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొల్పి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, పలురకాల పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు. రాత్రి 7.30 నుండి 9.30 గంటల వరకు ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు ఏపి శ్రీనివాస దీక్షితులు, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు ప్రారంభం



**తిరుపతి టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మ వారి ఆలయంలో పవిత్రోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు శ్రీ పద్మావతి అమ్మవారికి విశేష పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఉదయంసుప్రభాతంతో అమ్మవారిని మేల్కొల్పి సహస్రనా మార్చన నిర్వహించారు. ఉదయం 8.30 గంటలకు ఉత్స వర్లను ఆలయం నుండి యాగశాలకు వేంచేపు చేశారు. అనంతరం ద్వారతోరణ ధ్వజకుంభ ఆవాహనం, చక్రాది మండలపూజ, చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ఠ, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు శ్రీ కృష్ణస్వామి ముఖ మండపంలోఅమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేసారు. అనంతరం అమ్మవారికి విశేషం గా అలంకారం చేశారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం,ఆలయ డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో రమేష్,ఆలయ అర్చకులు బాబుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో కన్నుల పండుగగా భాగ్ సవారి

**తిరుమల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తిరుమలలో సంవత్సరంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు భాగ్ సవారి ఉత్సవం నిర్వ హించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీ అనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీ దేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలుకోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారు వారు అశ్వత్త వృక్షానికి బందిస్తాడు. అయితే స్వామి వారికి పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రవేశించి మాయమైపోతారు. అనంతరం అసంతాళ్వారులు తన భక్తిని పరిక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామి వారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీ నుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామి వారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తుని యొక్క భక్తికి మెచ్చి స్వామి వారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాలు మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయమిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఈ భాగ్‌సవారి ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామి వారు సాయంత్రం 4.30 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకుని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకు ముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురశై వారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్ సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, పేష్కార్ శ్రీవారి, పార్‌ఫతే దార్తులసీ ప్రసాద్, శ్రీ వారి భక్తులు పాల్గొన్నారు.

# ఉండవల్లి..ఊసరవెల్లిలా ఎందుకు మారావు!

### జగన్ అండ్ కో అక్రమాలపై ఎందుకు నోరు మెదపరు

### విధ్వంసకుడు చర్యల్లో భాగమై వ్యక్తిత్వం కోల్పోవద్దు

### టిడిపి సీనియర్ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ఉండవల్లి అరుణ్ కుమార్ బాగా చదువుకున్నారు.. నా కంటే ముందు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి, ఆయనను నేడు రాష్ట్ర ప్రజలు ఊసరవెల్లి అనే పరిస్థితి ఎందుకు వచ్చిందో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని టిడిపి సీనియర్ నేత మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని నారా లోకేష్ క్యాంపు కార్యాలయం వద్ద అయ్యన్న పాత్రుడు విలేఖరులతో మాట్లాడారు. చంద్రబాబు స్కిల్ కేసును సీబీఐతో విచారించాలని హైకోర్టులో ఉండవల్లి కేసు వేశారు. అసలు ఈ కేసులో ఏమైనా పస ఉందా ఆ కేసుకు సంబంధించిన ఒక్క ఆధారమైనా ఉందా డబ్బులు ఏదైనా చంద్రబాబు కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లోకి ఒక్కరూపాయి అయినా వెళ్లినట్లు ఆధారం ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబును బయట తిరగనివ్వకూడదనే దురుద్దేశ్యంతో జగన్ కుట్రలు పన్నుతుంటే దానికి ఉండవల్లి సహకరిస్తున్నారన్నారు. రాజానగరం ఆవ భూముల్లో కుంభకోణం జరిగితే ఒక్కసారి కూడా మాట్లాడలేదు. కత్తిపూడి జంక్షన్ వద్ద ఫారెస్ట్ భూముల్లో ఖనిజ సంపద దోచుకుంటుంటే ఒక్కసారి కూడా నోరెత్తలేదు. ల్యాటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వి దాన్ని భారతి సిమెంట్ కంపెనీలకు టిప్పర్లతో పోలీసుల కనుసన్నల్లో తోలుతుంటే ఒక్కసారి కూడా నోరెత్తలేదు. లక్షల టిడ్కో ఇళ్లను పేదలకు ఇవ్వకుండా జగన్మోహనరెడ్డి ఏడిపిస్తుంటే ఎందుకు నోరెత్తలేదు. మేధావిగా చెప్పుకుని తిరిగే నువ్వు తప్పుడు మనుషులకు సహకరించడం ఏంటని ప్రశ్నించారు.

**జగన్ అక్రమాలపై ప్రశ్నించలేరా?:** ఉండవల్లి రామోజీరావుపై ఎప్పటి నుండో పోరాటం చేస్తున్నాడు. కానీ రామోజీరావుపై ఈ రాష్ట్రంలో ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు. రామోజీరావు ఒక్కరికి కూడా అన్యాయం చేయలేదు. అగ్రిగోల్డ్ బాధితులు కొన్ని వేల మంది ఉన్నారు. వారి సమస్యలపై ఉండవల్లి ఒక్కసారి కూడా ఎందుకు నోరెత్తలేదు. ఉండవల్లి ముఖ్యమంత్రి డైరెక్షన్ లోనే మాట్లాడతాడా ..ఉండవల్లి మేధావా మేతావివా అని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. పోలీసులు జగన్ చుట్టూ తిరగడం తప్ప శాంతి భద్రతలు, యువత భవిష్యత్తు గురించి ఆలోచించడంలేదని అయ్యన్న పాత్రుడు దుయ్యబట్టారు.

**కుట్రదారులతో కుమ్మక్కు కావద్దు:** జగన్మోహనరెడ్డి మందు సీసాల్లో విషపూరితమైన మందు పోసి అమ్ముతుంటే మీకు కనబడటం లేదా ? 25 ఏళ్లకు ఏపీ మద్యంపై జగన్మోహనరెడ్డి అప్పులు తెస్తే ఇది కూడా మీకు కనబడలేదా, కలెక్టర్ కార్యాలయం మొదలు రైతు బజార్ మీద కూడా జగన్మోహనరెడ్డి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు. ఇలాంటి పరిస్థితులపై ఒక్కసార కూడా మేధావి ఉండవల్లి ఎందుకు నోరెత్తడం లేదు. ఉండవల్లి చేసే విశ్లేషణ నిష్పక్షపాతంగా చేయాలి తప్ప ఒక వర్గానికి కొమ్ముకాసేలా వ్యవహరించడం సరికాదు. ఉండవల్లి తన అనుభవాన్ని, మేధో శక్తిని రాష్ట్ర భవిష్యత్తు కోసం ఉపయోగించాలి. కుట్రదారులతో కుమ్మక్కై నిజాయితీని, వ్యక్తిత్వాన్ని కోల్పోవద్దు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న విధ్వంసకుడి చర్యల్లో ఉండవల్లి పాత్రదారుడు కావద్దని అయ్యన్న పాత్రుడు విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా గణనాథుని ధ్వజావరోహణం

### ఘనంగా ఏకాంతసేవ, వడాయత్తు ఉత్సవం

**కాణిపాకం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు బుధవారం ధ్వజావరోహణం, వడాయత్తు ఉత్సవం, ఏకాంతసేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈనెల 18 నుండి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా ఈనెల 19న ధ్వజారోహణంతో ప్రారంభమైన నవరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం జరిగిన ధ్వజావరోహణంతో ముగిసింది. ముందుగా ఉదయం ఆలయంలో త్రికాల స్నానం, వసంతోత్సవం కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అలాగే రాత్రి ధ్వజావరోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు నవరాత్రి ఉత్సవాల నిర్విఘ్నంగా నిర్వహించేందుకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ ఈనెల 19న ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించగా, తొమ్మిది రోజులు అనంతరం బుధవారం ధ్వజావరోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయదారులచే స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్థంభంపై ఎగుర వేసిన మూషికపటాన్ని శాస్త్రోక్తంగా పూజలు అనంతరం అవతనం గావించారు. ఈసందర్భంగా మూషిక పటానికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి వడాయత్తు ఉత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి వడలతో మాలవేసి, పెసరు పప్పు పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం వీటిని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. అనంతరం స్వామివారికి ఏకాంతసేవను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవాలను ద్విగుణీకృతం నిర్వహించారని ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఇన్‌చార్జి ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ తదితరులు కంకణ విసర్జన గావించారు. ఈకార్యక్రమంలో ఆలయఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి,సూపరింటెండెంట్లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాబు,సురేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# దక్షిణాది నుంచి బీహార్ మధ్య రాకపోకలు సాగించే ప్రత్యేక రైళ్లు డిసెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల నుంచి బీహార్‌ల మధ్య నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని డిసెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రతి సోమ, బుధవారాల్లో పాట్నా నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 03253 ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును డిసెంబర్ 06 వరకు పొడిగించారు. అలాగే, ప్రతిబుధవారం హైదరాబాద్ నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 07255 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 06 వరకు, ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ నుంచిపాట్నాకు బయల్దేరే నెంబర్ 07256 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 08 వరకు పొడిగించారు.

ప్రతి శనివారం బరౌనీ నుంచి కోయంబత్తూరుకు బయల్దేరే నెంబర్ 03357 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 09 వరకు, ప్రతి బుధ`వారం కోయంబత్తూరు నుంచి బరౌనీకు బయల్దేరే నెంబర్ 03358 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 13 వరకు ప్రతి గురువారం దాణాపూర్ నుంచి సికింద్రా బాద్‌కు బయల్దేరే నెంబర్ 03225 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 07 వరకు, ప్రతి ఆదివారం సికింద్రాబాద్ నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03226 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 10 వరకు పొడిగించారు. ప్రతి బుధవారం దాణాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03245 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 06 వరకు, ప్రతి శుక్రవారం బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03246 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 08 వరకు, ప్రతి ఆది, సోమ వారాల్లో దాణాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03251 ప్రత్యేక బైవీక్లీ ఎక్స్ ప్రెస్‌ను డిసెంబర్ 10 వరకు, ప్రతి మంగళవారం, బుధవారాల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03252 ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 12 వరకు పొడిగించారు. ప్రతి మంగళవారం దాణాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03259 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 05 వరకు, ప్రతి గురువారం బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్03260 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 07వరకు, ప్రతి గురువారం దాణాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03247 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 07 వరకు, ప్రతి శనివారం బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03248 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 09 వరకు, ప్రతి శుక్రవారం దాణాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03241 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 08 వరకు, ప్రతి ఆదివారం బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03242 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 10 వరకు పొడిగించారు.

# శ్రీ దుర్గామల్లేశ్వరుల పౌర్ణమి గిరి ప్రదక్షిణకు ఆహ్వానం

### స్వామి అమ్మవార్ల సేవలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కె.పళని స్వామి

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్ధం నగర విహారానికి కొండదిగి 29న వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరే రథయాత్ర గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కవేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుంది. కావున గిరి ప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**నిత్యాన్నదానానికి విరాళం :** దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడ నాగార్జున నగర్‌కు చెందిన బడిస లిహిర రు.1,30,000/-ల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. వారికి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థమై బుధవారం తమిళనాడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె.పళని స్వామి రాగా, ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.



నిత్యాన్నదాన పథకమునకు విరాళం అందిస్తున్న దాతలు, ఆశీర్వచన మండపంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళని స్వామి

# మణిపూర్‌లో రాజ్యమే హింసను ప్రేరేపిస్తోంది

### హక్కుల సంఘం సీనియర్ నేత ప్రొ.హరగోపాల్



మణిపూర్‌లో పర్యటించిన సందర్భంగా తీసిన ఫొటోలను ప్రదర్శిస్తున్న హరగోపాల్ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మణిపూర్‌లో రాజ్యమే హింసను ప్రేరేపిస్తోందని, హింసకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకుడు ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆరోపించారు. సమస్యలను పరిష్కారించాల్సిన ప్రభుత్వాలే హింసకు పూనుకున్నాయని, క్రిష్టియన్లు, హిందువుల మధ్య ఘర్షణలను సృష్టించాయని ఆరోపించారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో రాష్ట్ర పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ, రాజ్యాంగ వ్యవస్థలో సంక్షోభం నెలకొనడం వల్లనే మణిపూర్‌లో అల్లర్లకు కారణమని, మణిపూర్‌లో జరుగుతున్న దుర్మార్గాన్ని అర్థం చేసుకోవాలని, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఎడిటర్స్ గిల్డ్‌పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని హరగోపాల్ డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, జి.నారాయణరావు, సీనియర్ నాయకుడు డి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ మణిపూర్ మారణకాండకు కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాలు బాధ్యత వహించాలన్నారు. ప్రజల మధ్య వైరుధ్యాలను పరిష్కారించాల్సిన న్యాయ స్థానాలు మణిపూర్ ప్రజల మధ్య చిచ్చురేపుతున్నాయని ఆరోపించారు.



## ది డివైన్ హిస్టరీ ఆఫ్ శ్రీ అనంతాళ్వార్ ఆధ్యాత్మిక గ్రంథం ఆవిష్కరణ

**తిరుమల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ది హిందూ గ్రూప్ ఆఫ్ పబ్లికేషన్స్ వారు ముద్రించిన ది డివైన్ హిస్టరీ ఆఫ్ శ్రీ అనంతాళ్వాన్ అనే తమిళ పుస్తకాన్ని తిరుమల పెద్ద జీయర్ స్వామి చిన్న జీయర్ స్వామి కలిసి బుధవారం తిరుమలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పెద్దజీయర్ స్వామి మాట్లాడుతూ 1053-1138 మధ్య కాలంలో తిరుమల కొండపై నివసించిన శ్రీ వైష్ణవ భక్తగ్రేశుడు అనంతాళ్వార్ చరిత్రను ఈ గ్రంథం వెలుగులోకి తెస్తోందన్నారు. అనంతాళ్వాన్ తిరుమల పుణ్యక్షేత్రంలో పుష్ప కైంకర్యం ప్రారంభించారని, పూలతోటలను అభివృద్ధిచేసి, ప్రతి రోజు ఆలయానికి పూలమాలలు సమర్పించారని అన్నారు. అనంతాళ్వార్ తోటలో జరుపుకునే పవిత్రమైన బాగ్ సవారీ రోజున ఈ పుస్తకం విడుదల చేయబడిందని ఆయన చెప్పారు. ఈ పుస్తకాన్ని మొదట తెలుగులో హైదరాబాద్ భక్తుడైన పివి రామి రెడ్డి రాశారు. దీనిని తమిళంలో రాజి రఘునాథన్ అనువదించారు. ఈ కార్యక్రమంలో ది హిందూ బిజినెస్ లైన్ ఎడిటర్ రఘువీర్ శ్రీనివాసన్, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ అరనాల, స్పెషల్ పబ్లికేషన్స్ ఇన్‌చార్జి ఆర్. శ్రీనివాసన్, క్లస్టర్ హెడ్ ఎస్‌డిటి రావు పాల్గొన్నారు.

## నేడు తిరుపతిలో అనంత పద్మనాభ వ్రతం

**తిరుమల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమలలో సెప్టెంబరు 28వ తేదీన అనంత పద్మనాభ వ్రతాన్ని టిటిడీ ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఉదయం 6గంటలకు శ్రీ వారి సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా శ్రీ భూవరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి వారి పుష్కరిణిలో అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీ వారి సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామి పుష్కరిణిలో అభిషేకాదులు నిర్వహించి తిరిగి ఆలయానికి వేంచేపు చేస్తారు. కాగా అనంతుడు అనగా ఆదిశేషుడు. ఆదిశేషుడుపై అనంతపద్మనాభ స్వామి వారి అవతారంలో ఉన్న శ్రీ మహావిష్ణువును ప్రార్థిస్తూ గృహస్థులు సౌభాగ్యం కోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉందోఅదే విధంగా ఈయన మూర్తిగా శ్రీ అనంత పద్మ నాభస్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశ వ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వస్తారు. తిరుమలలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి,రథసప్తమి,ఆనంత పద్మనాభ వ్రతం పర్వదినాలలోమాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు.కార్యక్రమంలో టిటిడి ఉన్నతాధికారులు, అర్చకులు పాల్గొంటారు.

## జిపిఎస్ ఏకగ్రీవంగా ఆమోదం

>> కనీస సర్వీస్ చేసి ఉండాలన్నారు. సర్వీస్ మధ్యలో రాజీనామా చేస్తే పథకం వర్తించదన్నారు.క్రమశిక్షణా చర్యలు,బర్తరఫ్ వంటి సందర్భాల్లో పథకం వర్తించదన్నారు. జిపిఎస్‌తో ప్రభుత్వంపై రూ.2500 కోట్లు అదనపు భారం పడుతుందని తెలిపారు.ఆశా వర్కర్లుకు గతంలో రూ.3వేలు మాత్రమే ఇచ్చేవారన్నారు.ప్రస్తుతం తమ ప్రభుత్వంలో ఆశావర్కర్లకు జీతాలను రూ.10వేలకు పెంచామన్నారు.108 డ్రైవర్లుకు వేతానాలు పెంచామన్నారు.అంబులెన్స్‌లో పని చేసే ఇతర ఉద్యోగులకు వేతానాలు పెంచామన్నారు.ప్రతి విభాగంలో ఉద్యోగులకు న్యాయం చేస్తున్నామన్నారు. ప్రత్యేక సెలవులతో పాటుగా గతంలో ఉన్న వివిధ రకాల శెలవుల విస్తృతి,సదుపాయం పెంచామన్నారు.ఉద్యోగుల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు.ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రకటించారు.ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకుని వెళ్తున్నారు.ఉద్యోగులు ప్రభుత్వాన్ని అర్ధం చేసుకుంటున్నారన్నారు.సహకరిస్తున్నారన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 60 నుంచి 62కు పెంచామని గుర్తు చేసారు.జీపీఎస్ ఇప్పటికిప్పుడు తీసుకున్న నిర్ణయం కాదని స్పష్టం చేసారు..2014 నాటి నుంచి ఉద్యోగం చేస్తున్న వారందరిని రెగ్యులైజ్ చేస్తున్నామన్నారు.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసామన్నారు.విలీనంతో దాదాపు 53వేల మందికి ప్రయోజనం చేకూరిందన్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ బిల్లుకు ఆమోదం తెలిపిందనా న్నరు.

**విజయవాడలో అంబేద్కర్ విగ్రహా నిర్మాణంపై స్వల్పకాలిక చర్చ**

శాసనసభలో విజయవాడలో 125 అడుగులకుపైగా ఎత్తు నిర్మాణమవుతున్న అంబేద్కర్ విగ్రహం నిర్మాణంపై స్వల్పకాలిక చర్చ జరిగింది.చైతన్య ఉద్యమాలకు గడ్డ రాష్ట్రం నడిబొడ్డులో ఉన్న విజయవాడలో అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ఏర్పాటు సిఎం జగన్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.విగ్రహం నిర్మాణం పూర్తయ్యిందన్నారు.కన్వెన్షన్ హాలు నిర్మాణం పనులు,ఉద్యానం ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. ప్రపంచ స్థాయి అధ్యయన కేంద్రం ఇక్కడ ఉంటుందన్నారు.పర్యాటకులను విశేషంగా ఆకర్షించే దిశలో అంబేద్కర్ మైదానం తీర్చిదిద్దపడుతుందన్నారు.విజయవాడను విశ్వనగరం చేస్తుందన్నారు. నవంబర్26 రాజ్యాంగ దినోత్సవం రోజు ఈ విగ్రహాన్ని సిఎం జగన్ ఆవిష్కరి స్తారని తెలిపారు.ఎంఎల్ఎలు సుధాకర్‌బాబు,మొండితోక జగన్మోహనరావు తదితరులు చర్చలో పాల్గొన్నారు.

**విద్యారంగంలో పెనుమార్పులు,పేద విద్యార్థులకు ఊతం**

విద్యారంగంపై అసెంబ్లీలో కొద్ది సేపు ప్రస్తావన కొనసాగింది.ఈ సందర్భంగా విద్యామంత్రి బొత్ససత్యనారాయణ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అమెరికాలో ఐక్యరాజ్యసమితితో పాటు పలు విశ్వవిద్యాలయాల సదస్సులో ఎవ్వరికీ తీసిపోని రీతిలో ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడుతున్నారంటే అది సిఎం జగన్ తీసుకుని వచ్చిన విద్యాసంస్కరణవలన సాధ్యమైందన్నారు. పర్యాటక శాఖలో ప్రగతి గురించి మంత్రి రోజా, బిసి వర్గాల సంక్షేమం గురించి మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల్‌కృష్ణ(వేణు), జోగి రమేష్‌లు మాట్లాడారు,మైనార్టీ సంక్షేమంపై ఉపముఖ్యమంత్రి అంజాద్‌భాషా మాట్లాడారు. శాసనసభ్యులు కొఠారు అబ్బుయ్య చౌదరి తదితరులు మాట్లాడారు. వైద్య రంగంలోని సంస్కరణలను గురించి ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని వివరించారు.పౌరసరఫరా వ్యవస్థలో సంస్కరణలను గురించి సంబంధిత శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలను గురించి ఉపముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు వివరించారు.

# బిసిలకు కాంగ్రెస్ 60 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

### మాణిక్‌రావు ఠాక్రేకు జాజుల వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు 60 సీట్లు కేటాయిం చాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను కోరారు. ఈమేరకు బుధవారం పలువురు బిసిసంఘాల ప్రతి నిధులతో కలిసి గాంధీభవన్‌లో ఠాక్రేతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో బిసివాదం బలంగా ఉన్న నియోజవర్గాలు, అభ్యర్థుల బలా బలాలపై ఠాక్రేకు వివరించారు.

అనంతరం శ్రీని వాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రేస్‌పార్టీ బిసిలకు 60 సీట్లు కేటాయిం చడంతోపాటు కర్ణాటక తర హాలో ఇక్కడ కూడా బిసి మఖ్యమంత్రిని చేయా లన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ చేసిన ఉదయ్ పూర్ డిక్లరేషన్‌ను తెలంగాణలో కచ్చి తంగా అమలు చేయాలని ప్రతి ఉమ్మడి జిల్లాను యూని ట్‌గా తీసుకుని టికెట్లు కేటాయించాలన్నారు.



బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మధుయాష్కి

# హైకోర్టు తీర్పు చరిత్రాత్మకం

## రాష్ట్రంలో 12సార్లు ప్రశ్నపత్రాలు లీకు

### రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ హైకోర్టు గ్రూప్ 1 పరీక్ష రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని తెలంగాణ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మాజీ ఎంపి మధుయాష్కీ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ కెటిఆర్ యువత జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికి 12 సార్లు పరీక్షా పత్రాలు లీక్ చేశారని అన్నారు. యువతను ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వయోపరిమితి సడలించాలని ఆయన కోరారు. కెసిఆర్ కెటిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పై సిబిఐ దర్యాప్తుకు ప్రభుత్వం ఎందుకు వెనకాడుతుందని ప్రశ్నించారు. అక్రమాలు నిగ్గుతేల్చాలంటే వెంటనే సిబిఐతో విచారణ జరిపించాలి. టిఎస్‌పిఎస్‌సి స్వతంత్రప్రతిపత్తి కలిగిన సంస్థను జేబు సంస్థగా కెసిఆర్ మార్చినాడని ఆరోపించారు.

# విభజన హామీలపై పిఎం మోడీని ఎందుకు ప్రశ్నించడం లేదు?

## పిఎం వచ్చిన ప్రతిసారి మొహాలు ఎందుకు చాటేశారు?

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రధాని అడుగు పెట్టే అర్హత లేదంటున్న ఈ బందిపోట్లకు ఎదురెళ్లి మోడీని నిలదీసే దమ్ముమాత్రం లేదంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవాచేశారు. ఈయన అడుగడు, ఆయన ఇవ్వడు 10 సంవత్సరాలుగా ఇదే తంతు అని అన్నారు. నిజంగా దొరకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమైతే, ఐదు సంవత్సరాలలో మోడి వచ్చిన ప్రతిసారి మొహాలు ఎందుకు చాటేశారన్నారు. విభజన హామీల సంగతి ఏంటని ఎందుకు ప్రశ్నించారు. తెలంగాణ దక్కాల్సిన నిధులపై ఎందుకు నిలదీయలేదన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అనుమతులపై చేసిన పోరాటం ఎక్కడ అన్నారు. కేంద్రం ఇస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాల్లో రాష్ట్రవాటా ఏదని అడిగారా? బయ్యారం స్టీల్ ప్యాక్టరీ, ములుగు గిరిజన విశ్వవిద్యాలయం, ఖాజీపేట కోచ్ ప్యాక్టరీల సంగతిపై పోరాటం చేశారా అంటూ ప్రశ్నించారు. యేటా బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి ఇస్తుంటే, మీ ఎంపిలు చేతకాని దద్దమ్మలు కాలేదా అన్నారు. గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ ఇదే బిజెపి రాష్ట్ర సమితి దోస్తానా అన్నారు. దొరకు కుటుంబ క్షేమంపై ఆరాటం తప్ప రాష్ట్ర ప్రజల సంక్షేమంపై సోయి లేదన్నారు. కేసుల నుంచి తప్పించుకునేందుకు మోడి వద్ద మోకరిల్లి, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టిన ఈ కెసిఆర్ అండ్ కో కు రాష్ట్రంలో ఉండే అర్హత లేదన్నారు.



# ఎస్టీలకు జనరల్ సీట్లలో 8 నియోజకవర్గాలు కేటాయించాలి

## మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** గిరిజనలకు రాజకీయాధికారం లభించాలంటే జనరల్ స్థానాల్లో 8 సీట్లు కేటాయించాలని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, నల్లగొండ డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఢిల్లీకి వెళ్ళి ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను సోనియాగాంధీని కలుస్తామని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే 53 నియోజకవర్గాల్లో గిరిజన ఓట్లు కూడా కీలకమని ఆయన తెలిపారు. లంబాడా సామాజిక వర్గంకు జనరల్ స్థానాల్లో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించాలని కోరారు. మిర్యాలగూడలో శంకర్‌నాయక్ ఇస్తే సులభంగా గెలవడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.మిర్యాలగూడ మమబూబ్‌బాద్, డోర్నకల్, ఇల్లందు, వైరా, ఖనాపూర్, దేవరకొండ, బోథ్, ఆసిఫాబాద్, ములుగు, భద్రాచలం, అశ్వారావుపేట, పినపాక వైరా డోర్నకల్ దేవరకొండ లంబాడాలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ 50వేల ఓట్లు లంబాడ సామాజిక వర్గం ఓట్లు మిర్యాలగూడలో వున్నాయని తెలిపారు.

# హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కెసిఆరే

## గవర్నర్‌ను అడ్డంపెట్టుకొని బిజెపి గలీజ్ రాజకీయాలు

## కేంద్రీయ విద్యాలయాల కేటాయింపులో తెలంగాణకు మొండి చెయ్యి

## తాండూరులో రెండోసారి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డినే

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

## రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**తాండూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరే అని వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాం దూరులో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా మంత్రులు హరీశ్‌రావు, పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. విలియమూన్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరే అని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రహ్మాండంగా పనిచేస్తున్నదని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం రాష్ట్రంలో గవర్నర్‌ను అడ్డం పెట్టుకొని గలీజ్ రాజకీయాలు చేస్తున్నదని విమర్శిం చారు. దేశాన్ని కాంగ్రెస్ పార్టీ 6 యేళ్లు, బిజెపి 15ఏళ్లు పాలించిందని.. కానీ ఈరోజు దేశంలోనే తెలంగాణ పాలన అద్భుతంగా ఉందన్నారు. ఈరోజు దేశం మొత్తం కేసీఆర్ పాలన కావాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి 8కేంద్రీయ విద్యాలయాలను కేటాయించి తెలంగాణ మెండిచేయి చూపించిందని మండిపడ్డారు. ఈ విషయంపె బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

తెలంగాణలో బీజేపీ లేచేది లేదు... కాంగ్రెస్ వచ్చేదీ లేదని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎవరు ఔనన్నా.. కాదన్నా హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరే అని అన్నారు. కేసీఆరే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తారని తెలిపారు. తాండూరులో రోహిత్ రెడ్డిని రెందోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలిపారు. మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి సహకారంతో మరోసారి రోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని అన్నారు. మరోవైపు రూ. 40కోట్లు కోట్‌పల్లి ఆధునీకరణకు సంబంధించిన ఫైల్ ఫైనాన్స్‌లో ఉందని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే తప్పకుండా ఫైలను క్లీయర్ చేపిస్తానని మంత్రి హామి ఇచ్చారు. అంతకుముందు మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. 9ఏళ్ల టీఆర్ఎస్ పాలనలో తాండూరుకు రూ. కోట్లాది నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. ఎంపి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాలలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అడ్డువేస్తుందని విమర్శించారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతానికి అడగగానే కోట్లాది నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు, మంత్రులు కటీఆర్, హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎదురుదాడులు

## తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క గ్రూప్-1 పరీక్ష నిర్వహించడం చేతకాదు

### బిజెపి రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్



**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క గ్రూప్ 1 పరీక్ష నిర్వహించడం చేతకావడం లేదని బిజెపి రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ కుటుంబం ప్రస్టేషన్ ఒకరిని మించి ఒకరు ఏది పడితే అది మాట్లాడుతున్నారన్నారు. ప్రధాని, బిజెపి మీద కెసిఆర్ కుటుంబం అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపై ఎదురుదాడి చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజల్లో బిజెపిపై వ్యతిరేక భావన కలిగించేందుకు బిఆర్ఎస్ కుట్ర చేస్తుందన్నారు. 1200 మంది ప్రాణాలు ఆ నాటి ప్రభుత్వం బలి తీసుకుందన్నారు. 1200 మంది ప్రాణాలు పోవడానికి కాంగ్రెస్ కారణం కాదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో పోటీ పడి కెటిఆర్ విమర్శిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌ను విమర్శిస్తే కెటిఆర్‌కు ఎందుకు బాధ అవుతుందన్నారు. 575 టిఎంసిలు రావాల్సి ఉంటే 299 టిఎంపిసలకు కెసిఆర్ అంగీకరించింది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. పాలమూరు ప్రజలను మోసం చేసిన మీరు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ప్రాజెక్టులను అడ్డంపెట్టుకుని కెసిఆర్ కుటుంబం కోట్లు గడిస్తుందన్నారు. రాష్ట్రంలో లీకులు, లిక్కర్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. బిజెపి బిసి వ్యతిరేక పార్టీ అని కవిత విమర్శిస్తే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. బిజెపి బిసిని దేశానికి ప్రధానిని చేసింది, బిఆర్ఎస్ బిసిల ముఖ్యమంత్రి చేసే దమ్ముందా అంటూ ప్రశ్నించారు. రాజకీయంగా ఎదిగేందుకు ఎన్‌టిఆర్ బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే బిఆర్ఎస్ గండికొట్టిందన్నారు. 34శాతం ఉన్న రిజర్వేషన్లు 24 శాతానికి కుదించింది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు మోడి వస్తుంటే బిఆర్ఎస్ నేతలు జీర్ణియించుకోలేకపోతున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు ప్రధానికి క్షమాపణ చెప్పాలా? ఈ విషయాన్ని మంత్రి కెటిఆర్ సమాధానం చెప్పాలన్నారు. బిజెపినీ ఎవ్వరూ వీడరు, ఎవరైనా పోయిన పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు.

# తొమ్మిదేళ్ల క్రితం ఇంట్లో నుంచి పారిపోయిన బాలుని గుర్తింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** మిస్సింగ్ కేసులను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్న మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలోని యాంటి హ్యూమన్ ట్రాఫికిం గ్ యూనిట్ (ఎహెచ్‌టియు) తొమ్మిదేళ్ల క్రితం కనిపించకుండా పోయిన 15 ఏళ్ల బాలుడి ఆచూకిని మంగళవారం నాడు గుర్తించింది. దీనికి సంబంధించిన వివరాలను మహిళా భద్రత విభాగం అదనపు డిజి శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. బెంగాల్‌లోని హౌరాకు చెందిన సబ్యసాచి దాస్ హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద ఓ నగల వ్యాపారి వద్ద పనిచేసేవాడు. 2014 జూలై నెల 26వ తేదీన 15 ఏళ్ల వయస్సులో అతను హైదరాబాద్‌లోని ఇంటి నుంచి కనిపించకుండా పోయాడు. దీనిపై అతను పనిచేసే దుకానం యజమానితో పాటు తండ్రి కలిసి చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు ఆ తరువాత సిఐడి ఎహెచ్‌టియు విభాగానికి బది లీ అయ్యింది. దాస్ కనిపించకుండా పోయిన కేసును సిఐడి ఎహెచ్‌టియు తొమ్మిదేళ్లుగా విచారించసాగింది. ఈ క్రమంలో అతని ఫోటోను, ఎదిగిన తరువాత ఎలా వు ంటాడనే దానిపై కంప్యూటర్ ద్వారా రూపొందించిన ఫోటోలను మ్యాచింగ్ చేశారు. అనంతరం అతని సెల్‌ఫోన్ సహా ఇతర అంశాలపై దృష్టిసారించారు. అయినప్పటికీ పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. అయితే కొన్ని రోజుల క్రితం దాస్ తన ఆధార్‌కార్డును అప్‌డేట్ చేసుకున్నాడు. ఈ సమాచారం ఢిల్లీలోని ఆధార్‌కార్డు ప్రధాన కేంద్రానికి వెళ్లింది. దీనికి సంబంధించిన సమాచారం ఎహెచ్‌టియుకు అందింది. దీనిద్వారా రంగంలో దిగిన ఎహెచ్‌టియు ఇన్‌స్పెక్టర్ ముత్యాలు, ఎస్ఐ హరీష్ సహా వారి బృందం విచారణ చేయగా దాస్ ఒడిషా లోని కటక్‌లో ఓ లాడ్జిలో పనిచేస్తున్నట్లు తేలింది, అనంతరం ఎహెచ్‌టియు బృందం మంగళవారం అక్కడికి వెళ్లి దాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. తనకు చదువుకోవాలని వుందని, అయితే తన తల్లిదండ్రులు పనిచేయాలని ఒత్తిడి చేయడంతో విధిలేక పారిపోయానని, ఇప్పుడు తాను డిగ్రీ చదువుతున్నానని, ఉద్యోగం కూడా చేస్తున్నానని దాస్ చెప్పాడు. అయితే దాస్‌ను అదుపులో తీసుకున్న ఎహెచ్‌టియు బృందం అతన్ని హైద రాబాద్‌కు తర లించి అతని సోదరులకు అప్పగించారు. దీంతో తొమ్మిదేళ్ల క్రితం నమోదైన మిస్సింగ్ కేసును మూసివేశారు.



ఎహెచ్‌టియు బృందం కాపాడిన వ్యక్తి (మధ్యలో వున్న వ్యక్తి)

# అక్టోబరు 28న సింగరేణి ఎన్నికలు

## 6, 7 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ

## ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘానికి ఎట్టకేలకు ఎన్నికల తేదీ ఖరారైంది. అక్టోబరు 28వ తేదీన గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరగనున్నాయి.ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తునన సింగరేణి యాజమాన్యం మరోసారి ఆ ప్రయత్నం చేసినా కోర్టు అందుకు అంగీకరించకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో యాజమాన్యం ఎన్నికల ప్రక్రియకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు బుధవారం ఎన్నికల నోటిఫికేషన్‌ను కార్మిక అధికారులు విడుదల చేశారు. అక్టోబరు 6, 7 తేదీల్లో నామినేషన్ల స్వీకరణకు అవకాశం కల్పించారు. తదుపరి 9వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 10వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుంది. అనంతరం ఎన్నికల రంగంలో ఉన్న కార్మిక సంఘాలకు 10వ తేదీనే గుర్తులను కేటాయించనున్నారు. 28వ తేదీన పోలింగ్ నిర్వహించి అదే రోజు రాత్రి 7 గంటలకు కౌంటింగ్‌ను నిర్వహించనున్నారు. కాగా సింగరేణి కాలరీస్‌లోని గుర్తిపు సంఘానికి 2019 సంవత్సరంలో కాలపరిమితి ముగిసింది. అయితే సింగరేణి యాజమాన్యం ఎన్నికలు నిర్వహించకుండా ఏదో ఒక కారణంతో వాయిదా వేస్తూ వస్తోంది. ఇందుకు కరోనా వైరస్ మహమ్మారి, భారీ వర్షాలు, బొగ్గు కొరత తదితర అంశాలను చూపిస్తూ పలుమార్లు వాయిదా మీద వాయిదాలు వేస్తోంది. ఈ నేపథ్యంలో సింగరేణిలో గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరపాలని హైకోర్టులో పిటీషన్ దాఖలు అయింది. ఈ విషయమై జరిగిన విచారణలో సైతం సింగరేణి యాజమాన్యం ఎన్నికలను వాయిదా వేయాలని వాదించింది. వాద ప్రతివాదనలు విన్న ధర్మాసనం అక్టోబరు నెలలో ఎన్నికలు జరపాల్సిందేనని కార్మిక శాఖ, సింగరేఇ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కార్మిక అధికారులు ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.



# తెలంగాణ అస్తిత్వం నిలిపిన కొండా లక్ష్మణ్‌బాపూజీ

## సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ అస్థిత్వం నిలిపిన మహనీయుడు కొండా లక్ష్మన్ బాపూజి అని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క కొనియాడుతూ నివాళ్ళు అర్పించారు. బుధవారం గాంధీభవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజి 108 జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు రవికుమార్ నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. ముస్నారవికుమార్, వంశీచందర్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సంగిశెట్టి జగదీశ్వర రావు, బలరామ్‌నాయక్, వరలక్ష్మీ, అంకం శ్రీనివాస్, సంగిశెట్టి సత్య సాయి బాబు, బిక్షపతి చంద్రశేఖర్, వెంకటేశం, వంశి తదితరుల పాల్గొన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ లక్ష్మణ్ స్పూర్తితో చేతి వృత్తుల పనివారి ఆర్థిక స్వావలంభనకు కృషిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# కొత్త మనోహర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపలకు పాల్పడుతున్న కొత్త మనోహర్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీచేశారని రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లు అమ్ముకుంటున్నారనని నిరాధార ఆరోపణలు బహిరంగ ప్రకటనలు చేస్తూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా మనోహర్‌రెడ్డి వ్యహరిస్తున్నారని సస్పెన్షన్ లేఖలో మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మనోహర్ రెడ్డి సీనియర్ నాయకుల అవినీతిపై పార్టీ ప్రతిష్ఠ దెబ్బతీసేలా బహిరంగంగా ఎవరు చేసినా కఠిన చర్యలు తప్పవని మహేష్ హెచ్చరించారు. ఏదైనా ఆరోపణలు సమస్యలు వుంటే ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావుఠాక్రే దృష్టికి తీసుకొని రావాలని మీడియాలో మాట్లాడకూడదని రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి సూచించారు.

# కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకుకు అవార్డు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్, కోపరేటివ్ ట్రెనింగ్ ఇన్ఫర్మేషన్ ఆఫ్ టెస్కాబ్‌లకు 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఉత్తమ పనితీరు కనపరచినందుకు అవార్డులు అందుకున్నాయి. అలాగే కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) ఆల్ రౌండ్ పనితీరుకు గాను 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు గాను నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎస్‌సిఒబి) మొదటి, రెండవ ఉత్తమ అవార్డులను పొందింది. జైపూర్‌లో జరిగినిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి లాల్‌చంద్ కటారియా కరీంనగర్ డీసీసీబీ సీఈఓ సత్యనారాయణరావుకు అవార్డులను ప్రదానం చేశారు. అంతేకాకుండా దేశంలోని 95 వేల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉండగా, తెలంగాణలోని చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉత్తమ పనితీరు కనపరచినందుకు అవార్డును సొందంత చేసుకుంది. ఈ అవార్డును చొప్పదండి సహకార సంఘం ప్రెసిడెంట్ మల్లారెడ్డి అందుకున్నారు.

# బిఆర్ఎస్‌తోనే మల్కాజిగిరి అభివృద్ధి

## కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

**మల్కాజిగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మల్కాజిగిరి అసెంబ్లీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ దక్కించుకోవడం కోసం తన బలాన్ని నిరూపించుకునేందుకు బల ప్రదర్శనగా భారీ జన సందోహంతో నిండిన ర్యాలీతో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి మల్కాజిగిరి చౌరస్తాలో భారీబహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఆనంద్ బాగ్ చౌరస్తా నుంచి మల్కాజిగిరి చౌరస్తావరకు బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. పార్టీలో క్రమశిక్షణ లోపించిన వ్యక్తులను పార్టీ వేటు వేస్తుందని ఎంతోమందికి పార్టీ వేటు వేసిందన్నారు మల్కాజిగిరి ఎంపీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి ఒక రోజు కూడా మల్కాజిగిరి ప్రజలకు ముఖం చూపలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ లేకుంటే ఊరుకునేది లేదని నాటి పొంగులేటి వివేక్ వెంకటస్వామి, ఎంపీ జితేందర్‌రెడ్డి లాంటి వారిపైనే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. నవంబర్ 16న ఆసరా పెన్షన్లను దళిత బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలకు అమలు చేస్తున్నాయని ఆయన తెలిపారు.



విజయకేతనం చూపిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి



కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పిస్తున్న వి.శ్రీనివాస్‌గౌడ్, వకుళాభరణం, ఎల్.రమణ, ప్రభాకర్‌రావు, కందగట్లస్వామి తదితరులు

# చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పిస్తేనే బడుగువర్గాలకు న్యాయం

- సాంస్కృతిక, పర్యాటక, క్రీడా శాఖల శ్రీనివాస్‌గౌడ్
- వైభవంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి మహోత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** నేటి ఆధునిక సాంకేతికయుగంలో ఏకులానికైనా విద్యతోనే అభ్యున్నతి, హక్కుల సాధన, రాజ్యాధికారం, సమస్యల పరిష్కారం సాధించగలవని స్పష్టం చేసిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ చట్టసభల్లో మహిళల రిజర్వేషన్లు పొందినట్లే దేశవ్యాప్తంగా జనగణన జరిపి వెనుకబడిన తరగతుల జనాభా ప్రాతిపదిక చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే అట్టడుగు వర్గాలకు న్యాయం చేకూరి సర్వతోముఖాభివృద్ధి చెందగలరని స్పష్టం చేశారు. బాపూజీ బిసిల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, న్యాయమైన రిజరేషన్ల కోసం జీవితాంతం పోరాడారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహారదీక్ష చేశారని, మంత్రి పదవిని త్యజించి బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్డారంటూ ఆయనకు ఘననివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, చేనేత జౌళిశాఖ, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఆహ్వాన కమిటీ 2023 సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఆత్మీయ అతిథులు ఆహ్వాన కమిటీ గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, తెలంగాణ పద్మశాలి సంఘం ఛైర్మన్ మచ్చ ప్రభాకర్‌రావు, కందగట్ల స్వామి, గూడూరు ప్రవీణ్, శివశంకర్, ఎ.భాస్కర్, బి.తిరుపతి, జి.యాదగిరి, వనం దుశ్యంతల, ప్రత్యేక ఆహ్వానితులు టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గెల్లి శ్రీనివాసయాదవ్, బిసి కమిషన్ సభ్యులు సిహెచ్.ఉపేంద్ర, శుభప్రద పటేల్, కె.కిషోర్‌గౌడ్, మార్కండేయులు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు.

డా. వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ జీవించినంతకాలం బిసిలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయరంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, ప్రయోజనాలు కల్పించాలని పోరాటం చేసిన మహనీయుడని, ఆయన జీవితమే ఆదర్శసందేశమని పేర్కొన్నారు. బిసిల న్యాయపరమైన సమస్యలు పరిష్కరింపబడేలా కృషిచేసి బిసి రిజర్వేషన్లను అమలుకు కృషి అనితరసాధ్యమన్నారు. చేనేతవర్గాల అభ్యున్నతికి విశేషంగా పనిచేశారని, ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షదాయకమని, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# ఆసీస్ చేతిలో భారత్ చిత్తు!

## రీఎంట్రీలో మ్యాక్సీ మాయ, తేలిపోయిన మిడిలార్డర్

**రాజ్‌కోట్:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత బ్యాటింగ్ విభాగం తేలిపోయింది. రాజ్‌కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగా 66 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. గాయం నుంచి తిరిగొచ్చి తొలి మ్యాచ్ ఆడుతున్న ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ బ్యాటుతో తేలిపోయినా, బంతితో చెలరేగాడు. ఏకంగా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. స్పెషలిస్ట్ ఓపెనర్ లేని టీంలో వాషింగ్టన్ సుందర్‌తో కలిసి రోహితశర్మ ఇన్నింగ్స్ ఆరంభించాడు. అయితే వాషింగ్టన్ పెద్దగా ఆకట్టుకోలేదు. మొత్తం 30 బంతుల్లో కేవలం 18 పరుగులే చేసి మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. రోహిత్ 81 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన కోహ్లి కూడా చూడచక్కని షాట్లతో రాణించాడు. రోహిత్‌పై ఒత్తిడి తగ్గించేందుకు తను బౌండరీల కోసం ప్రయత్నించాడు. అయితే మాక్స్‌వెల్ బౌలింగ్‌లో స్ట్రెయిట్ షాట్ ఆడబోయిన రోహిత్ అవుటయ్యాడు. మాక్స్‌వెల్ అందుకున్న షాకింగ్ క్యాచ్‌తో అతను పెవిలియన్ చేరాడు. దీంతో ఇన్నింగ్స్ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విరాట్ కోహ్లిపై పడింది. అప్పటికే భారత్ చేయాల్సిన రన్‌రేట్ పెరిగిపోతోంది. దీంతో ఇన్నింగ్స్ వేగం పెంచేందుకు ప్రయత్నించిన కోహ్లి మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో బౌండరీలకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో మ్యాక్సీ వేసిన బంతిని పుల్ చేయబోగా ఎడ్జ్ తీసుకున్న బంతిని స్టీవ్ స్మిత్ పట్టేశాడు. దీంతో కోహ్లి కూడా అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో ఎవరూ కూడా పెద్దగా రాణించలేదు. శ్రేయాస్ అయ్యర్ ఫర్వాలేదనిపించగా కెఎల్‌రాహుల్ పెద్దగా ఆకట్టుకోలేదు. సూర్యకుమార్ యాదవ్ కీలకమైన సమయంలో విఫలమయ్యాడు. చివర్లో రవీంద్రజడేజా పెద్దగా ప్రభావం చూపలేదు. ఇక చివర్లో ఆసీస్ బౌలర్లు పుంజుకోవడంతో భారత బ్యాటర్లు తేలిపోయారు. మ్యాక్స్‌వెల్ ఏకంగా నాలుగు వికెట్లతో చెలరేగాడు. జోష్ హాజిల్‌వుడ్ రెండు వికెట్లు తీయగా, ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్, తన్వీర్ సంఘా తలో వికెట్ తీసుకున్నారు. దీంతో భారత జట్టు 49.4 ఓవర్లలో కేవలం 286 పరుగులే చేయగలిగింది. భారత్‌ను 66 పరుగులతో ఆసీస్ ఓడించింది. అయితే ఇప్పటికే రెండు మ్యాచ్‌లు గెలిచిన భారత్ ఈ సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకుంది.

## అఫ్ఘానిస్థాన్ పేసర్ నవీన్ ఉల్ హక్ సంచలన నిర్ణయం



**కాబూల్:** ఆఫ్ఘనిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 2023 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ నుంచి వైదొలుగుతానని తెలిపాడు. గాయాల బారిన పడకుండా కెరీర్‌ను ప్రొలాంగ్ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించాడు. వన్డేలకు గుడ్‌బై చెప్పినా పొట్టి క్రికెట్‌కు అందుబాటులో ఉంటానని అన్నాడు. 2016లో ఆఫ్ఘనిస్తాన్ తరఫున వన్డేల్లో ఆరంగేట్రం చేసిన నవీన్ 2021లో తన చివరి వన్డే ఆడాడు. కెరీర్‌లో కేవలం 7 వన్డేలు మాత్రమే ఆడిన నవీన్ 24 ఏళ్ల వయసులోనే రిటైర్మెంట్ నిర్ణయం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. నవీన్ తన వన్డే కెరీర్‌లో 14 వికెట్లు పడగొట్టాడు. అతని అత్యుత్తమ గణాంకాలు 4,42గా ఉన్నాయి. నవీన్ ఐపిఎల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ ఫ్రాంచైజీ లీగ్‌ల్లో పాల్గొంటున్నాడు. ఐపిఎల్ 2023లో కోహ్లితో గొడవతో నవీన్ ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ జట్టులో రషీద్‌ఖాన్ తర్వాత అంతటి పాపులారిటీ ఉన్న నవీన్ ఫ్రాంచైజీ క్రికెట్ కోసం తన అంతర్జాతీయ కెరీర్‌ను వదులుకున్నాడు. ఇదిలా ఉంటే ఆఫ్ఘనిస్తాన్ జట్టు తమ రెండో వరల్డ్‌కప్ ఆడేందుకు నిన్ననే భారత్‌కు వచ్చింది. వార్మప్‌గేమ్ కోసం ఆఫ్ఘన్‌క్రికెటర్లు త్రివేండ్రంలో ల్యాండయ్యారు. తమ తొలి వరల్డ్‌కప్‌లో లీగ్‌స్టేజ్ దాటలేని ఆఫ్ఘన్ టీమ్ ఈసారి అగ్రశ్రేణి జట్లకు షాక్ ఇచ్చి సంచనాలు క్రియేట్ చేయాలని భావిస్తుంది. ఆఫ్ఘన్ జట్టులో నవీన్, రషీద్‌ఖాన్, మొహ్మద్ నబీ, రహ్మనుల్లా గుర్బాజ్, ముజీబ్ ఉర్ రెహ్మన్ లాంటి స్టార్ క్రికెటర్లు ఉన్నారు.

## ఎవర్ని సెలెక్ట్ చేయాలో మీరు చెప్తారా?

### జర్నలిస్టులపై మండిపడిన బాబర్ ఆజమ్!

**ఇస్లామాబాద్:** భారత్‌లో జరిగే వరల్డ్‌కప్ కోసం అన్ని జట్లు వరుసగా ఇక్కడకు చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ కూడా భారత్‌కు బయల్దేరింది. దీని కన్నా ముందు మీడియాతో ఆ టీం కెప్టెన్ బాబర్ ఆజమ్ మాట్లాడాడు. ఈ ప్రెస్ మీట్‌లో విలేకరుల ప్రశ్నలకు బాబర్ వెటకారంగా సమాధానాలు చెప్పడం వైరల్ అవుతోంది. ఇటీవలే పాకిస్తాన్ వరల్డ్ కప్ టీంను ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో యువ పేస్ సంచలనం నసీంషాకు చోటు దక్కలేదు. గాయంతో ఇబ్బంది పడుతున్న అతను వరల్డ్ కప్ మిస్సయ్యాడు. అయితే పాక్ జట్టులో సరైన క్వాలిటీ స్పిన్నర్ లేడని వైస్ కెప్టెన్ షాదాబ్‌ఖాన్, మహ్మద్ నవాజ్, ఉసామా మిర్‌ను స్పిన్ బౌలింగ్ ఆప్షన్లుగా తీసుకున్నారు. ఈ క్రమంలో పాకిస్తాన్ దగ్గర సరైన స్పిన్నర్ లేడని, సెలెక్ట్ చేసిన స్పిన్నర్లు అంత గొప్పగా లేరని విలేకరులు ప్రశ్నించారు. ఈ క్వశ్చన్ ఏ మాత్రం నచ్చని బాబర్ సదరు విలేకరిని ఏకిపారేశాడు. సెలెక్ట్ చేసిన వాళ్లు బాగలేకపోతే ఎవరు మంచి స్పిన్నరో మీరే చెప్పండి అంటూ నిలదీశాడు. ఈ టీంను విలేకరులు తమ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి చూస్తున్నారని, అందుకే వాళ్లు అంత గొప్పగా లేరని అంటున్నారని బాబర్ చెప్పాడు.

# అమ్మాయిలు అదరగొట్టారు

## సింగపూర్‌ను చిత్తు చేసిన భారత్ మహిళల హాకీ టీం!

**హాంగ్‌ఝూ:** చైనా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు. 22 ఏళ్ల భారత షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా వరల్డ్ రికార్డు నమోదు చేసింది. 469.6 స్కోర్‌తో టాప్‌లో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత జరిగిన క్రీడల్లో భారత పురుషుల స్కీట్ బృందం కాంస్యం సాధించారు. గుర్జోత్ ఖంగూర, అంగద్ వీర్‌సింగ్ బజ్వా, అనంత్ జీత్‌సింగ్‌తో కూడిన బృందం కాంస్యం నెగ్గింది. అలాగే 24 ఏళ్ల భారత సెయిలర్ విష్ణు శరవణన్ కూడా పతకంతో మెరిశాడు. పురుషుల డింగీ విభాగంలో తలపడిన అతను కాంస్యంతో ఆకట్టుకున్నాడు. ఇది సెయిలింగ్‌లో భారత్ సాధించిన మూడో పతకం కావడం గమనార్హం. షూటింగ్‌లో 18 యేళ్ల ఇషాసింగ్ చెలరేగింది. టీం ఈవెంట్‌లో కూడా స్వర్ణ పతకంతో మెరిసిన ఆమె 25 మీటర్ల మహిళల ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌సాధించింది. పురుషుల స్కీట్ ఈవెంట్‌లో 24 ఏళ్ల షూటర్ అనంత్‌జీత్‌సింగ్ నారుక సిల్వర్ పతకంతో మెరిశాడు. ఈ ఈవెంట్‌లో 58,60 పాయింట్లు సాధించిన అతను రెండో స్థానంలో నిలిచాడు. ఈ పోటీలో కువైట్‌కు చెందిన 60 ఏళ్ల అబ్దుల్లా అల్ రషీద్ స్వర్ణం సాధించాడు. ఇక భారత మహిళల హాకీ జట్టు తమ ఓపెనింగ్ మ్యాచ్‌లో చెలరేగింది. సింగపూర్‌ను ఏకంగా 13,0తో ఓడించింది. భారత అమ్మాయిల్లో 10 మంది గోల్స్ చేయడం గమనార్హం. పురుషుల టెన్నిస్‌లో భారత నెంబర్ వన్ ప్లేయర్ అయిన సుమిత్ నగాల్‌కు అదృష్టం కలిసి రాలేదు. పురుషుల సింగిల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్స్ చేరిన అతను తడబడ్డాడు. చైనాకు చెందిన ఝూంగ్ జిజెన్ చేతిలో ఓడిన అతను వెనుతిరిగాడు. అలాగే ఆరుసార్లు ఆసియా ఛాంపియన్‌గా నిలిచిన బాక్సర్ శివ థాపా ఏకంగా 5,0 తేడాతో ఓడి ఇంటి ముఖం పట్టాడు. టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో సాథియాన్ జ్ఞానశేఖరన్, మనికా బాత్రా జోడీ ముందడుగు వేసింది. థాయ్‌లాండ్ జోడీపై విజయంతో రౌండ్ 16లో7 అడుగుపెట్టింది జంట. ఈ స్పోర్ట్స్ విభాగంలో భారత బృందం అయిదో స్థానంలో నిలిచింది. ఇక భారత వుషూ ప్లేయర్ నారెమ్ రోషిబినా దేవి ఫైనల్ చేరింది. 2018లో కాంస్యం సాధించిన ఆమె ఈ సారి స్వర్ణం కోసం పోటీ పడనుంది. వరుసగా టెన్నిస్ ప్లేయర్లు ఇంటి దారి పడుతున్న సమయంలో డబుల్స్ ప్లేయర్లు రామ్‌కుమార్ రామనాథన్, సాకేత్ మైనేని జోడీ సెమీఫైనల్ చేరింది. దీంతో టెన్నిస్‌లో కూడా భారత్‌కు ఒక పతకం ఖాయమైనట్లే. ఇక ఆసియా గేమ్స్‌లో ఇప్పటి వరకు పాకిస్తాన్ చేతిలో ఓడని భారత పురుషుల స్క్వాష్ బృందం ఈసారి ఓటమిపాలైంది. పూల్ ఎ లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో పాక్‌చేతిలో 2,1 తేడాతో భారత్ ఓడింది.





## ఆసియా క్రీడల్లో ఈషాసింగ్‌కు స్వర్ణం

### హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ సిఎం కెసిఆర్

**హాంగ్జౌ:** చైనాలోని హాంగ్ ఝూ నగరంలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్ పతకాల జోరు కొనసాగుతోంది. భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. ఈషాసింగ్, మనుబాకర్, రిథిమ్ సంగ్వాన్‌లతో కూడిన భారత మహిళల జట్టు షూటింగ్‌లో పసిడి ప్రదర్శన కనబరిచింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో భారత మహిళల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. ఈ జట్టులో తెలంగాణ అమ్మాయి ఈషాసింగ్ కూడా సభ్యురాలు కావడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. దీనిపై తెలంగాణ సిఎం కెసిఆర్ స్పందించారు. తెలంగాణ బిడ్డ ఈషాసింగ్ టీం స్వర్ణం సాధించిందంటూ సంతోషం వెలిబుచ్చారు. ఆసియా క్రీడల షూటింగ్ ఈవెంట్లో ఈషాసింగ్ టీమ్ 1759 పాయింట్లతో స్వర్ణం చేజిక్కించుకుందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలు చేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ అంతర్జాతీయ వేదికల్లో తెలంగాణ క్రీడాకారులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించడం ద్వారా తెలంగాణ ఖ్యాతిని జగద్విదితం చేయాలని ఆకాంక్షించారు.

# ఎయిర్‌బ్యాగ్‌ల కేసుపై మహీంద్రా వివరణ


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ తయారు చేసిన వాహనాల్లో ఎయిర్‌బ్యాగ్‌ల పనితీరులో ఎలాంటి లోపం లేదని కంపెనీ స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్ లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి మహీంద్రా వాహనం కారణమంటూ నమోదైన కేసుపై సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి ఉపయోగిస్తున్న కారులోని ఎయిర్‌బ్యాగ్‌లలో ఎలాంటి లోపం లేదని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన డాక్టర్ అపూర్వ్ మిశ్రా గతేడాది జనవరి14న కాన్పూర్ నుంచి లక్నోకు మహీంద్రా ఎస్‌యుపి వాహనంలో ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యంలో ఎస్‌యుపి వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో అపూర్వ్ సీటు బెల్ట్ పెట్టుకున్నా, కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోలేదని ఆయన తండ్రి ఆరోపించారు. తన కుమారుడికి మృతికి మహీంద్రా సంస్థ చైర్మన్ ఆనంద్ మహీంద్రా సహా మరో 12 మంది కారణమని ఆరోపిస్తూ కోర్టులో అపూర్వ్ తండ్రి కేసు వేశారు. ఈ నేపథ్యంలో మహీంద్రా వాహనాల్లో భద్రతా ప్రమాణాలపై పలువురు సందేహాలు వ్యక్తంచేశారు. దీంతో మహీంద్రా సంస్థ ఈ కేసు గురించి ఒక ప్రకటన విడుదల చేసింది. అలానే ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోకపోవడానికి గల కారణాలు వివరించింది. అపూర్వ్ ఎస్‌యుపిలో ప్రయాణిస్తున్న సమయంలో సీటు బెల్టు పెట్టుకున్నప్పటికీ, ప్రమాద సమయంలో కారు పల్టీలు కొట్టిన కారణంగా ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోలేదని వెల్లడించింది. కొంతమంది ఆరోపిస్తున్నట్లు తమ వాహనంలో ఎయిర్‌బ్యాగ్‌లు లేవనే వాదనలో వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రయాణికుల భద్రత విషయంలో తమ సంస్థ ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తుందని వెల్లడించింది. ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉందని, దర్యాప్తు బృందాలు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపింది. అలాగే బాధితుడిని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామని ప్రకటనలో పేర్కొంది.



# వాణిజ్యం


## టెక్ సిఇఒ దారుణ హత్య..

**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** ఫోర్బ్స్ అండర్-30 జాబితాలో స్థానం సంపాదించుకున్న టెక్ కంపెనీ సిఇఒ, 26యేళ్ల పావ లాపెరే దారుణ హత్యకు గురయ్యారు. ఆమె నివసిస్తున్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో చనిపోయి ఉండడాన్ని పోలీసులు గుర్తించినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. డేటా క్యూరేటింగ్ కంపెనీ ఎకోమ్యాప్ టెక్నాలజీస్ కో-ఫౌండర్ లాపెరే అమెరికాలోని బాల్టిమోర్ సిటీ కౌంటీలోని ప్రముఖ అపార్ట్‌మెంట్ మౌంటన వెర్నాన్‌లో నివసిస్తున్నారు. అయితే ఆ అపార్ట్‌మెంట్ సర్వీస్ విభాగం నుంచి సమాచారం అందుకున్న బాల్టిమోర్ పోలీస్ డిపార్ట్‌మెంటన (బిపిడి) అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తలమీద తీవ్రగాయమై మరణించినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు ప్రారంభించారు. సిఇఒ హత్యలో ప్రమేయం ఉందని అనుమానిస్తున్న జాసన్ డీన్ బిల్లింగ్స్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధికారుల ప్రకారం జాసన్ డీన్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి. హత్య చేస్తాడు. అఘాయిత్యాలకు పాల్పడతాడు. ఇతరులకు హాని కలిగించేలా అతను చేయాల్సినందతా చేస్తాడని' తాత్కాలిక పోలీసు కమిషనర్ రిచర్డ్ వర్లీ తెలిపారు. లాపెరే మరణంపై ఈ-కోమ్యాప్ టెక్నాలజీ సిబ్బంది విచారం వ్యక్తంచేస్తున్నారు. ఊహించలేని విషాదం. ఆమె మరణానికి కారణమైన పరిస్థితులు తీవ్ర బాధని కలిగిస్తున్నాయని ట్వీట్ చేసింది. ఈ-కోమ్యాప్ వృద్ధిలో లాపెరే దూరదృష్టి, అంకిత భావం కలిగిన గొప్ప లీడర్' అంటూ కొనియాడింది. వెలుగులోకి వచ్చిన నివేదిక ప్రకారం, లాపెరే స్టార్టప్ కంపెని ఇ-కోమ్యాప్ టెక్నాలజీ సిఇఒగా బాధ్యతలు నిర్వహించేవారు. ఫోర్బ్స్ అండర్ 30 ధనవంతుల జాబితాలో స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ యేడాది ఆగస్టులో, ఈ-కోమ్యాప్ విలువ 8 మిలియన్లకు చేరుకుందని వెలుగులోకి వచ్చిన నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.




## సిగ్నేచర్ గ్లోబల్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 27:** సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇది లిస్టింగ్ సమయంలోనే 15.5 శాతం ప్రీమియం ధరతో బిఎస్ఇలో దూసుకుపోయింది. దీంతో కంపెనీ షేర్ ఒక్కొక్కటి రూ.445 వద్ద జాబితా చేయబడింది. అయితే కంపెనీ మాత్రం షేర్ ధర ప్రైస్ బ్యాండ్ రూ.366-385గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఈ ఐపిఒ సెప్టెంబరు 20 నుంచి సెప్టెంబరు 22 వరకు తెరవబడింది. సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా బిఎస్ఇలో రూ.445 వద్ద జాబితా చేయబడింది. కంపెనీ ఇంట్రాడేలో గరిష్టంగా రూ.474 రేటుకు చేరింది. అంటే మొదటి రోజే ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్లు దాదాపు 20శాతాని కిపైగా మంచి లాభాలను అందుకున్నారు. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.730 కోట్లను సమీకరించింది. దీని కోసం రూ.1.57 కోట్ల విలువైన తాజా షేర్లు జారీఅయ్యాయి. అలాగే ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది. రియాల్టీ రంగంలో వ్యాపారం చేస్తున్న కంపెనీ కరోనా తర్వాత మిడిల్ క్లాస్ ప్రజల అవసరాలకు గృహాలను నిర్మించే పనిలో ఉంది. ఇందులో భాగంగా ఢిల్లీ-నేషనల్ కేపిటల్ రీజియన్‌లో సరసమైన గృహాలపై ప్రధానంగా దృష్టిసారించిందని సిగ్నేచర్ గ్లోబల్ వ్యవస్థాపకుడు, చైర్మన్ ప్రదీప్ అగర్వాల్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రజత్ కతురియా వెల్లడించారు.




## టాప్ ఇండియన్ స్టార్టప్‌గా 'జెప్టో'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఇటీవల యూనికార్న్‌గా అవతరించిన ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో మరో ఘనత సాధించింది. ఎక్కువ మంది ఇష్టపడే వర్క్ ప్లేస్‌ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. లింక్డిన్ తాజాగా విడుదల చేసిన టాప్ 25 అంకుర సంస్థల జాబితాలో టాప్ స్టార్టప్‌గా నిలిచింది. ఎంప్లాయిమెంట్ సోషల్ నెట్‌వర్క్ అయిన లింక్డిన్ బుధవారం 'టాప్ 25 ఇండియన్ స్టార్టప్'ల పేరిట జాబితా విడుదల చేసింది. నిపుణులు పని చేయాలనుకునే అంకుర సంస్థలకు యాన్యువల్ ర్యాంక్స్ ఇచ్చింది. అందులో జెప్టో ఫస్ట్ ర్యాంకుని సాధించింది. ఉద్యోగంలో ఎదుగుదల, ఉద్యోగార్థుల ఆసక్తి, సంస్థలో ఉద్యోగుల మధ్య సుహృద్భావ వాతావరణం వంటి కారణాలలో జెప్టో ఈస్థానంలో నిలిచింది. దీంతో గతేడాది నాలుగో స్థానంలో ఉన్న ఈ స్టార్టప్ మూడు స్థానాలు మెరుగుపరుచుకొని అగ్రగామిగా నిలిచింది. జెప్టో తర్వాత స్థానాల్లో ఈవీ క్యాబ్ అగ్రిగేటర్ బ్లూస్మార్ట్, ఫిన్‌టెక్ కంపెనీ డిట్టో ఇన్సూరెన్స్, ఆడియో ఓటిటి ప్లాట్‌ఫామ్ పాకెట్ ఎఫ్‌ఎం, స్కూరూట్ ఏరోస్పేస్ ఉన్నాయి. 'ఈ యేడాది జాబితాలో ఉన్న 20 అంకుర సంస్థల్లో 14 కొత్త స్టార్టప్‌లు కావడం విశేషం. ఇది దేశంలో స్టార్టప్ రంగంలో ఉన్న అపారమైన సామర్థ్యానికి అద్దంపడుతోంది' అని లింక్డిన్ ఇండియా తెలిపింది.




## మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫోసిస్ టైఅప్

**ముంబై, సెప్టెంబరు 27:** మానవ జీవితంపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఓపెన్‌ఏఐ రూపొందించిన చాట్‌జిపిటి రాకతో ఏఐ టెక్నాలజీ దశ, దిశ పూర్తిగా మారిపోయింది. గూగుల్ వంటి దిగ్గజాలతో పాటు పలు సంస్థలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలో తమ మార్కు చూపించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. భారతీయ సాంకేతిక ప్రపంచాన్ని మరింత ముందుకు నడిపించేందుకు మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫోసిస్ జత కట్టింది. సంయుక్తంగా జెన్‌ఏఐ సొల్యూషన్లను అభివృద్ధి చేయడానికి ఇరు దిగ్గజాలూ సిద్ధమయ్యాయి. తద్వారా ఇన్ఫోసిస్ టోపాజ్, అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీసెస్, అజూర్ కాగ్నిటివ్ సేవల అభివృద్ధికి రెండూ సహకరించుకోనున్నాయి. ఇరు కంపెనీలు తమ సొల్యూషన్స్‌తో ఎంటర్‌ప్రైజ్ ఫంక్షన్స్ మెరుగుపరచేందుకు కృత్రిమ మేధస్సు సామర్థ్యాలను ఓ చోట చేర్చనున్నాయి. ఇంటిగేటెడ్ సొల్యూషన్స్ డేటా, ఏఐ కలయికతో బిజినెస్ ఉత్పాదకత పెంచడానికి, ఆదాయ వృద్ధిలో కొత్త మార్గాల అన్వేషణకు నడుం బిగించినట్లు ప్రకటన విడుదల చేశాయి. మైక్రోసాఫ్ట్ సహకారంతో ఇన్ఫోసిస్ టోపాజ్ తన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి, డిజిటల్ నుంచి ఏఐ సొల్యూషన్‌లకు మారడానికి ప్రయత్నిస్తోంది. ఇందు కోసం అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీస్ మరియు అజూర్ కాగ్నిటివ్ సేవలను ఉపయోగించనుంది. ఈ తరహా ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్‌లు కస్టమర్ల ఉత్పాదకసామర్థ్యాన్నిపెంచి, టర్న్-అరౌండ్ టైం ని తగ్గిస్తాయి. తద్వారా భవిష్యత్ కొత్త వ్యాపారాల్లో పెట్టుబడులకు ద్వారాలు తెరుస్తాయి.


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలకు ఇంట్రాడే కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో మధ్యాహ్నం తర్వాత నష్టాల నుంచి లాభాల్లోకి మళ్లాయి సూచీలు. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మూలంగా సూచీలు ఉదయం నష్టాలు చవిచూశాయి. చివరికి సెన్సెక్స్ 173.22 పాయింట్లు పెరిగి 66,118.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.75 పాయింట్లు పెరిగి 19,716.45 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.22 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఐటిసి, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పిఎన్‌బి షేరు ఇంట్రాడేలో నాలుగేళ్ల గరిష్టానికి చేరింది. దీంతో మార్కెట్ విలువ లక్ష కోట్ల రూపాయలకు చేరువైంది. చివరకు షేరు విలువ 2.48 శాతం పెరిగి 81.30 రూపాయల వద్ద నిలిచింది.



## బైజూస్‌లో ఉద్యోగాల కోత..

**బెంగళూరు, సెప్టెంబరు 27:** దేశీయ అతిపెద్ద ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ భారీ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా దాదాపు 3,500 మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉందని సమాచారం. బైజూస్ ఇండియాకు ఇటీవలే కొత్త సిఇఒగా అర్జున్ మోహన్ బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. ఇది జరిగిన కొన్ని రోజుల్లోనే భారీ మార్పులకు సంస్థ సిద్ధం కావడం విశేషం. తొలగించబోయే ఉద్యోగుల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా ఉంటారని తెలుస్తోంది. ఫలితంగా ఉద్యోగుల వేతనాల కోసం వెచ్చిస్తున్న వ్యయాన్ని తగ్గించుకోవాలన్నది ప్రణాళిక. అలాగే వివిధ విభాగాలను విలీనం చేసి అన్నింటినీ బైజూస్ కిందకే తీసుకొచ్చేందుకు అర్జున్ మోహన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆయన కంపెనీలోని సీనియర్ ఉద్యోగులకు తెలియచేసినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. ఈ వారమే ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నిధుల ప్రవాహంలో ఇప్పటికే ఆటంకాలు ఎదురవుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వీలైనంత వేగంగా పునర్వ్యవస్థీకరణ ప్రణాళికలను అమలు చేసి వ్యయాలను నియంత్రించాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ రెండు విభాగాల్లో ఒకే స్టాఫ్‌ను ఉంచాలని బైజూస్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఫలితంగా అదనంగా ఉన్నవారిని బయటకు పంపనున్నారు. అనుబంధ సంస్థ 'ఆకాశ్ సహా విదేశీ వ్యాపారాల్లో ఎలాంటి తొలగింపులు ఉండబోవని తెలుస్తోంది. బైజూస్‌లో 2021లో అత్యధికంగా 52వేల మంది ఉద్యోగులు పనిచేశారు. ఇప్పుడు ఆ సంఖ్య 35వేలకు చేరి ఉంటుందని అంచనా.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.